# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారము, ఫిబ్రవరి **28, 2003**

**11**వ శా. స. X స. వాల్యూం -- II నంబరు -- **4**

శక సంవత్సరము - **1924,** ఫాల్గుణం - **9**

**FRIDAY, THE 28th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- II No. - 4**

9 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పదవ సమావేశము )**

**శుక్రవారము, ఫిబ్రవరి 28, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. 2003–2004 సం . వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
   (సాధారణ చర్చ)
7. అనధికార తీర్మానము
   నెల్లూరు జిల్లా పేరును '' పొట్టి శ్రీరాములు జిల్లా'' గా మార్చుటకు పరిపాలనా పరమైన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ

-------

## సభా కార్యక్రమము

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ .....

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) : అమ్మా నీళ్లు అమ్మా !.........

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అమ్మా, రైతులకు ట్రాన్స్‌కో వాళ్లు తప్పుడు బిల్లులు, దొంగ బిల్లులు పంపిస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు '' ఇంకా ఎన్నాళ్లీ డ్రామా '', ''వద్దు వద్దు రుణాలు , కావాలి మాకు నీళ్లు '' '' గండిపేట ఎండిపోయింది '' అని వ్రాయబడిన ప్లకార్డులను శాసనసభలో ప్రదర్శించారు )

శ్రీ డి. నాగేందర్ : గండిపేట మొత్తం ఎండిపోతుందని మేము ఎప్పుడూ అనుకోలేదమ్మా ! ప్రభుత్వంలో వారు చేస్తున్న పాపాలను మేము మోయవలసి వస్తున్నది. ఆ పాపం మాకు అంటుకుంటున్నది. మీరు చేసే పాపాలకు మేము బాధ్యులం అవుతున్నాము. నిన్ననే సిటీ అంతా అన్ని పార్టీల వాళ్లం విజిట్ చేశాం ......

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అన్నదాతను మోసం చేయవద్దు ...

శ్రీ డి. నాగేందర్ : అమ్మా, మీరు దయచేసి ఆలోచించండి. మీరు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఎన్నో కమ్యూనిటీ హాల్స్ కట్టించారు. అక్కడ కూడ ఈ రోజున నీళ్లు లేవు .మీరు బోర్లు వేసి వచ్చారు, అందులో కూడ నీళ్లు లేవు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : రైతుల్ని మోసం చేస్తున్నారు. దాని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం . దాని క్రింద చర్చ చేయాలి. 3 హెచ్.పి. ఉన్న మోటార్లను 5 హెచ్ .పి. మోటార్లుగానూ, 5 హెచ్.పి. మోటార్లను 7 1/2 హెచ్.పి. మోటార్లుగా మార్చేసి, 1000, 1500 రూ.లు చొప్పున ట్రాన్స్‌కోవాళ్లు వసూలు చేస్తున్నారు. అన్నదాతను ఆదుకోవాలి, అన్నదాతను మోసపోకుండా చూడాలి. వేసిన బిల్లులను వెంటనే తగ్గించాలి .

MADAM SPEAKER: There is an adjournment motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding severe drinking water problem in the State and also in the capital city of Hyderabad with no adequate measures being taken by the Government.

There is also another adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah and another regarding severe drinking water problem in the State and also in Hyderabad and Visakhapatnam with no adequate measures being taken by the Government.

There is one more adjournment motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding indiscriminate electricity charges being charged on the farmers in the State.

All the adjournment motions are disallowed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, 3 హెచ్.పి.లను 5 హెచ్.పి.లుగానూ, 5 హెచ్.పి.లను 7 1 / 2 హెచ్.పి.లుగా మార్చి, 1000,1500 రూ.లు వసూలు చేస్తున్నారు. దాని గురించి స్టేట్‌మెంట్ ఇప్పించండి. రైతుల్ని దొంగ దెబ్బ తీయకండి.

శ్రీ డి. నాగేందర్ : అమ్మా నీళ్లు లేక ప్రజలు చచ్చిపోతున్నారు.

మేడమ్ స్పీకర్ : నాల్గవ తేదీన సీజనల్ కండిషన్స్ మీద షార్ట్ డిస్కషన్ ఉంది. అప్పుడు మీరు డ్రికింగ్ వాటర్ గురించి కూడ మాట్లాడండి. I will allow you to discuss.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అదే డిస్కషన్‌లో ఈ కరెంట్ విషయం కూడ చేర్చండి మేడమ్ .

మేడమ్ స్పీకర్ : దాని గురించి మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి . డ్రికింగ్ వాటర్‌కు సంబంధించినంతవరకు సీజనల్ కండిషన్స్ మీద నాల్గవ తేదీన జరగబోయే డిస్కషన్‌లో మాట్లాడవచ్చు. డ్రికింగ్ వాటర్ గురించి మాట్లాడిన తరువాత, మంత్రిగారు కూడ రిప్లయ్ ఇస్తారు.

మేడమ్ స్పీకర్ : దాని గురించి మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి . డ్రికింగ్ వాటర్‌కు సంబంధించినంతవరకు సీజనల్ కండిషన్స్ మీద నాల్గవ తేదీన జరగబోయే డిస్కషన్‌లో మాట్లాడవచ్చు. డ్రికింగ్ వాటర్ గురించి మాట్లాడిన తరువాత, మంత్రిగారు కూడ రిప్లయ్ ఇస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :కరవులో అధిక మాసం అన్నట్లుగా ఒక ప్రక్క కరవుతో రైతులు అల్లాడుతుంటే, మరో ప్రక్క ట్రాన్స్‌కో రైతుల్ని దొంగ దెబ్బ తీస్తున్నది మేడమ్.

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, ఐ విల్ అలౌ ఇట్ ఫర్ డిస్కషన్. డ్రాట్ సబ్జెక్టుతో ఎలక్ట్రిసిటీ ఎట్లా కలుపుతాము ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : షార్ట్ నోటీస్ క్వశ్చన్ ఇస్తాం, అడ్మిట్ చేయండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర): అధ్యక్షా, బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో కూడ నెల రోజుల నుండి కనీసం టాయ్‌లెట్స్‌ల్లో కూడ నీళ్లు రావడం లేదు.

మేడమ్ స్పీకర్ : నాల్గువ తేదీన సీజనల్ కండిషన్స్ మీద షార్ట్ డిస్కషన్ ఉంది కాబట్టి, అందులో ఈ డ్రికింగ్ వాటర్ సమస్య గురించి కూడ మాట్లాడేందుకు అలౌ చేస్తాను. I will ask the concerned Minister as well as Minister for Revenue to give a reply.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : కనీసం ఏమి స్టెప్స్ తీసుకొంటున్నారో చెప్పమనండి. Why is this Government there?

మేడమ్ స్పీకర్ : నాల్గువ తేదీన అలౌ చేస్తాను..

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మా నోటి దురద తీర్చుకోవడానికి అడగటం లేదు మేడమ్, నీళ్లు లేక మా నోళ్లు ఎండిపోతున్నాయి కాబట్టి సమస్య ప్రాధాన్యత గురించి ఆలోచించమని అడుగుతున్నాను..

MADAM SPEAKER: What is that language? It is not correct. It is not proper. You are addressing the Speaker, not somebody. It is not proper to speak so to a lady Speaker.

SRI N.RAGHUVEERA AREDDY: O. K. Madam, I will withdraw it.

SRI D.NAGENDER: Madam, we have got highest regard for you.

మేడమ్ స్పీకర్ : నాల్గువ తేదీన ఖచ్చితంగా అలౌ చేస్తాను. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ డి. నాగేందర్ : నాల్గువ తేదీన డిస్కషన్ వస్తుందని అప్పుడు వరకు నీళ్లు లేక ప్రజలు చనిపోవాలా మేడమ్ ? నాలువ తేదీన మంత్రిగారు కర్నూలు వెళ్లిపోతారు మేడమ్. కాబట్టి మీరు ఇప్పుడే వారి దగ్గర నుండి రిప్లయ్ తీసుకోండి.

మేడమ్ స్పీకర్ : సెషన్స్ జరుగుతుంటే, మినిస్టర్స్ ఎట్లా వెళ్లిపోతారండీ ? నాల్గువ తేదీన తప్పకుండా అలౌ చేస్తాను. Please cooperate. I am requesting you to please resume your seats. నాల్గువ తేదీన అలౌ చేస్తాను. ఎవరెవరు మాట్లాడాలనుకొంటారో మాట్లాడండి, I will allow you to speak. I will ask the Minister to reply.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): అట్లా కాదమ్మా, నిన్న మేము కార్వాన్, ఆసిఫ్‌నగర్ నియోజకవర్గాల్లో ని చాల స్లమ్స్ తిరిగి వచ్చాం . ఎంత భయంకరంగా ఉందంటే, వారి ఘోష వర్ణనాతీతం . అంత భయంకర పరిస్థితి ఉన్నప్పుడు, it is absolutely necessary for us to bring it to the notice of the House. I request you to at least give a direction to the Government. నాల్గువ వతేదీ వరకు అంటే ఈ నాలుగు రోజులు నీళ్లు లేకుండా ఉండాలంటే ఎట్లా మేడమ్? వారానికి ఒక్క రోజు కూడ ఎక్కడా నీళ్లు రావడం లేదు. ......

మేడమ్ స్పీకర్ : మీరు మళ్లీ సబ్జెక్టులోకి వెళ్లిపోతున్నారు ..

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నేను వెళ్లడం లేదమ్మా, వెంటనే ప్రాబ్లమ్‌ను మిటిగేట్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీరు ఒక డైరక్షన్ ఇవ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, అన్నదాతను ట్రాన్స్‌కో వాళ్లు ఇన్‌డైరక్టుగా దెబ్బ తీస్తున్నారు.

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. ఐ విల్ అలౌ .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : నా రిక్వెస్టు ఏమిటంటే, నాల్గువ తేదీన సమాధానం ఇచ్చేటప్పుడు ఈ ట్రాన్స్‌కో విషయమై నేను చెప్పిన విషయాలను కూడ దృష్టిలో ఉంచుకొని సమాధానం ఇవ్వడానికి ప్రిపేర్ కావలసిందిగా మీరు మంత్రిగారికి చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): అమ్మా నిన్న మేము స్లమ్ ఏరియాల్లో తిరిగితే మాటల్లో చెప్పలేని బూతులతో ఈ ప్రభుత్వాన్ని తిడుతున్నారమ్మా ......

మేడమ్ స్పీకర్ : మీరు ఇలాగే ప్రొవోక్ చేసి మాట్లాడుతారు. That is the main problem with you. ప్రొవొకేషన్‌తోనే వస్తున్నది సమస్య . ..

శ్రీ నోముల నర్సింహయ్య : వారు అర్థం చేసుకోవాలని చెపుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, రాష్ట్రంలో కరవు మరియు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న విషయం వాస్తవం . అందుకునే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటున్నది. నాల్గువ తేదీన డిస్‌కషన్ వస్తుంది కదా అని ప్రభుత్వం వేయిట్ చేయడం లేదు. తీసుకోవలసిన డెసిషన్స్ అన్నీ తీసుకొంటున్నాం . వీలైనంతవరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని చెప్పి అన్ని చర్యలు తీసుకొంటున్నాం . కాబట్టి నాల్గువ తేదీన డ్రాట్ మీద డిస్‌కషన్ జరిగేటప్పుడు అన్ని చెపుతాం .
ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Question No.91(7005) and 92(5904-B) are postponed at the request of the Member.

## వాయల్పాడు – గుండ్లూరు నుండి సొరకాయలపేటకు బి.టి. రోడ్లు వేయుట

ప్రశ్న నెం.93(6436)

సర్వశ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు), ఎన్.రఘువీరారెడ్డి – గౌ. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ః

(అ) ముఖ్యమంత్రిగారు 1996లో చిత్తూరు జిల్లా, కలిగిరి మండలం, మెడుకుర్తిని ప్రజల వద్దకు పాలన సందర్భంగా సందర్శించినపుడు మెడుకుర్తి మీదుగా సొరకాయలపేట (జూబిలీ రోడ్డు ) వరకు వాయల్పాడు, గుండ్లూరు రోడ్డు మీద బి.టి. రోడ్డును వేస్తామని ప్రకటించిన మాట వాస్తవమేనా?
(ఆ) అయితే ప్రస్తుతం అది ఏ దశలో ఉన్నది ?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ) :**

(అ) అవునండీ
(ఆ) రాబోయే ఆర్థిక సంవత్సరంలో నాబార్డు కింద ఆ పనిని చేపట్టడమవుతుంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారని మంత్రిగారు ఒప్పుకొన్నందుకు చాల సంతోషం . 1996 లో ప్రజల వద్దకు పాలన సందర్భంగా ముఖ్యమంత్రిగారు మేడుకుర్తికి వచ్చినపుడు, ఈ రోడ్డును శాంక్షన్ చేస్తాను, ప్రపోజల్ పంపించమని హామి ఇచ్చారు. మూడు సంవత్సరాల తరువాత 1999లో జి.ఓ.ఎం .ఎస్. నంబరు 384 ద్వారా రూ. 2.5 కోట్లు శాంక్షన్ చేయడం అయింది ఈ రోడ్డు నిర్మాణం కొరకు. రోడ్డును శాంక్షన్ చేయడమే కాకుండా బడ్జెట్ ప్రొవిజన్ కూడ పెట్టారు పంచాయితీరాజ్ క్రింద . అయితే for the reasons best known to them, ఆ ప్రపోజల్‌ను క్యాన్సిల్ చేశారు. తరువాత మళ్లీ దీనిని ఆర్ఐడిఎఫ్ –VI కింద డిస్టెన్స్ తగ్గించి, రూ. 1 కోటి 10 లక్షల అంచనాలతో మళ్లీ ప్రపోజల్ పంపించడం జరిగింది. పంపించిన తరువాత దానిని కూడ డ్రాప్ చేశారు, ఎందుకంటే, ఆ రోడ్డును ఆర్ అండ్ బి క్రింద ట్రాన్స్‌ఫర్ చేస్తున్నామని చెప్పారు. దీని గురించి గత మూడు సంవత్సరాలుగా పర్సనల్‌గా మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లడమే కాకుండా, డిడిఆర్‌సి మీటింగ్‌లో కూడ చెప్పడం జరిగింది. నా రిక్వెస్టు ఏమిటంటే, ఇది చాల ముఖ్యమైన రోడ్డు, దగ్గర దగ్గర నాలుగు మండలాలను, నాలుగు మార్కెట్ కమిటీలను కనెక్టు చేస్తుంది. అంతేకాకుండా ఎన్.హెచ్.18, చిత్తూరు –కర్నూలు

రోడ్డును కలుపుతుంది. అంతేకాకుండా, వాయల్పాడు, గుండ్లూరు రోడ్డు, కలికిరి కలకాడ సోమల రోడ్డును కూడ కలుపుతుంది. దీనిని ఆర్ఐడిఎఫ్ –VIII క్రింద ప్రపోజల్ పంపిస్తామని మీరు చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామి ఇది. ఇంతవరకు శాంక్షన్ లేదు, బడ్జెట్ ప్రొవిజన్ లేదు. సి .ఎం గారి హామి హామిగానే మిగిలిపోయింది. దయచేసి వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. శాంక్షన్ చేయడమే కాకుండా రోడ్డును కూడ వేయాలని కోరుతున్నాను. ఇప్పటికే ఏడు సంవత్సరాలైంది. సి.ఎం .హామి కూడ హామిగానే ఉంటే, అది మీకే అవమానకరంగా ఉంటుంది. కాబట్టి వెంటనే శాంక్షన్ చేయండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ముఖ్యమంత్రిగారి హామి మేరకే దానిని శాంక్షన్ చేయడం జరిగింది. అయితే శాంక్షన్ ఇచ్చే లోపల ఆ రోడ్డును పంచాయితీరాజ్ నుండి ఆర్ అండ్ బి కి మార్చడం, అంతకుముందు పంచాయితీరాజ్ కింద అలాట్ చేసిన డబ్బును ఖర్చు పెట్టకపోవడం వల్ల ఆ రోడ్డు పని ఆగిపోయిన మాట వాస్తవం . తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ రోడ్డు నిర్మాణానికి గాను వెంటనే నాబార్డు కింద శాంక్షన్ చేసి పూర్తి చేయిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : మేడమ్ రోడ్డు నిర్మించేటప్పుడు మొత్తం 17 కిలోమీటర్ల రోడ్డును టేకప్ చేయాలనుకొన్నారు. ఆ విధంగానే రోడ్డు వేయాలని, రెండో, మూడో కిలో మీటర్లు వేస్తే పర్పస్ సర్వ్ కాదని కాబట్టి టోటల్ రోడ్డు టేకప్ చేయాలని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారిని అభినందిస్తున్నాను. కారణం, ఒక వాస్తవాన్నిఆయన ఒప్పుకున్నారు. 7 సంవత్సరాల క్రింద సాక్ష్యాత్తు ముఖ్యమంత్రిగారే తన స్వంత జిల్లాలో ఇచ్చిన హామి హామిగానే ఉందని ఒప్పుకున్నారు. నిజంగా వారిని అభినందిస్తున్నాను. అయితే ఇటువంటి హామీలు ఇంకా ఎన్ని ఉన్నాయి మీ శాఖకు సంబంధించి ? ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు నెరవేరకుండా ఇంకా ఎన్ని ఉన్నాయి ? మీరు చాల తెలివిగా ఇందులో సమాధానం ఇచ్చారు. 'This work will be taken up under NABARD.' రేపు అంటారు నాబార్డు ఫండ్స్ ఇవ్వలేదు అని, చేతులు ఎత్తేస్తారు . అట్లా కాకుండా ఒకవేళ నాబార్డు ఇవ్వకపోయినా, స్టేట్ ఎక్స్‌చెకర్ నుండి అయినా నిధులు కేటాయించి, ఈ రోడ్డు కంప్లీట్ చేస్తామని హామి ఇస్తారా మీరు ? ఎప్పటిలోగా ఈ రోడ్డు వేస్తారు ? ఇటువంటి రోడ్లకు సంబంధించి టోటల్‌గా ఎన్ని హామిలు ఉన్నాయి ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, పని పూర్తి చేస్తామంటూ సోర్స్ చెప్పాను. ఆ సోర్స్ ద్వారా నిధులు తీసుకొని పూర్తి చేయిస్తామని అర్థం . సి.ఎం .గారు ఇచ్చిన హామీలన్నీ నెరవేరాయి, ఇది ఒక్కటే మిగిలింది కాబట్టి ఈ క్వశ్చన్ వచ్చింది......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

ఈ హామి కూడ నెరవేరేది. అయితే ఎగ్జిక్యూట్ చేసే లోపల ఆర్ అండ్ బి కి ట్రాన్స్‌ఫర్ అయింది . ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు ఏవీ మిగిలే అవకాశమే లేదు. తప్పకుండా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఈ హామిని కూడ ఆర్ అండ్ బి శాఖ తప్పకుండా నెరువేరుస్తుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మంత్రిగారికి నా రిక్వెస్టు ఏమిటంటే, క్వశ్చన్‌లో ఏమి అడిగామో మీకు తెలుసు. లాటరీలో అన్ని క్వశ్చన్స్ రావడం లేదు, అందుకే మీ దృష్టికి రావడం లేదు. అయినప్పటికీ, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేరలేదో ప్రజానీకానికి తెలుసు.

ఉ.8.50

మేడమ్ స్పీకర్ :- నరసింహయ్య గారూ, 6819, మీరిచ్చిన 7176 ఈ రెండు క్వశ్చన్లు సిమిలర్ క్వశ్చన్సు. ఈ రెండింటినీ క్లబ్ చెయ్యనా? మీకు కూడా అవకాశం ఇస్తాను. మీరు, వారు కూడా మాట్లాడవచ్చు. రెండూ క్లబ్ చేస్తే టైం సేవ్ కావడమే కాదు, మీకు, వారికి కూడా అవకాశం లభిస్తుంది. మంత్రి గారు కూడా రిప్లయి ఇస్తారు. మీ క్వశ్చన్ మీద మీరు క్లారిఫికేషను అడగవచ్చు. మంత్రి గారు జవాబు చెబుతారు. ప్రశ్న నెం .94(6819)ని, ప్రశ్న నెం . 99(7176) రెండు క్వశ్చన్సునీ క్లబ్ చేస్తున్నాను.

## పులిగెడ్డ, పెనుమూడిల మధ్య కృష్ణానదిపై వంతెన నిర్మాణం

ప్రశ్న నెం . 94 (6819)

సర్వశ్రీ కె. విశ్వనాధం(ఉంగుటూరు), కె. హరిబాబు(విశాఖపట్నం), ఎన్. ఇంద్రసేనారెడ్డి – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. పులిగడ్డ, పెనుముడి మధ్య కృష్ణా నదిపై ఒక వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ. అయితే, ఆ వివరాలేమిటి?
ఇ. లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-**

అ. అవునండీ.
ఆ మరియు ఇ. దిగమర్రు నుండి ఒంగోలు వరకూ గల కోస్తా రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడమయింది. ప్రతిపాదిత వంతెన ఈ రోడ్డు పై ఉంది.

## ఎన్.హెచ్. 5కు సమాంతరంగా ఎన్.హెచ్.214ను వేయుట

ప్రశ్న నెం. 99(7176)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, సున్నం రాజయ్య (భద్రాచలం)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ.  కోస్తా అభివృద్ధికి, రాజోలు నుండి ఒంగోలు వరకు, లక్ష్మీపురం, బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం, చల్లపల్లి, పులిగడ్డ, పెనుమూడి, రేపల్లె, బాపట్ల, చీరాల ద్వారా 5వ నెంబరు జాతీయ రహదారికి సమాంతరంగా కలుపుతూ 214 జాతీయ రహదారిని నిర్మించడానికి ప్రభుత్వం తక్షణ చర్య తీసుకుంటుందా?
ఆ.  150 కి.మీ ప్రయాణ దూరం, 5 వ నెంబరు జాతీయ రహదారిపై రాకపోకలు తగ్గుతాయనే విషయం ప్రభుత్వానికి తెలుసా?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-**

అ.  అవునండీ. చర్య తీసుకోవడమయింది.  ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది.
ఆ.  ప్రతిపాదిత రోడ్డు కత్తిపూడి నుండి ఒంగోలు వరకు 11.2  కి.మీ.  దూరాన్ని తగ్గిస్తుంది.

శ్రీ కె. విశ్వనాథం :-  అధ్యక్షా, ఈ రోడ్డు వల్ల జాతీయ రహదారి తగ్గుతుందని మంత్రి గారు సమాధానం చెప్పారు.  ఇది జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి ఎంత కాలమైందో మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. హరిబాబు :-  అధ్యక్షా, ఇది కోస్తా జిల్లాలకు సంబంధించిన ప్రధానమైన సమస్య.  కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్య ప్రయాణ వసతులు లేక దివి సీమ ప్రాంత ప్రజలు విజయవాడ వచ్చి అక్కడ నుంచి వెళ్లే ఇబ్బందికర పరిస్థితులున్న దృష్ట్యా గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతాల ప్రజలకు కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్య సత్‌సంబంధాలు, సంబంధ బాంధవ్యాలు లేకపోవడం వల్ల సులువైన రాకపోకలు ఉండాలనే ఆలోచనతో పులిగడ్డ, పెనుమూడి మధ్య వంతెన  కృష్ణా నది మీద నిర్మిస్తే చాలా బాగుంటుందని ప్రజలలో డిమాండు ఉంది.  ఇటీవల కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు ఉన్న రోడ్డును నర్సాపురం, మచిలీపట్నం, రేపల్లె, బాపట్ల, చీరాల, ఒంగోలు మధ్య కలిపితే నేషనల్ హైవే 5కి సమాంతరంగా కోస్తా తీర ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందని, అలాగే నర్సాపురం, మచిలీపట్నం, రేపల్లె, నిజాంపట్నం ప్రాంతాలలో ఉన్న మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుంది.  అట్లాగే తుఫాను వంటి ప్రమాదాలువచ్చినపుడు ప్రజలకు ప్రభుత్వం అందించే  పునరావాస కార్యక్రమాలు ఈ రోడ్డు మూలంగా తీరప్రాంత గ్రామాల ప్రజలకు అందుతాయని, ఆ ఆలోచనతో ఈ రోడ్డును ప్రతిపాదించారు.  ఆ ప్రాంత ప్రజలలో ఒక అభిప్రాయం వచ్చింది.  ఈ 214 నేషనల్ హైవే అనుకున్న రీతిలో వస్తే పులిగడ్డ, పెనుమూడి మధ్య కృష్ణా నది మీద వంతెన వచ్చి ఉండేది.  కాని పామర్రు వద్ద ఆగిపోవడం వల్ల గాజుల్లంక, శ్రీకాకుళం మధ్య బ్రిడ్జి కట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉంది.  మరి మా ప్రాంత ప్రజల ప్రయోజనాలు దెబ్బ తింటున్నాయని ఈ రెండు మూడు జిల్లాల ప్రజలలో ఉంది.  మంత్రి గారు చెప్పారు.  ఈ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు.  నేను స్పష్టంగా అడుగుతున్నాను.  జాతీయ రహదారి 214 ను పామర్రు వద్ద ఆపేశాక అదే 214 ను తిరిగి మళ్లించే  ప్రతిపాదన చేస్తే, కేంద్ర ప్రభుత్వం అంగీకరించే అవకాశం లేదు.  ఒకవేళ కొత్త రోడ్డును ప్రతిపాదన చేస్తే, జాతీయ రహదారి కింద  కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా తీసుకోవాలో ఆ వివరాలు కేంద్ర ప్రభుత్వానికి పంపించారా?  లేకపోతే  ముందుగా రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ హైవే కింద రోడ్డు వేసి, దానిని అభివృద్ధి చేసి, తర్వాత మా స్టేట్ హైవే ఉంది, దానిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయమని అడిగితే సమంజసంగా ఉంటుంది.  మనం ఏమీ చేయకుండా జాతీయ రహదారిగా తీసుకొమ్మని అంటే దాని వల్ల ప్రయోజనం ఉండదని నా అభిప్రాయం.  అందువల్ల నేను అడిగేది, ఈ ప్రాంత ప్రజలకు చిరకాలంగా ఉండే కోరిక తీర్చడం కోసం చర్య తీసుకుంటారా?  ఈరోజు 18 ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు.  5 వేల కిలోమీటర్ల ప్రతిపాదనలతో కలిపి ఈ ప్రతిపాదన వెళ్లింది.  ఈ ప్రతిపాదన కూడా వాటితో కలిపితే 5 వేల కి.మీ జాతీయ రహదారి వెయ్యాలంటే వారికి రూ.20 వేల కోట్లు అవసరం అవుతుంది.  ఈ రూ.20 వేల కోట్ల ప్రతిపాదన పెడితే దాని వల్ల ఉపయోగం ఉండదు.  దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చిరకాలంగా ఉన్న కోస్తా ప్రజలు అడుగుతున్న కోరికను నెరవేర్చడానికి ముందుగా స్టేట్ హైవే కింద బ్రిడ్జిని నియమించి నర్సాపురం, నిజాంపట్నం, రేపల్లె, ఒంగోలు మధ్య రోడ్డును పూర్తి చేసే ప్రతిపాదనను పరిశీలిస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు ప్రశ్నకు తగ్గట్టుగా ప్రపోజల్సు ఉన్నాయని, యాక్షను తీసుకున్నామని, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడమయింది అని అన్నారు. తమరి ద్వారా నేను మనవి చేసేది, మిత్రులు హరిబాబు గారు ఈ విషయంలో చెప్పారు, నేను మళ్లీ అది చెప్పను. ఇప్పుడున్న పరిస్థితులలో దీనిని ఆపేశారనే వార్తలు పుంఖానుపుంఖాలుగా వస్తున్నాయి. సవివరమైన నోటును బహిరంగం చేయడానికి ఇబ్బంది ఉందా? మేము కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని అంటున్నారు. ఆ ప్రతిపాదనల యొక్క వివరాలు ప్రజలకు తెలియజేయడానికి ఇబ్బందేదైనా ఉందా? ప్రభుత్వానికి వారు చెబుతున్నది కోస్తా తీరం నుంచి కాకుండా మరొకవైపు నుంచి పోవడం వల్ల తుఫానులు, వరదలు వంటి ప్రమాదాలు వచ్చినపుడు రోడ్లు ఉండటం వల్ల ప్రయోజనం ఉంది. అది లేకుండా పోతుందంటున్నారు. ఇది ఏ రకంగా కాదని చెప్పడానికి మీ వద్ద ఉన్నది? ఇంకొక విషయం. దీని మీద ముఖ్యమంత్రి గారు రహదారి నిర్మిస్తామని అన్నారు. ఈ వారధి విషయం మేము ఒక లేఖ కూడా రాశాం. మా పార్టీ తరపున దీనికి సంబంధించిన వారధి నిర్మిస్తామన్నారు. మంత్రి గారు కూడా చెబుతున్నారు. దీని విషయమై, హెరిటేజ్ కోసమే వారధి అని హైటెక్ పత్రికలో వచ్చింది. నేను కోరేది, ఈ తీరానికి సంబంధించిన మ్యాప్ మీకు పంపిస్తున్నాను. అక్కడ పెద్ద ఎత్తున ఆందోళన, ఆలోచన చేస్తున్నారు. అనేక రకాలుగా ఇబ్బందులున్నాయి. హరిబాబు గారు చెప్పినట్లు ఒకసారి రోడ్డు ఆగిపోతే, అది కాకుండా మరొకటి పంపిస్తామని అంటే కేంద్ర ప్రభుత్వం నుంచి రావడానికి మీరు ఏ రకమైన ప్రయత్నం చేస్తున్నారు? దయచేసి ఈ మ్యాప్‌ను గమనించండి, మీకు పంపిస్తున్నాను. స్పష్టంగా తెలియజేయండి. ఉన్న అనుమానాలు తొలగిపోవడానికి సవివరంగా ప్రజల ముందు ఉంచండి.

శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ):- అధ్యక్షా, ఈవేళ ఈ 2 ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఏం సమాధానం వస్తుందోనని ప్రత్యేకించి కోస్తా తీర ప్రాంత ప్రజలు అంతా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. గత 4 మాసాలుగా ఈ కోస్తా ప్రాంతం ప్రజలు నర్సాపురం, బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం, చల్లపల్లి పులిగడ్డ ప్రాంతాలలో రిలే నిరాహార దీక్షలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు. జిల్లా పరిషత్తు, డిడిఆర్‌సి మీటింగులలో ఈ విషయమై తీర్మానాలు చేసి పంపించడం, ఇటీవలి కాలంలో ఎన్నడూ లేని విధంగా ఆందోళన చేయడం, చాలా ఆదుర్దాతో ప్రత్యేకించి తీర ప్రాంత ప్రజానీకం ఉన్నారు.
ఉ 9 . 00

ఎందుకంటే, ప్రతి సంవత్సరం కూడా చిన్నదో పెద్దదో తరచు తుఫానులు, వాయుగుండాలు ఏర్పడి తీవ్రంగా నష్టపోతున్నది తీర ప్రాంతం . ఆ తీరప్రాంత అభివృద్ధి పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది . ఏదయితే పులిగడ్డ పెనుమూడి వంతెన కనీసం దశాబ్దాల తరబడి కోస్తాప్రాంత ప్రజానీకం అంతా ప్రభుత్వాలను కోరుతూ వచ్చారు . ఒకప్పటి బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలన చేసి కూడా ఎందువలననో చేయలేకపోవడం జరిగింది . ఆ పరిస్థితిలో ఈ కోస్తా జాతీయ రహదారిలో భాగమయిన పులిగడ్డ పెనుమూడి వంతెన నిర్మిస్తామని మంత్రిగారు ప్రకటించడం పట్ల హృదయపూర్వకమయిన కృతజ్ఞతలు తెలియజేస్తూ, పులిగడ్డ పెనుమూడి వంతెన నిర్మాణం కోసం 28 .2 . 2000 బివోటి పిలిచినప్పుడు దరఖాస్తు చేసుకున్న నిర్మాణసంస్థలు ఏమన్నావున్నాయా ? అవి ఏమన్నా షరతులు పెట్టాయా ? బివోటి పిలుస్తారా ? కృష్ణా ముఖద్వారం వద్ద రిలయన్స్ కంపెనీవారు జరిపిన అన్వేషణల వలన సహజవాయు నిక్షేపాలు బయటపడిన నేపధ్యంలో పులిగడ్డ పెనుమూడి నిర్మాణం రిలయన్స్ కంపెనీకి అప్పగించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రపంచబ్యాంకు నిధులతో పులిగడ్డ పెనుమూడి వంతెన నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు . తరువాత ఆ కార్యక్రమం జరగలేదు . ప్రపంచబ్యాంకు నిధులతో నిర్మాణం చేసే యోచన ప్రభుత్వం చేస్తుందా ? ఈ ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా చేస్తారనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను . కోస్తా హైవే గురించి కేంద్రమంత్రి కందూరి గారికి ముఖ్యమంత్రిగారు ప్రతిపాదన పంపారా ? కేంద్రమంత్రిగారి దగ్గర నుండి జవాబు వచ్చిందా ? వస్తే అందులో విశేషాలు సభకు తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కాగిత వెంకట రావు (మల్లేశ్వరం)ః అధ్యక్షా, మీ అనుమతితో కోస్తా జాతీయ రహదారి 214 అదేవిధంగా పులిగడ్డ పెనుమూడి ప్రాజెక్టు గురించి రెండు ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నాను . ఈ కోస్తా జాతీయ రహదారి కత్తిపూడి, ఎదుర్లంక, యానాం , చంచరాడ మీదుగా దిగమర్రు , నర్సాపురం, బంటుమిల్లి, పెడన, చల్లపల్లి, అవనిగడ్డ ల మీద రేపల్లె నుండి ఒంగోలు వరకు వెళ్లవలసిన జాతీయ రహదారి 214 కత్తిపూడి నుండి ఒంగోలు వరకు ప్రకటించింది . దివంగత లోకసభ స్పీకరు శ్రీ బాలయోగిగారు ఈనాడు మనమధ్య లేకపోవడం, ఇప్పటికి సంవత్సరం కావస్తున్న సందర్భంగా వారికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నాను . ఆ రోజు వారు ప్రతిపాదించిన ప్రతిపాదనలు మన మధ్య ఉన్నాయి . ఆయన తీసుకున్న నిర్ణయం ఆ విధంగా జరిగి ఉంటే ఈ రోజు ఈ అవకాశం ఉండేది కాదు . అయినప్పటికీ 1999 లో డీవియేట్ అయన పాలకొల్లు దగ్గర నుండి భీమవరం వరకు ముదినేపల్లి దగ్గర ఉన్న ఎన్ హెచ్ 9 క్రాస్‌చేస్తే ఎన్ హెచ్ 5 లో పామర్రు వరకు వచ్చి ఆగిపోయిన రోడ్డు ఉంది . దీనిని పామర్రు నుండి వయా శ్రీకాకుళం, గాజులలంక మీదుగా ఒంగోలు వరకు తీసుకుని వెళ్లాలనే ప్రతిపాదన చేసిన సందర్భంలో ఆ ప్రాంతంలో వున్న ప్రజలు పార్టీలకు అతీతంగా అది కోస్తా జాతీయ రహదారిగా దిగమర్రు నుండి నర్సాపురం , భీమవరం, మల్లేశ్వరం, మచిలీపట్నం, నిడుమోలు, అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల, ఒంగోలు సుమారు 10 నియోజకవర్గ తీరప్రాంత ప్రజలకు ముఖ్యంగా అగ్నికుల క్షత్రియులకు, వెనుకబడిన కులాలకు అందరికీ ఉపయోగపడుతుంది . పారిశ్రామిక రంగానికి ఉపయోగపడుతుంది . తడ నుండి ఇచ్ఛాపురం రోడ్‌కు అనుసంధానంగా ఉంటుంది అనుకున్న పరిస్థితిలో గాజులలంక, పెనుమూడి, శ్రీకాకుళం బ్రిడ్జి క్యాన్సిల్‌చేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు . కోస్తా జాతీయ రహదారి 214 ను నర్సాపురం మీద నుండి అవనిగడ్డ, రేపల్లె మీదుగా తీసుకుని వెళతామని చెప్పారు . అప్పుడు అందరం పార్టీలకు అతీతంగా ఆందోళన చేశాము . ముఖ్యమంత్రిగారు ప్రకటించిన తరువాత తెలుగుదేశం పార్టీ ఆందోళన విరమించుకోవాలని ప్రకటించింది . అయితే మిగిలిన పార్టీలు ఆందోళన చేశాయి . దీనికి బుద్ధప్రసాద్‌గారు చెప్పినవిధంగా ముఖ్య మంత్రిగారు ప్రకటన చేసిన తరువాత ప్రజల మనోభావాలు, రకరాలుగా వచ్చిన అభూతకల్పనలతో ఈ రోజు తిరిగి రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి . దీనిపై ఈ రోజు మన మంత్రిగారు పులిగడ్డ పెనుమూడి మీద తీసుకుంటామని చెప్పారు . 214 కోస్తా జాతీయ రహదారి ఈ నియోజకవర్గాల మీదుగా వస్తుందో రాదో అనే సంశయాలతో ప్రజలు ఉన్నారు . కేంద్రానికి ముఖ్యమంత్రిగారు ప్రతిపాదన పంపి, ప్రకటన చేసి ఆ ప్రతులను చూపించిన తరువాత కొంత అపోహలు తొలగాయి . అయినా 214 జాతీయ రహదారి పులిగడ్డ పెనుమూడి ప్రాజెక్టుతో లింక్ అయింది . అవనిగడ్డ వయా మీడియా ప్రాజెక్టు కడతామని పులిగడ్డ దగ్గర ఫ్లడ్స్ వస్తే ముఖ్యమంత్రిగారు ప్రామిస్ చేశారు . అందుకనుగుణంగానే వారి వాగ్దానం నిలబెట్టుకోడానికి హైవే ప్రాజెక్టు పులిగడ్డ మీద నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . ఆ ప్రాంత ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని ప్రజల కోర్కెలు దృష్టిలో పెట్టుకుని ఈ రోజు ప్రకటించారు . బివోటి గురించి పులిగడ్డ పెనుమూడి ప్రాజెక్టుకు పిలిచిన సందర్భం ఉంది . దానిని ఏ రకంగా చేస్తారో మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది . 214 జాతీయ రహదారి ఈ నియోజకవర్గాలను కలుపుతూ పులిగడ్డ, పెనుమూడి జాతీయ రహదారిగా ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రిగారికి, రాష్ట్రప్రభుత్వానికి, మాప్రాంత ప్రజల తరఫున ఆ రహదారి 10 నియోజకవర్గాల ప్రజల తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను . ఇప్పటివరకు ఆందోళన రకరకాలుగా ఉంది . బిజెపి పెద్దలు ఇంద్రసేనా రెడ్డిగారు ఆ రోజు బిజెపి సభ్యులు ......

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః క్వశ్చన్ అడగండి . ఉపన్యాసం ఎందుకు ?

శ్రీ కాగిత వెంకటరావు ః కశ్చనే అడుగుతున్నాను రాజశేఖర రెడ్డిగారూ, ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసినా ఇప్పటివరకు ప్రజలలో అఖిలపక్షంగా రకరకాల పేర్లు పెట్టి ఆందోళన, రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు . దీనిపై కొంత క్లారిఫికేషన్ చెప్పాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నాను . ప్రతిపక్ష నాయకులు ఓపిక పట్టాలి . ఇందులో రాజకీయ రంగులు పులిమి చేసిన పరిస్థితి ఉంది . రాజకీయాలకు అతీతంగా ఆ ప్రాంత ప్రజల మనోభావాలను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు , తప్పనిసరిగా

ఏర్పాటుచేస్తామనే నిర్ణయాన్ని ప్రకటించారు . ఈ రోజు తీసుకున్న నిర్ణయం తప్పకుండా నెరవేరాలనీ, మరొకసారి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను . పులిగడ్డ పెనుమూడి ప్రాజెక్టు నిర్మాణం ఎప్పటిలోగా నిర్మించుతారు ? ఏ రకంగా నిర్ణయం తీసుకుంటారు తెలియజేయాలి .

శ్రీ ఎం వెంకటరమణా రావు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన కోస్తా జాతీయ రహదారికి ప్రపోజలు పంపుతూ, అందులో భాగంగా ఉండే పులిగడ్డ పెనుమూడి జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని గౌరవ ముఖ్యమంత్రిగారు తెలియజేసినందుకు మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . ప్రభుత్వ పాలసీపరంగా కానీ, మత్స్య కార్మికలు అభివృద్ధి, వాణిజ్యకేంద్రాల అభివృద్ధి చేసేప్పుడు కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం రాష్ట్రంలో అత్యధిక మత్స్యసంపద దిగుతి చేసే ప్రధాన కేంద్రాలు అందులో జాతీయు రహదారి పులిగడ్డ పెనుమూడి రేపల్లె నుండి నిజాంపట్నం ప్రధాన రేవు, కేవలం 24 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున దానిని విస్తరించకుండా రేపల్లె మీదుగా ఎటో తీసుకుని వెళ్లి ఒంగోలు వద్ద కలుపుతామని మంత్రిగారు చెప్పడం చాలా అన్యాయం, బాధకరమైన విషయం .
ఉ.9.10

ఎందుచేతనంటే, ఆ ప్రాంతంలో వున్న మత్స్య కార్మికుల యొక్క జీవన పరిస్థితులు మెరుగుపడాలన్నా, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి చెందాలన్నా, నిజాంపట్నంను లింక్ చేస్తూ హైవే వెళ్లవలసిన అవసరం ఎంతైనా వుంది. కాబట్టి నిజాంపట్నం మత్స్య కేంద్రం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని కోస్తా హైవేని రేపల్లె నుంచి నిజాం పట్నం వరకు, నిజాం పట్నం నుంచి బాపట్ల వరకు లింకప్ చేసే విధంగా పునరాలోచన చేయాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం): అధ్యక్షా, నేషనల్ హైవే 214 నా నియోజకవర్గాన్ని కలుపుతూ యానాం, ఎదుర్లంకల మీదుగా కాకినాడ వెళుతుంది. నేను అడిగే ప్రశ్న, ఒ.ఎన్.జి.సి. రిఫైనరీ నగరంలో వుంది. అదే కాకుండా నేషనల్ హైవే మీద నగరం, పాసర్లపూడిల వద్ద వున్న కల్వర్ట్స్‌ను సంవత్సర కాలంగా రిపేర్ చేయకుండా నేషనల్ హైవే అధికారులు కాని, మరే అధికారులు కాని, పట్టించుకోవడం లేదు. మా దివంగత ప్రియతమ నాయకులు జి.ఎం.సి. బాలయోగి గారి మరణానంతరం నుంచి నేషనల్ హైవే మీద వున్న కల్వర్ట్స్ కాని, రోడ్లు కాని రిపేర్ చేయకపోవడం వల్ల ఇవి శిథిలావస్థలోకి చేరాయి. నాకు మరొక అనుమానం కూడా వుంది.

రాజోలు, పాశర్లపూడి, బోడసకుర్రుల మీదుగా వున్న రహదారిని గన్నవరం, అంబాజీపేట మీదుగా మారుస్తున్నారనే వదంతులు కూడా వస్తున్నాయి. దాని మీద మినిస్టర్ గారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. ఆ రెండు గ్రామాలను కలుపుతూ ఒక వంతెన నిర్మాణం కోసం గతంలో రు.30 కోట్లు శాంక్షన్ అయింది కూడా. దీని మీద ప్రభుత్వం ఎప్పటిలోగా శంకుస్థాపన చేస్తుంది, ఎప్పటిలోగా పూర్తి చేస్తుందో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.వెంకట సుబ్బయ్య (రేపల్లె): అధ్యక్షా, పులిగడ్డ – పెనుమూడి వంతెన గురించి గౌరవ మంత్రి గారు అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించిన తరువాత, అది పులిగడ్డ – పెనుమూడి మీదుగానే వంతెన నిర్మాణం జరుగుతుందని ఈ రోజు చెప్పారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు జనవరి రెండవ వారంలో ఎక్కడ మీటింగ్ పెట్టినా, పులిగడ్డ – పెనుమూడి మీదుగానే వంతెన కడతామని వాగ్దానం చేయడం జరిగింది. అందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ రోజున కోస్తా ప్రాంతాలలో ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా చాలా ఇబ్బందిగా వుందని, పులిగడ్డ – పెనుమూడి వంతెనను జాతీయ రహదారి 214 గా చేయాలని అడుగుతున్నారు. ఆ వంతెన నిర్మాణం గురించి చిరకాలంగా అటు కాంగ్రెస్

వారు కాని, ఇటు తెలుగుదేశం వారు కాని, టెక్నికల్‌గా అందులో ఏమైనా కారణాలు వుండవచ్చును కాని, వారు అధికారంలో వున్నప్పటికీ నిర్మాణం విషయంలో జాప్యం జరిగిన మాట వాస్తవం.

ఈ రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు కూడా ఎన్నో ప్రపోజల్స్ జాతీయ రహదారి గురించి పంపిస్తే, అందులో ఫస్ట్ ప్రయారిటీగా 214 రహదారిగా పులిగడ్డ – పెనుమూడి వంతెన గురించి పంపడం జరిగింది. బి.జె.పి. నాయకులు పరకాల ప్రభాకర్ గారు ఢిల్లీకి వెళ్లినపుడు ఆయన వెంటనే అనుమతి తీసుకుని పూర్తి చేద్దామని చెప్పారు. కొంత అబ్జెక్షన్ చెప్పినా, ముఖ్యమంత్రి గారు ఇది జాతీయ రహదారి, నర్సాపూర్ నుంచి మచిలీపట్నం, చర్లపల్లి, పులిగడ్డ – పెనుమూడి, ఒంగోలు మీదుగా వెళ్లేలా ఎట్టి పరిస్థితులలోనూ చేయాలని బి.జె.పి. ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇది జరుగుతోంది, ప్రజల చిరకాల వాంఛ తీరుస్తున్నారు. మంత్రిగారు కూడా దీని మీద మీటింగ్ పెట్టడం జరిగింది. వారికి నా ధన్యవాదాలు తెలుపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి (కమలాపురం)ః స్పీకర్ మేడమ్, అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో పులిగడ్డ – పెనుమూడి రహదారిని జాతీయ రహదారిగా మార్చేటందుకు ప్రపోజల్స్ పంపించామని చెప్పారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రిగారికి ఒక ఉత్తరం వ్రాసారు, ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్చమని. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ట్రాన్స్‌పోర్ట్ అండ్ బిల్డింగ్స్, సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్, హైవేస్ వారికి 21-1-2003 నాడు ఒక లెటర్ కూడా వ్రాసారు. చాలా సంతోషం.

కాని ముఖ్యమంత్రి గారి లెటర్‌కు సమాధానంగా కేంద్ర మంత్రిగారు సేమ్ డే ఒక ఉత్తరం వ్రాసారు. "A decision was taken to freeze the upgradation in IX Five Year Plan అని. ఇది టెంత్ ఫైవ్ ఇయర్ ప్లాన్. ఆ ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో ఏమి చెప్పారంటే, దీని గురించి ఆలోచన చేస్తామని. "Under the circumstances, it would not be possible for me to make any firm commitment about the upgradation of state road to national highways" అని చెప్పారు. మంత్రిగారు ప్రపోజల్స్ పంపించామని అంటున్నారు. దానికీ దీనికీ ఎక్కడా సామీప్యం కుదరడం లేదు. కేంద్ర మంత్రిగారి సమాధానాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్చడానికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి ? ఇది ఆల్‌రెడీ అయిపోయిందని బందరులో విజయోత్సాహం కూడా జరుపుకున్నారు. మీరు ప్రజలని ఎందుకు మభ్య పెడతారు ?

తీర ప్రాంతంలో కోస్తా హైవే కావాలని అక్కడి ప్రజలలో ఆందోళన వుంది, ఒక ఆవేదన వుంది కాబట్టి ఆ రహదారి కావాలనేది అందరి కోరిక, ఆ కోరిక వారిలో బలీయంగా వుంది కాబట్టి దానిని జాతీయ రహదారిగా మార్చడానికి ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర మంత్రిగారి సమాధానాన్ని దృష్టిలో పెట్టుకుని 21-3-2003 తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది ?

నేను వాస్తవాలే మాట్లాడుతున్నాను, కాదని అనడం లేదు. మేడమ్, విజయోత్సాహం కూడా అయిపోయింది. రహదారి అయిపోయిందా లేదా. విడమరచి చెప్పమంటే చెబుతాను. అంత దూరమెందుకు కాని, విజయోత్సాహం చేసుకున్నారు, దాని అర్థమేమిటి ? 21-1-2003 తరువాత మీరు ఏమి చర్యలు తీసుకున్నారో సూటిగా సమాధానం చెప్పండి. ప్రజల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? కేవలం మభ్య పెడితే ఆ రహదారి రాకుండా పోయే ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇన్ వ్యూ ఆఫ్ దిస్ లెటర్, మీరు ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ జాతీయ రహదారి జాతికి సంబంధించిన, జాతి అభివృద్ధికి సంబంధించిన విషయం. కాబట్టే ఆ ప్రాంత ఎం.ఎల్.ఎ.లు, పార్లమెంట్ ప్రతినిధులను ప్రజల యొక్క మనోగతాలకు అనుగుణంగానే ప్రతిపాదనలను పంపడం జరిగింది. గత 50 ఏళ్లుగా అది ఎటువంటి ప్రపోజల్స్‌కూ నోచుకోలేదు. ఏ పార్టీ అధికారంలో వున్నప్పటికీ, జాతీయ రహదారి కావాలని స్పష్టమైన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం దగ్గర లేవు. అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బాలయోగి గారి ప్రాంతాన్ని కలపడానికి 214 రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించడం జరిగింది. పామర్రు వరకూ వచ్చి ఆగిపోయింది. హరిబాబు గారు చెప్పినట్లుగా దానిని ఎక్స్‌టెండ్ చేసి ఒంగోలుకు కలపాలని డిమాండ్ వచ్చినపుడు పామర్రు మీదుగా గాజుల్లంక, శ్రీకాకుళం మీదుగా వెళ్లాలా ?

లేకపోతే చల్లపల్లి వచ్చి అవనిగడ్డ, పెనుమూడి మీదుగా వెళ్లాలా అనే మూడు ప్రపోజల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, గౌరవ శాసన సభ్యులందరినీ సమావేశ పరచి, ఏదైతే ప్రజలకు ఉపయోగకరమైనది, ఫెసిలిటేటెడ్‌గా వుంటుంది, రాష్ట్రానికి లాభం జరుగుతుందనే ఉద్దేశ్యంతో వారియొక్క అభిప్రాయాలను తీసుకుని, ఆ అభిప్రాయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పి, క్యాబినెట్‌లో పెట్టి, వారి అభిప్రాయాలను తీసుకుని, ఆ ప్రాంత ప్రజల అవసరాలు, రేపు వచ్చే గ్యాస్ కాని, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ కాని, ఆ కోస్తా ప్రాంత ప్రజల అవసరాలను కాని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు పులిగడ్డ – పెనుమూడి వంతెన మీదుగానే మచిలీపట్నం, అవనిగడ్డ, రేపల్లె మీదుగా జాతీయ రహదారి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన ప్రతిపాదనలు పంపించాము. డిటెయిల్డ్ ప్రాజక్ట్ రిపోర్ట్‌ను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. అయితే పంపించే లోపలే, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు వచ్చాయి. మీరు ఇంతకు ముందు గత 10, 15 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పంపించే ప్రతిపాదనలను కొన్ని గైడ్‌లైన్స్ దృష్టిలో పెట్టుకుని, వాటికి అనుగుణంగా వుండే రోడ్స్‌ను పంపించమని చెప్ప డం జరిగింది. అందులో మొత్తం 18 రోడ్స్‌ను జాతీయ రహదారులుగా మార్చమని రాష్ట్ర ప్రభుత్వం పంపించడం జరిగింది. ఆ పంపించిన దాంట్లో, కోస్తా హైవేకు నెంబర్ వన్ ప్రయారిటీ ఇస్తూ, కోస్తా ప్రాంత ప్రజల ప్రయోజనాలు, మనోగతాలు దీనితో ముడిపడి వున్నాయి కాబట్టి దానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వవలసిందిగా ప్రతిపాదించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రానికి వెళ్లినపుడు సర్‌ఫేస్ ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గారితో దీనిని తప్పనిసరిగా నేషనల్ హైవేగా ప్రకటించమని చెప్పడం జరిగింది. గత రెండు నెలలుగా దీనిని ప్రతిపాదించడం జరిగింది. దీని గురించి ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పులిగడ్డ – పెనుమూడి దగ్గర వంతెన నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిధులు సరిపోకపోతే బి.ఒ.టి. లోనైనా పెట్టి నిర్మించాలని టెండర్లను కూడా కాల్‌ఫర్ చేసాము. ఆ టెండర్లు ప్రాసెస్‌లో వున్నాయి. పులిగడ్డ – పెనుమూడి వంతెనను తప్పకుండా ప్రభుత్వం తీసుకువస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విషయాలను ఇంత స్పష్టంగా చెప్పినప్పటికీ కూడా కొంతమంది ప్రజలను మభ్య పెట్టడానికి కొన్ని కార్యక్రమాలను తీసుకున్నారు.

ఉ.920

ఇంతకు ముందు మైసూరారెడ్డి గారు చెప్పారు. కేంద్ర మంత్రికి మేము పంపిన మాట వాస్తవం. ఆయన కూడా మాకు సమాధానం వ్రాశారు. అప్రాప్రియేట్ టైమ్‌లో ఎప్పుడు అవకాశం వచ్చినా తీసుకొంటామని అన్నారు. 9,10వ ప్లాన్‌లో తీసుకొంటామని అన్నారు. నేను గత రెండు సంత్సరాల్లో నాలుగు పర్యాయాలు సర్ఫేస్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి గార్ని అడిగాను. అదే సమాధానం వచ్చింది. ఈ సంవత్సరం కూడా అదే సమాధానం వ్రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ రహదారుల్లో ఈ రాష్ట్రంలో మొదటగా తీసుకొంటే కోస్తా హై వే నే తీసుకొంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా గానీ, రాజకీయ విధానాలు, రాజకీయ దురుద్దేశం ఏ పార్టీకి ఏ ఒక్కరికీ ఉండకూడదని కోరుతున్నాను.

తప్పకుండా ఈ రహదారికి కట్టుబడ ఉన్నాము. ఎప్పుడు అవకాశం ఉన్నా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంలో వెనకడుగువేయం. జాతీయ రహదార్ల ప్రకటించేప్పుడు, మొట్టమొదటగా ఈ జాతీయ రహదారినే ప్రకటించే విధంగా ఫాలో అప్ చేస్తాము. గత రెండు మూడు రోజులుగా ముఖ్య మంత్రి గారు మాట్లాడారు. ఈ జాతీయ రహదారినే ప్ర పథమంగా ప్రకటించాలిని ప్రధాన మంత్రి గార్కి లేఖలు వ్రాసి కోరడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా పెద్దగా ఉంది. కానీ క్లారిటి లేదు. స్వర్గీయ బాలయోగి గారు ఉన్నప్పుడు పామర్రు వరకు ఆనాడు జాతీయ రహదారి కావాలని ప్రతిపాదనలు పంపించామని అన్నారు. అది ప్రోగ్రెస్‌లో ఉందని అన్నారు. మన ప్రభుత్వం కూడా రాజోలు నుండి ఒంగోలు, తడ వరకు నేను అందజేసిన మ్యాప్ ప్రకారంగా అన్ని గ్రామలు కలిపి కోస్తా రహదారినికి కట్టుబడి ఉన్నామని చెపుతున్నారు. ఈ రెండూ వస్తాయా? ప్రభుత్వం దేనికి కట్టుబడి ఉంది. అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులం ఢిల్లీ వెళ్లి ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-అధ్యక్షా, పామర్రు నుండి, ఎక్స్‌టెండ్ చేసే సందర్భంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. అందుకనే రాజోలు, దిగమర్రు, నర్సాపూరు, మొగల్తూరు, పెడన, బంటుమిల్లి, మచిలీపట్నం, చల్లపల్లి అవాయిడ్ అయ్యాయని శాసనసభ్యులు, ఎమ్.పి.లు, ఆ ప్రాంత ప్రజలు ఈగ్రామాల మీద నుండే కావాలని కోరారు. కాటట్టి నర్సింహయ్యగారు చెప్పినట్లు ఆయన మ్యాప్‌లో ఇచ్చిన విధంగానే , అటువంటి ప్రతిపాదనతోనే ప్రతిపాదించాము. డీటేల్స్ కావాలంటే, మరెమైనా అనుమానాలుంటే, ఏ ఊరైనా మిస్ అవుతోందనే భావన ఉంటే తప్పకుండా ఆయన్ని నా దగ్గరకు రమ్మనండి, నేను కంప్యూటర్ ప్రజంటేషన్ తో ఆయనకు వివరిస్తాను.

శ్రీ కాగిత వెంకటరావు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ, విజయోత్సవ సభని చేసుకొన్నారని అన్నారు. దాన్ని ఎందుకు చేసుకొన్నామంటే, 214 జాతీయ రహదారి దిగమర్రు నుండి వయా భీమవరం, నర్సాపుర్, మల్లేశ్వరం, మచిలీపట్నం నిడుమోలు, అవనిగడ్డ, రేపల్లే, బాపట్ల, ఒంగోలు మీద ఇస్తామనే ప్రతిపాదన చేశారన్న సందర్భంలో, పులిగడ్డ, పెనుమూడి బ్రిడ్జీ కట్టాలని అనుకొన్నప్పుడు మనందరం హర్షం వెలిబుచ్చడానికి ఆ సభని పెట్టుకొన్నాము. ఆ విధంగా జనాల్లో ఉన్న అపోహలను తొలగించడానికి మేము సభని ఏర్పాటు చేశామన్న మాట వాస్తవం. దానిని రాజకీయం చేసి కొంత మంది , నిరాహారదీక్షలు, రిలే నిరాహార దీక్షలు రాజకీయం చేసే పరిస్థితులు నేటికి కొనసాగుతున్నాయి. దీనిని బట్టి అర్థం చేసుకోవాలి.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఒరిజినల్‌గా ఈ జాతీయ రహదారి ఎట్లా ఉంది? ఇప్పుడు ఏ విధంగా వచ్చిందో స్పష్టంగా వివరించగలరా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-అధ్యక్షా, కత్తిపూడి నుండి పామర్రు 214 జాతీయ రహదారి డిక్లేర్ చేయడం జరిగింది. కొన్ని నిధులు ఇవ్వడం జరిగింది. దీనిని డెవలప్ చేస్తున్నాము. 214 జాతీయ రహదారిని పామర్రు నుండి ఒంగోల్‌కి ఎక్స్‌టెండ్ చేయాలని అనుకొన్నప్పుడు ఈ కోస్తా ప్రాంతం నుండి ఈ ప్రతిపాదన లేదు. శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజల ఆందోళనను గుర్తించే నర్సాపూర్ నుండి మళ్లీ మచిలీపట్నం మీదుగా అవనిగడ్డ, పెనుమూడి, పులిగడ్డ క్రాస్ చేసి బాపట్ల చీరాల మీదుగా ఒంగోలు వెళ్లాలనే క్రొత్త రహదారిని ప్రతిపాదించారు. గతంలో ఇచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఎక్స్‌టెండ్ చేస్తే ఈ ప్రాంతాలు అవాయిడ్ అవుతాయి. కోస్తా ప్రాంతానికి ఇది రాదనే, ముఖ్యమంత్రి గారు నర్సాపూర్ నుండి కోస్తా గ్రామాలు, పట్టణాలను కలుపుతూ భవిష్యత్తులో నిజామ్‌పట్నం వద్ద వచ్చే ఫిషింగ్ హార్బర్, గ్యాస్‌ని దృష్టిలో పెట్టుకొని, పెనుమూడి, పులిగడ్డ బ్రిడ్జ్ కట్టాలని ప్రతిపాదనలు పంపించారు. ఆ విధంగానే ప్రతిపాదనల ప్రయత్నం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాము. మంత్రి గారంటే నాకు గౌరవం ఉంది. 214 జాతీయ రహదారికి సంబంధించి పామర్రు వరకు చేస్తామని అన్నారు. దీన్ని రాజోలు, ఒంగోలు, తడ వరకు చేస్తామని అన్నారు. ఇది ఎట్లా ఉందంటే, నిన్ను కలక్టర్ చేశాము, కాబట్టి నీర్ని బిల్ కలక్టర్ చేస్తామన్న చందంగా ఉంది. అది రహదారిట, ఇది జాతీయ రహదారట.

మేడమ్ స్పీకర్ :- ప్రొటెస్ట్ చేస్తామన్నది ఇది చెప్పడానికేనా?

శ్రీ నోముల నర్సింహయ్య :- నాకు తెలిసినంతవరకు ఇందులో స్పష్టత లేదు. మోసం జరుగుతోంది. కాబట్టి మేము నిరసనను వ్యక్తం చేస్తున్నాము.

## విలువ చేర్చిన పన్నును ప్రవేశ పెట్టుట

ప్రశ్న నెం.95( 6451)

సర్వ శ్రీ కె.హరిబాబు, ఎమ్.ఎస్. పార్థ సారధి(కదిరి), అయ్యాజీ వేమ, మానేపల్లి – గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో 2003-04 సంవత్సరం నుండి విలువ ఆధారిత అమ్మకం పన్ను (వి.ఎ.టి.) విధానాన్ని ప్రవేశ పెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి ( శ్రీ కె. విజయరామారావు )**

అ) అవునండి.

ఆ) 2003, ఆంధ్ర ప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకం పన్ను బిల్లును ప్రస్తుతం శాసనసభ సమావేశాలలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడ మయింది. ఈసమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్‌ని ప్రవేశపెడతాము.

శ్రీ కె.హరిబాబు :- అధ్యక్షా, ఈ 'వ్యాట్ ' బిల్‌ని శాసనసభ సమావేశాల్లో పెడుతున్నామని మంత్రి గారు చెప్పారు. అప్పుడు చర్చకు వస్తుంది. కాబట్టి, మిగతా విషయాలు అప్పుడు చెపుతాను. మంత్రి గార్ని అడిగేదేమంటే, వ్యాట్ విధానం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన తరువాత, ఇన్‌పుట్ రిబేట్ క్రింద 400 కోట్ల రూపాయలు, పన్ను రేటు తగ్గింపువల్ల 250 కోట్ల రూపాయలు, ఎగుమతులపై పన్ను మినహాయింపు వల్ల వంద కోట్ల రూపాయలు రాష్ట్రానికి నష్టం వస్తుంది. పన్ను వసూళ్లు తగ్గుతాయన్న అభిప్రాయాన్ని ప్రభుత్వం చెపుతోంది. ఈ తగ్గిన పన్నుల వల్ల ప్రజలకు ఉపయోగం జరుగుతుందా? ప్రజలకు లాభం చేకూరే విధంగా ఉపయోగపడుతుందా? 1999వ సంవత్సరంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో దేశ వ్యాప్తంగా చేయాలని అనుకొన్నారు. మన రాష్ట్రంలో ఏప్రియల్ ఒకటవ తేదీ నండి అమలు చేస్తున్నాము. 20 రకాల పన్ను రెటు ఉంది. దానిని మూడు స్లాబ్‌లకు తగ్గించుకొని, సులభతరమైన పన్ను విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టే అవకాశం ఉందని ప్రభుత్వం చెపుతోంది. ఈ వ్యాట్ విధానం రాష్ట్రంలోఅమలైతే కొన్ని ఇబ్బందులు వస్తాయాని, వ్యాపారులు వేదింపులకు గురౌతారన్న భావంతో పలు జిల్లాల వ్యాపారులు ఛేంబర్ ఆఫ్ కామర్స్‌కి అనేక రిప్రజంటేషన్స్‌ని పంపిస్తున్నారు. వ్యక్తిగతంగా ఈ వ్యాట్ విధానం మంచిదేనని నేను భావిస్తున్నాను. కానీ ఈ విధానం అమలుచేయడం వల్ల ఇబ్బందులు వస్తాయన్న అభిప్రాయాన్ని వ్యాపార

వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. వీరి భయాన్ని తీర్చడానికి ప్రతి జిల్లా శాసనసభ్యులతోనూ, ప్రజాప్రతినిధులతోనూ, వ్యాపార సంఘాల తోనూ మీరు సమావేశాలను నిర్వహించి, వారు చెప్పే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని, మన ప్రభుత్వ వైఖరిని వారికి చెప్పి, ఏ విధంగా ఈ వ్యాట్ ఉపయోగకరంగా ఉంటుందో వివరించాలి. ఈ బిల్‌ని ప్రవేశపెట్టే లోపు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో వ్యాపార వర్గాలకు వివరించాలని కోరుతూ, అలా ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు :– గౌరవ సభ్యులు హరిబాబు గారు చెప్పినట్లు, క్రొత్త పన్నుల సంస్కరణలు చాలా దేశాల్లో అమలులో ఉన్నాయి. ఇది పబ్లిక్‌కి ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయంతో 2000 సంవత్సరంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ విధానాన్ని డిసైడ్ చేశారు. ఒక ఎంపవర్డ్ కమిటిని ఏర్పాటు చేశారు. దానికి ఖాసీందాస్ గుప్తా అధ్యక్షులుగా ఉన్నారు.

ఉ.9.30

గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో సుమారు రూ. 700 కోట్ల వరకు మనకు మొదటి సంవత్సరంలో తగ్గుతుందని అంచనా వేయడం జరిగింది. దీనిని కాంపెన్‌సేట్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ వారు ఒప్పుకోవడం జరిగిందని మీ అందరరికీ తెలియజేస్తున్నాను. ఒక ఫార్ములా ప్రకారం అంటే జాతీయ విధానాన్ని అమలు చేసే కార్యక్రమాలు మనకు కలిగే నష్టాన్ని పూర్తిగా కాంపెన్‌సేట్ చేయడానికి మొదటి సంవత్సరం ముగిసిన తర్వాత, రెండవ సంవత్సరం 75 శాతం, మూడవ సంవత్సరం 50 శాతం, ఆ తర్వాత ఫేజ్ అవుట్ చేసే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ విషయం గురించి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులందరితో డిస్కస్ చేయడానికి ఎంపవర్డ్ కమిటీ డిసైడ్ చేసింది. దీనివలన పబ్లిక్‌కి ఉపయోగంగా వుంటుంది. ఇదివరకు సింగిల్ పాయింట్ టాక్స్ ఉండేది. ఇప్పుడు ప్రజల పైన ఏ మాత్రం అదనపు భారం పడదు. ఇది వ్యాపార వర్గాల వారికి సులభతరమూ, సులువుగా వుండే విధానం . ఇన్‌పుట్ టాక్స్ క్రెడిబిలిటీ వస్తుంది. అంతేగాకుండా ఇంత వరకు 20 రకాలుగా ఉన్న రేట్స్, ఇప్పుడు కేవలం కేవలం ఒక శాతం, నాల్గు శాతం, పన్నెండున్నర శాతం లోనే అన్ని కమోడిటీస్‌కు కూడా వర్గీకరించడం జరుగుతుంది. అయితే వ్యాపార వర్గాల వారు చాలా ఇబ్బందులు వస్తాయని చెప్పి కొన్ని అప్రెహెన్సన్స్ వాళ్లకు వున్నా మాట నిజం . త్వరలోనే ఆ బిల్లు సభ ముందు ఉంచబోతున్నాము. దాని డ్రాఫ్ట్ బిల్ పబ్లిక్‌కి రిలీజ్ చేయడం జరిగింది. ఫైనల్ షేప్‌తో సభ ముందుకు రాబోతున్నది. పబ్లిక్‌లో అవగాహన పెంచడం కోసం రెండు సంవత్సరాల నుంచి మేము సదస్సులను నిర్వహిస్తున్నాము. జిల్లా కేంద్రాల ముందు డిపార్ట్‌మెంట్ ట్రైనింగ్ తర్వాత డీలర్స్‌కు అన్ని విషయాలు తెలిపే విధంగా చేయడం జరుగుతున్నది. డ్రాఫ్ట్ బిలి పబ్లిక్‌కి రిలీజ్ చేసి ఆ తర్వాత కొన్ని పాంప్లెట్స్‌ను కూడా రిలీజ్ చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు చెప్పిన సూచనల ప్రకారం ప్రతి జిల్లాలో, ప్రతి వ్యాపార వర్గం వారికి ప్రతి డీలరుకు లిట్రేచర్ కూడా మనం అందజేయడం జరుగుతుంది. ఇందులో చాలా మంచి ఫీచర్స్ ఉన్నాయి. ఉదాహరణకు రెండు లక్షల వరకు రిజిస్ట్రేషన్స్ చేయవలసిన అవసరం లేదు. లక్షల పైగా డీలర్స్ దీని నుంచి తప్పించుకుంటారు. అదే విధంగా సెల్ఫ్ అసెస్‌మెంట్ వారికి వర్తిస్తుంది. ఇకపై ప్రతి సంవత్సరం అధికారులు వచ్చి అసెస్‌మెంట్ చేయవలసిన అవసరం వుండదు. ఈ విధానం ఎవాల్యూషన్ ఫైన్‌లో వాళ్లు డీవియేట్ చేయడానికి స్కోప్ వుంటుంది. ఇది పన్నులు సక్రమంగా కట్టే వారికి సులభతరంగానూ, ఎగవేసే వారికి కఠినంగానూ వుంటుంది. ఎవరైతే అకౌంట్స్ జాగ్రత్తగా రాస్తారో వారికి శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేస్తున్నాము. చాలా మందికి కొన్ని విషయాలలో సరిగా అవగాహన లేక అనుమానాలు వున్న మాట నిజమే. వాటిన నివృత్తి చేయడానికి డిపార్ట్‌మెంట్ సిద్ధంగా వుందని మీ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు (ముదినేపల్లి):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వ్యాట్ సిస్టం పెట్టిన తర్వాత , ఇప్పుడు వున్న పద్ధతి ప్రకారం రైస్‌కీ , ప్యాడీకి రెండింటికీ టాక్స్ వుంది. ఈ వ్యాట్ సిస్టం మూలంగా ప్యాడీ తర్వాత రైస్ మీద కూడా టాక్స్ పడుతోంది. కానీ ఖరీఫ్ సీజనులో మిల్లర్స్ అందరూ ఆల్‌రెడీ ధాన్యం కొని వుంటారు. దాని మీద టాక్స్ కట్టి వుంటారు. మార్చి 31 తర్వాత, ఏప్రిల్ 1 వ తేదీ నుంచి వ్యాట్ అమలు అవుతుంది. మరి మిల్లర్స్‌కు ముందుగానే వారు టాక్స్ పే చేసి వున్నారు కాబట్టి దానిని వెనుకకు ఇవ్వవలసి వుంటుంది. దానిని గురించి అడిగితే ఒక సంవత్సరం వరకూ ఇవ్వడం కుదరదని మంత్రి గారు అంటున్నారు. ఆ విధంగా కాకుండా వారు కట్టిన అమౌంటును ఆ మిల్లర్స్‌కు తిరిగి నెలలోపు, లేక రెండు నెలలలోపు ఇచ్చే ఆలోచన ఏమైన ప్రభుత్వం వారు చేస్తారా?

శ్రీ కె. విజయ రామారావు :- అధ్యక్షా, అన్ని కమాడిటిస్ పైన నేను చర్చలోకి వెళ్లదలచుకోలేదు. వ్యాట్ కింద వాటికి ఎంత టాక్స్ అన్న దాని గురించి త్వరలో షెడ్యూల్ ఒకటి రిలీజ్ చేయడం జరుగుతుంది. నేను రేట్స్ గురించి మాత్రమే చెబుతాను. దానిపైన టాక్స్ వుంటుంది. చాలా వాటికి ఇంతవరకు టాక్స్ ఎగ్జెమ్షన్ కంటిన్యూ అవుతుంది. చాలా వరకు ఆ విధంగా రేట్స్ కూడా సవరించడం జరిగింది. ప్యాడీ విషయంలో గానీ, మరో విషయంలో కానీ ఇన్‌పుట్ రిబేట్ వుంటుంది తప్ప రిఫండ్ అన్నది ఉండదు. ఎక్సెస్ టాక్స్ కడితేనే రిఫండ్ చేయడం అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది తప్ప వారు చెప్పిన దానికి కాదు. ఈ ఎక్సెస్ టాక్స్ అన్నది వారు సరిగా అసెస్‌మెంట్ చేయకపోతే లేక డిమాండ్ ఎక్కువ కట్టినప్పుడు ఉత్పన్నం అవుతుంది. వ్యాట్ సిస్టంలో that question does not arise because every thing is self-assessment.

## వైద్యంలో నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు

ప్రశ్న నెం. 96(7000)

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)- గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఒక్కొక్క దానికి రూ. 500 ల ఇనుండి రూ. 5000 ల వరకు ఛార్జి చేస్తూ వైద్య శాస్త్రంలో నకిలీ డిగ్రీ ధృవ పత్రాలను రూపొందిస్తున్న ఒక రాకెట్‌ను వైద్యాధికారులు కనుగొన్న విషయం వాస్తవమేనా?
ఆ) రాష్ట్రంలో 50 వేల మంది నకిలీ వైద్యులుండవచ్చునని భారతీయ వైద్యం హోమియోపతి మండలి అంచనా వేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. కోడెల శివ ప్రసాద్ రావు ):-**

అ) అవునండీ,
ఆ) నకిలీ వైద్యులు వాస్తవంగా ఎంతమంది ఉన్నారనేది స్పష్టంగా తెలియదు.
ఇ) అట్టి సంస్థలపై కేసులు దాఖలు చేయడమయింది. నకిలీ ప్రాక్టీషనర్స్‌పై ఎఫ్ఐఆర్ లను నమోదు చేయడమయింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- మేడమ్ స్పీకర్, ఇది చాలా ఆందోళనకరమైన విషయం . ఎందుకంటే నకిలీ సర్టిఫికేట్స్ పేరు అడ్డం పెట్టుకుని చాలా మంది రాష్ట్ర వ్యాప్తంగా పేదలను దోచుకుంటూ వైద్యం చేస్తున్న పరిస్థితులున్నాయనడంలో ఎటువంటి

సందేహం లేదు. గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానం చెబుతూ నకిలీ వైద్యులు ఎంతమంది వున్నారు అంటే , స్పష్టంగా తెలియదు అన్నారు. దాని కోసం ప్రత్యేక మైన సర్వే నిర్వహిస్తారా? భారతీయ వైద్యం హోమియోపతి మండలి అంచనా ప్రకారం రాష్ట్రంలో 50 వేల మంది ఈ నకిలీ సర్టిఫికేట్స్‌ను అడ్డం పెట్టుకుని వైద్యం చేస్తున్న సమాచారం వుంది. హైదరాబాదు నగరంలో 2 వేల మంది వున్నారని ప్రాధమిక అంచనాలు తెలియజేస్తున్నాయి. కాబట్టి వీరిని గుర్తించడానికి ప్రత్యేకమైన సర్వే నిర్వహిస్తారా? వైద్యం ఎవరైతే చేస్తున్నారో అలాటి వైద్యులందరికీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసే విధానాన్ని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నాదా అన్న విషయాలను తెలియజేయాలి. ఈ నకిలీ సర్టిఫికేట్స్‌ను ఇచ్చే ఆర్గనైజేషన్స్ ఏవైనా వున్నాయా? అలాంటి ఆర్గనైజేషన్స్‌ను ఎన్నిటిని గుర్తించారు. ఎంతమందిపై కేసులు రిజిష్టర్ చేశారు? ఎన్ని ఆర్గనైజేషన్స్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డా. కోడెల శివ ప్రసాద్ రావు :- అధ్యక్షా, నకిలీ వైద్యులు ఎంతమంది వున్నారు అనడానికి కొంత సర్వే నిర్వహించడం జరిగింది. ఆ సర్వేలో 4,329 మంది వున్నారని ప్రీమియర్ ఇన్ఫర్మేషన్ వచ్చినప్పటికీ , ఊరూరా, వాడ వాడలా మనం గమనించినట్లైతే మందులు ఇచ్చే పంతులు డాక్టరే, ఇంజక్షన్ ఇచ్చే ఆచారీ వైద్యుడే, కట్లు కట్టే వారూ వైద్యునిగానే పిలవబడుతున్నారు. కాబట్టి ఈ విధంగా మనం ఎంత మంది డాక్టర్స్ ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవడం కష్టం . ప్రతి గ్రామానికీ , ప్రాంతానికీ వైద్య సదుపాయాలు ఎఫెక్టివ్‌గా అందడం లేదు. కాబట్టి అక్కడ వున్న ప్రజలలో నమ్మకాన్ని బట్టి ఈ వైద్యులు వైద్యం చేయగలుగుతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రజలు క్వాలిఫైడ్ డాక్టర్స్ వద్ద ట్రీట్‌మెంట్ తీసుకున్నప్పటికీ ఫాలో అప్ కోసం ఇంజక్షన్స్ చేయించుకోవడం వంటి అవసరాలు కలగడం సహజం . అలాంటి పరిస్థితులను గుర్తించిన కొందరు వ్యక్తులు 4 లేక 5 సంవత్సరాలు క్వాలిఫైడ్ డాక్టర్స్ వద్ద శిక్షణ పొందడం జరుగుతోంది. కొందరు దానితో సరిపుచ్చుకోకుండా వారు ఆపరేషన్స్ చేయించడం లేకపోతే మోడ్ర న్ ట్రీట్‌మెంట్ పేరుతో ప్రజలను మోసం చేయడం చేస్తున్నారు. కాబట్టి ఈ వైద్య విధానం ప్రమాదకరంగా తయారవుతోంది.

ఉ.9.40

అలాంటి వాళ్ల మీద ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఇలాంటి బోగస్ సర్టిఫికెట్ ఇచ్చేటటువంటి సంస్థలను 7 కనుక్కొనడం జరిగింది. సుమారు వంద మందికి బోగస్ సర్టిఫికెట్లు ఇవ్వడం, వాళ్ల మీద కేసులు పెట్టడం జరిగింది. ఇటీవలే అలాంటి వాళ్ల మీద చర్య తీసుకోవద్దని హైకోర్టు స్టే ఇచ్చింది. కోర్టు స్టే వెకేట్ చేయించిన తరువాత వాళ్ల మీద చర్య తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లో ప్రతి క్వాలిఫై డాక్టర్ రిజిష్టర్ చేయించుకోవాలి, రెన్యువల్ చేయించుకోవాలి . అప్పుడే వాళ్లు ప్రాక్టీస్ చేయడానికి అర్హులు అవుతారు. ఇలాంటి మాల్ ప్రాక్టీస్ ఎవాయిడ్ చేయడం కోసం డాక్టర్సు రిజిష్టర్ చేయడం జరుగుతోందని తెలియచేస్తున్నాను. నర్సింగ్ హోమ్స్, క్లీనిక్స్ సంబంధించి కూడా మన చట్ట సభలో షాపు, నర్సింగ్‌లో యాక్టు తీసుకురావడం జరిగింది. దాని పైన రూల్సు ఇష్యూ చేసినప్పుడు ఇలాంటి బోగస్ డాక్టర్సు, బోగస్ హాస్పటల్సు ఎవాయిడ్ చేయడానికి వాళ్ల మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER:- Now Question no.97(6847)

సర్వశ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి, పి. కిష్టారెడ్డి, డి.నాగేందర్

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంటు క్వొశ్చన్, నెక్సు్ట వర్కింగ్ డే పోస్టు చేయండి.

మేడమ్ స్పీకర్: నెక్స్టు వర్కింగ్ డే కాదు కాని, ఎప్పుడో ఒక రోజు చూసి పోస్టు చేస్తా. This question 97(6874) is postponed at the request of the Member.

## బయో గ్యాస్ పవర్ ప్లాంట్‌లచే అడవుల పెంపకం

ప్రశ్న నెం .98(7125 )

సర్వశ్రీ కె. రేవతిపతి(టెక్కలి), కొండబాల కోటేశ్వరరావు(మధిర), జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), వై.నీరాంజనేయులు(సత్తెనపలి), శ్రీమతి జి. ఉమ(తెనాలి) – గౌరవనీయులైన ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బయోగ్యాస్ పవర్ ప్లాంట్స్‌చే అడవుల పెంపకాన్ని ప్రోత్సహించడం నిర్బంధం చేయాలని ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**ఇంధనశాఖ మంత్రి ( శ్రీ కె.సుబ్బారాయుడు):**

అ) లేదండీ,
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.రేవతిపతి: అధ్యక్షా, రాష్ట్రంలో బయోగ్యాస్ ద్వారా ఎంత విద్యుత్ ఉత్పతి అవుతుంది? ఒక మెగావాట్ ఉత్పత్తికి ఎన్ని టన్నులు వ్యర్థపదార్థాలు అవసరం వుంది. రాష్ట్రంలో వ్యర్థపదార్థాలపై సర్వే జరిపించి బయోగ్యాస్ ప్లాంట్సు మంజూరు చేస్తున్నారు. ఒక మెగావాట్ పవర్ ప్రాజెక్టుకి ఏమైనా కొంత స్థలాన్ని నిర్దేంచి ఆ స్థలంలో మొక్కలను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలి, చెట్లు విపరీతంగా నరికి వేయడం జరుగుతోంది, బయోగ్యాస్ ప్లాంట్సును రిప్లేస్ చేయడానికి కొంత స్థలాన్ని నిర్దేశించి ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా ఏమైనా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతున్నారా లేదా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు: అధ్యక్షా, మనకు మొత్తం బయోగ్యాస్, హైడల్ కాని 2322 మెగావాట్సు పవర్ తయారు చేయడానికి అవకాశం వుంది. మనం ఇప్పటివరకు 1002 మెగావాట్సు పవర్‌కు మంజూరు చేయడం జరిగింది. దీనివల్ల 376 మెగావాట్సు పవర్ జనరేషన్ స్టార్టు కావడం జరిగింది. 2002-03లో 159 మెగావాట్సు, 2003-04లో 159 మెగావాట్సు, 2004-05లో 159 మెగావాట్సు రావడానికి మనం ప్లాన్‌చేయడం జరిగింది. మన రాష్ట్రంలో 211 లక్షల మెట్రిక్ టన్నులు వ్యర్థపదార్థాలు ఉన్నాయి. అందులో 85 లక్షల మెట్రిక్ టన్నులు వరకు ఆ ప్రాంతాలలో ప్రజానీకం ఉపయోగించుకొని బ్యాలెన్సు 125 లక్షల మెట్రిక్ టన్నులు 1795 మెగావాట్సు పవర్ జనరేట్ చేయడానికి మనకు అవకాశాలు ఉన్నాయి. అందులో 1/4వంతు 448 మెగావాట్సు పవర్ జనరేట్ చేయడానికి అవకాశం వుంది. మొత్తం మీద ఇప్పటివరకు బయోగాస్ 63 ప్రాజెక్టులు మనం శాంక్షన్ చేయడం జరిగింది మొత్తం 362.55 మెగావాట్సు . బయోగ్యాస్‌లో కమిస్సు అయిన ప్రాజెక్టులు 27 , 138.25 మెగావాట్సు జనరేషన్ రావడం ప్రారంభమైనది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు 23, 64.15 మెగావాట్సు రావాలి.ఊక, ప్రత్తికట్టె, వేరుశనగ, కంది వగైరాలతో ఒక మెగావాట్‌కి 30 లక్షల మెట్రిక్ టన్నులు కావాలి. జనరల్‌గా ప్లాంట్ 365 రోజుల్లో 330 రోజులు మాత్రమే పనిచేస్తుంది. మిగతా 30 రోజుల్లో ప్లాంట్‌లో చిన్న, చిన్న రిపేర్సు చేసుకొనే దానికి అవకాశం వుంటుంది. రోజుకు 30 లక్షల టన్నులు అయితే సంవత్సరానికి 10 వేల మెట్రిక్ టన్నులు కావాలి. ఎనర్జీ ప్లాంటేషన్‌కు అయితే 325

ఎకరాలకు ఒక మెగావాట్ రోజుకు 26 లక్షల టన్నులు కావాలి, సంవత్సరానికి 8 వేల మెట్రిక్ టన్నులు కావాలి. మున్సిపాలటి వేస్టు అయితే రోజుకి 34 టన్నులు కావాలి, సంవత్సరానికి 11 వేల టన్నులు కావాలి. ఎనర్జీ ప్లాంటేషన్ మీద ప్రాజెక్టులకు ఇచ్చిన అవకాశం చెప్పడం జరిగింది. 10 ప్రాజెక్ట్సుకి అప్లికేషన్ రావడం జరిగింది. అందులో జ్యోతి బయోగ్యాస్ ఎనర్జీ లిమిటెడ్, ప్రకాశం జిల్లా, 6 మెగావాట్సు, అమరావతి టెక్స్‌టైల్స్, ప్రకాశం జిల్లా 6 మెగావాట్సు, పినాకినీ పవర్ ప్రాజెక్టు లిమిటెడ్, నెల్లూరు, 6 మెగావాట్సు, క్రాంతి బై ఎనర్జీ ఖమ్మం జిల్లా 6 మెగావాట్సు, బి.బి.ఎస్. పవర్ లిమిటెడ్, తూర్పు గోదావరి జిల్లా 6 మెగావాట్సు, హిందూపూర్ బయోగ్యాస్ ఎనర్జీ, అనంతపురం జిల్లా 6 మెగావాట్సు, కె.కె.ఎనర్జీ లిమిటెడ్, కృష్ణాజిల్లా, 6 మెగావాట్సు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా 6 మెగావాట్సు, మొత్తం 8 ప్రాజెక్ట్సు 48 మెగావాట్సు పవర్ రావడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో ఉపాధి రావడానికి అవకాశం వుంది. 6 మెగావాట్సు సామర్ధ్యం కలిగిన ప్రాజెక్టులో 300 మంది పని చేయడానికి అవకాశాలు ఉన్నాయి. డైరక్టుగా ప్లాంట్‌లో 50 మందికి, వ్యర్థపదార్థాలను రవాణా చేయడానికి 100 మందికి, వచ్చినటువంటి పదార్థాలను ప్రాసెస్ చేయడానికి 100 మందికి, డస్టు ద్వారా బ్రిక్ ఇండస్ట్రీలో పనిచేయడానికి 50 మంది ఉంటారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER :- Now Question No.100 (5903-హెచ్ )

శ్రీ జె.సి.దివాకరరెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న, అవకాశం ఎక్కువ ఇవ్వాలి,

మేడమ్ స్పీకర్: సింగిల్ సప్లమెంటరీ, పోస్టుపోను చేయమంటరా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, పోస్టుపోను చేయండి.

MADAM SPEAKER:Question No. 100 (5903-హెచ్ )Postponed at the request of the Member.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి: అధ్యక్షా, పోస్టుపోను చేసి తొందరగా వచ్చేటట్లు చూడండి.

మేడమ్ స్పీకర్: పోస్టుపోను చేశాను కదా, నేను పరిశీలిస్తాను.

ఉ.9.50

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మీరు పోస్ట్‌పోన్ అన్న తరువాత నేను అడగను. ఇది ప్రజలకు సంబంధించిన సమస్య. దీనిని మీరు పోస్ట్‌పోన్ చేసినా ప్రాధాన్యతగల సమస్య కాబట్టి మరలా ఈ సెషన్‌లోనే పోస్ట్ చేయాలని కోరుకుంటున్నాను.

MADAM SPEAKER: I will definitely look into it.

## కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.100–ఎ (7612–సి)

శ్రీ టి.జి. వెంకటేష్ (కర్నూలు)- గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతి శాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలోని కళాకారులకు గుర్తింపుకార్డులను జారీచేస్తున మాట వాస్తవమేనా?
ఆ) ఆ కార్డులవల్ల కళాకారులకు కలిగే ప్రయోజనాలు ఏమిటి?
ఇ) గుర్తింపుకార్డులు జారీచేయడానికి కళాకారులను ఎంపికచేయడం కోసం ఏవైనా మార్గదర్శక సూత్రాలు ఉన్నాయా?

**పర్యాటక, సాంస్కృతిశాఖామంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):**

అ) అవునండీ.
ఆ) గుర్తింపుకార్డులున్న కళాకారులకు ఈక్రింది ప్రయోజనాలు కలుగుతాయి:

1) కళాకారులు రాష్ట్ర/ దేశ / విదేశాలలో గుర్తింపుపొందుతారు.
2) రాష్ట్ర/ జాతీయ / అంతర్జాతీయ స్థాయిలలో ప్రోగ్రాములు ఇచ్చే సాంస్కృతిక సంస్థలు / ఏజన్సీలు అట్టి కళాకారుల సర్వీసులను వినియోగించుకునేందుకోసం వారి జాబితాను వెబ్సైట్లో ఉంచడమవుతుంది.
3) కళాకారుల జాబితా బహిర్గతమై అది ఉన్నత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది.
4) కళాకారుని ప్రతిభ తెలుసుకునేందుకోసం ప్రతి కళాకులని ఫోటో, అతని కళానైపుణ్యంగల వీడియో క్లిప్పింగ్తో సహా ఇ-మెయిల్ అడ్రస్ ఏర్పాటుచేయడానికి ఒక ప్రాసెస్ను చేపట్టడమవుతున్నది.

ఇ) గుర్తింపు కార్డులు జారీచేయడానికి మార్గదర్శక సూత్రాలు:

1) నిర్దిష్ట నమూనాలో ఉన్న దరఖాస్తులను సంబంధిత మండల రెవెన్యూ అధికారి / సమీపంలోగల పోలీసు స్టేషన్ సర్కిలు ఇన్స్పెక్టర్ ధృవీకరించాలి.
2) సాంస్కృతికశాఖ డైరెక్టరు వివిధ కళారంగాలకు చెందిన ప్రఖ్యాత వ్యక్తులతో ఏర్పాటుచేసిన సంఘం ఆ దరఖాస్తులను పరిశీలించాలి.

## ఐ.డి. లిక్కర్ వ్యాపారంలో ప్రమేయమున్న ధూళిపేట నివాసులకు పునరావాసం

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య.100-బి (7612-జె)

శ్రీ ప్రేమ్సింగ్ రాథోడ్ (మహరాజ్గంజ్)- గౌరవనీయులైన మద్య నిషేధం, ఆబ్కారీశాఖ మంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఐ.డి. సారా వ్యాపారంతో ప్రమేయమున్న ధూల్‌పేట నివాసులకు పునరావాసం కల్పించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?

ఆ) అయితే, ప్రస్తుతం ఇది ఏ దశలో ఉంది?

**మద్య నిషేధం, ఆబ్కారీశాఖ మంత్రి (శ్రీ టి. సీతారాం):**

అ) అవునండీ.

ఆ) సమన్వయసంఘాన్ని ఏర్పాటుచేయడటం ద్వారా సంబంధితశాఖలతో సంప్రదించి వారికి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసకోవడమవుతున్నది. ఇప్పటికే సెట్విన్‌వారిని సంప్రదించడమైనది. మహిళల పునారావాసం కొరకు కూడా ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పుటకు వారు అంగీకరించారు. ఇతరత్రా వెల్ఫేర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ డిపార్ట్‌మెంట్స్‌ను కూడా సంప్రదించి ఇతరత్రా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించటం జరుగుతోంది.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: సుమారు 22 సంవత్సరాలనుండి లోధ క్షత్రియజాతి ధూల్‌పేటలో ఉన్నది. 1979లో కూడా ఇప్పుడు మంత్రిగారు చెప్పిన ట్లే చెప్పారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. దాని తరువాత ఎక్సైజ్ మినిష్టర్‌గారు సత్యనారాయణగారు ఒక ప్యాకేజ్ డిక్లేర్ చేశారు. ఇప్పటికి 15 సంవత్సరాలు అయినది. లక్ష రూపాయల చెక్ కూడా బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ద్వారా ఇచ్చారు. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్‌వ, ఆంధ్రబ్యాంక్, సిండికేట్ బ్యాంక్‌లను కోఆపరేట్ చేయమని ఆర్డర్స్ ఇచ్చారు. వారు కోఆపరేట్ చేయలేదు. గతంలో జరిగింది ఎవరూ చెప్పటంలేదు. గౌరవనీయులు, కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు రూ.20 కోట్ల ప్రాజెక్ట్ డిక్లేర్ చేశారు. దానిని కూడా ఇంప్లిమెంట్ చేయలేదు. మంత్రిగారు ఇప్పుడు చేస్తాము, చూస్తాము అంటే ఎట్లా? వారు బ్రతుకుతెరువు కోసం సారా అమ్ముతున్నారు. ఇది ప్రపంచానికి తెలిసిన విషయం. అక్కడ రైడ్స్ చేయటం, వారిని కొట్టటం, విడోస్‌గా ఉన్న మహిళలను పీడించటం చేయటం జరుగుతోంది. జస్టిస్ పుట్టుస్వామి కమిషన్‌ను ఎన్.టి. రామారావుగారు ఏర్పాటుచేశారు. వారు 1995లో ఇంటెరిమ్ రిపోర్ట్ నెం.1658 / ఎమ్ / 195 ద్వారా ఈ జాతిని బి.సి.లో తీసుకుంటే బాగుంటుందని చెప్పారు. గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా కూడా ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా 1999లో అక్టోబర్ 27 నుండి వీరిని బి.సి.లుగా తీసుకున్నారు. ఒరిస్సా, వెస్ట్‌బెంగాల్‌లలో ఎస్.టి.లుగా డిక్లేర్ చేశారు. యు.పి., మధ్యప్రదేశ్‌లలో వీరిని బి.సి.లుగా డిక్లేర్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను రెండు, మూడుసార్లు కలిస్తే తప్పనిసరిగా లోధ జాతిని బి.సి.లుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. వ్రాతపూర్వకంగా వారు ఒక ఉత్తరం వ్రాశారు. వారికి నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. కాని ఎప్పుడు? ఈ జాతి రోజురోజుకు నాశనమైనపోతోన్నది. సారా త్రాగేవారు, అమ్మేవారు పరేషాన్ అయిపోతున్నారు. వీరికి ఎడ్యుకేషన్ లేదు.

ఫైనల్‌గా నేను ఒకటే అడుగుతున్నాను. బి.సి.లలో తీసుకుంటామని ఏదో నామ్‌కే వాస్తే చెబితే కాదు, మీటింగ్ పెట్టండి. మేము కూర్చుంటాము, లోకల్ ఎమ్.పి., మీరు కూర్చోండి. సెట్విన్, మునిసిపల్, ఎక్సైజ్ వారితో మీటింగ్ ఏర్పాటుచేయాలి. వారిలో మంచి గుణాలు ఉన్నాయి. వారిలో ఆర్టిస్టిక్ కెపాసిటి ఉన్నది. క్లే పాట్స్ వారు తయారుచేస్తారు. గణేష్, మాతా బొమ్మలు, పతంగులు మరియు కుల్ఫీలు వారు తయారుచేస్తారు. హైదరాబాదు నగంలో ఉన్న ఈ జాతిని రక్షించి వారికి న్యాయంచేయాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి పదేపదే నమస్కారాలు తెలియచేస్తున్నాను. ఇప్పటికైనా ఈ జాతిని రక్షించండి. సారా త్రాగేవారే కాదు, సారా తయారుచేసే వారిని కూడా రక్షించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మేడమ్, ఈ విషయం ఇంతకుముందు కూడా అసెంబ్లీలో చర్చకు వచ్చింది. వారికి ఉన్న స్కిల్ బొమ్మలు తయారుచేయటం. అందుకొరకు వారు చాలా అప్పులు చేస్తూ ఉంటారు. వినాయకుడు, మాతా బొమ్మల మెటీరియల్ కొరకు వారు అప్పుల చేస్తారు. వారికి మెటీరియల్ ముందుగానే ఇప్పించి ఆల్టర్‌నేటివ్‌గా వర్క్ చూపితే ఈ పని మానివేసారని ఇంతకుముందు చర్చించాము. గవర్నమెంట్ కొంత ఇనిషియేటివ్ చూపించినా అది ప్రాపర్‌గా వర్కౌట్ కాలేదు. లోకల్‌గా ఉండే శాసనసభ్యులు, ఎమ్.పి.లను కూర్చోబెట్టి చర్చిస్తే ఖచ్చితంగా ఇది వర్కౌట్ అవుతుంది. కొంతమంది ఆఫీసర్స్ వారియొక్క వెస్టెడ్ ఇంట్రెస్ట్ కొరకు వీరందరినీ ఎంకరేజ్ చేసి ఆ వైపు పోకుండా వీరిని అదే పనిలో పెడుతున్నారనేది వాస్తవం. కాబట్టి ఎప్పుడు మీటింగ్ పెడతారు? దీనిపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారో స్పష్టంగా చెబితే బాగుంటుంది.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, ఈ మధ్య కాలంలో ఇదేరకమైన వాతావరణం కర్నూలులో వస్తే మంత్రిగారు రాత్రికిరాత్రి ఆదేశాలు ఇచ్చి అక్కడ ఇల్లిసిట్ లిక్కర్ ప్రిపేర్ అవుతుంటే దానిపై యాక్షన్ తీసుకున్నారు. ధూలిపేటకు సంబంధించి ఇల్లిసిట్ లిక్కర్‌పై వేలాది కుటుంబాలు ఎప్పటినుండో అక్కడ జీవిస్తున్నాయి. అక్కడ ఇల్లిసిట్ లిక్కర్ తయారుచేస్తున్న విషయం, వారియొక్క ఇంట్రెస్ట్‌ను కాపాడే విషయం ప్రభుత్వం దృష్టికి గతంలో కూడా తీసుకురావటం జరిగింది. ఇల్లిసిట్ లిక్కర్‌తోనే జీవనం గడపాలనే ఉద్దేశ్యం వారిది కాదు. ముందడుగు ఒక మంచి కార్యక్రమం. దానిద్వారా వృత్తిపరమైన పనులు చేసుకునేవారికి సహాయం అందించారు. ఆ రకమైన ఆర్థికసహాయం వీరికి కూడా అందించేందుకు ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా? దానికి ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? కులం ప్రాతిపదికపై వారిని చూస్తే ఏ కేటగిరిలోనూ వారిని గుర్తించటంలేదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లలో వారిని గుర్తించటంలేదు. ప్రభుత్వం ఒక ప్రతిపాదన తీసుకుని చేయాలి. ఏ కేటగిరీ క్రింద గుర్తిస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. హైదరాబాద్‌లోను, రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఇల్లిసిట్ లిక్కర్‌వల్ల చాలామంది అనారోగ్యానికి గురవుతున్నారు. వీరికి తగురీతిలో ఆర్థిక సహాయం అందించినట్లయితే వీరిద్వారా ఉత్పత్తయ్యే ఇల్లిసిట్ లిక్కర్ టోటల్‌గా బ్యాన్ అవుతుందని తమరిద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

ఉ.10.00

శ్రీ టి. సీతారాం: గౌరవసభ్యులు చెప్పినట్లుగా దీనిమీద వెంటనే స్పందించవలసిన అవసరం ఉన్నది. అందుకోసమనే గతంలో కూడా అధికారులతో మూడు, నాలుగుసార్లు సమావేశాలు జరిపాము. సర్వే కూడా జరపటం జరిగింది. వారి తాలూకా ఆచారవ్యవహారాలు, వారి స్కిల్ ఎబిలిటీస్ వీట న్నింటిపై సర్వే రిపోర్ట్ ఇక్కడకు ఆల్‌రెడీ పంపించటం జరిగింది. ప్రేమ్‌సింగ్ రాథోడ్‌గారు చెప్పినట్లు బి.సి. కమిషన్ రిపోర్ట్‌లో లోథీస్‌ను చేర్చటం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గెజిట్ రిఫరెన్స్‌గురించి కూడా వారు చెప్పటం జరిగింది. పుట్టుస్వామి కమిషన్ రిపోర్ట్ సబ్‌మిట్ చేయటం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మేడమ్, ఇది మల్టీ–మినిస్టర్స్‌కు సంబంధించినది. కాబట్టి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ టి. సీతారాం: ముందు నావద్ద ఉన్న ఇన్ఫర్మేషన్ చెప్పనీయండి. తరువాత సి.ఎం.గారిని చెప్పమని అడగవచ్చు.

SRI N. INDRASENA REDDY: I request the Chief Minister to respond. మీరు చెప్పినా డెసిషన్ తీసుకోలేరు.

శ్రీ టి. సీతారాం: వారు విగ్రహాలు, క్లే పాట్స్ కూడా తయారుచేస్తున్నారు. వీటన్నింటినీ చేర్పించటానికి మేము సెట్విన్ ద్వారా ఫైనలైజ్ చేశాము. వృత్తిపరంగా వారికి ఏవిధమైన స్కిల్స్ ఉన్నాయో అవి ఉపయోగించుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఇల్లిసిట్ లిక్కర్ ఎట్లా ఆపాలో మాత్రమే వారు చెప్పగలరు. రిహాబిలిటేషన్‌గురించి ఛీఫ్ మినిష్టర్‌గారే చెప్పగలరు.

మేడమ్ స్పీకర్: అయితే డిమాండ్స్‌లో డిస్కస్ చేయండి.

శ్రీ టి. సీతారాం: ఆల్రెడీ కలెక్టర్‌గారితో 3, 4సార్లు సమావేశాలు జరిపాము. వారు సర్వేచేసి రిపోర్ట్ కూడా ఇచ్చారు. విద్యాపరంగా, వైద్యపరంగా, ఉపాధికల్పనాపరంగా వారికి ఏవిధంగా చేయాలనేదాని విషయంలోఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి దానిని ఇంప్లిమెంట్ చేయటం కోసం ఈ నెల 6, 7 తేదీలలో ఒక డేట్ నిర్ణయించి సంబంధిత స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, అధికారులతో కూడా కూర్చుని దానిని ఏవిధంగా చేయాలనే విషయంలో ఒక డేట్ నిర్ణయించాము. వారిని బి.సి.లలో చేర్చాలనేదానిపై కూడా కమిషన్ ఒక రిపోర్ట్ ఇచ్చింది. ముఖ్యమంత్రిగారిని కూడా కలిశామని గౌరవసభ్యులు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు వారికి ఒక లేఖ కూడా వ్రాయటం జరిగిందని వారు చెప్పటం జరిగింది. ఆ రిపోర్ట్ ఇంప్లిమెంట్ చేసేప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వం దానిని ఇంప్లిమెంట్ చేస్తుందని గౌరవసభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

ఆదరణ, ముందడుగు కార్యక్రమాలగురించి చెప్పారు. సెట్విన్ వారితో ఒక లిస్ట్ ఫైనలైజ్ చేశాము. ఆల్‌రెడి యాక్షన్ ప్లాన్‌లో పెట్టాము. విగ్రహాల తయారీలో, క్లే పాట్స్ మాన్యుఫాక్చరింగ్ విషయంలో వారికి ఇన్‌హెరెంట్‌గా వస్తోన్న స్కిల్స్‌ను అందులో ఇన్‌క్లూడ్ చేయటానికి మేము సిద్ధంగా ఉన్నామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇంకా ఏవైనా ఉన్నట్లయితే 6, 7 తేదీలలో పెట్టే సమావేశాలలో వారు వచ్చి తప్పనిసరిగా వారి తాలూకా సలహాలను ఇవ్వవచ్చు. దానిపై వెంటనే చర్యలు తీసుకుని ఇంప్లిమెంట్ చేయటానికి మేము సిద్ధంగా ఉన్నామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ప్రేమ్‌సింగ్‌రాథోడ్: ఇంతకుముందు గౌరవనీయులైన ఎన్.టి.ఆర్.గారు రూ.20 కోట్లతో స్కీమ్ ఒకటి పెడితే ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, ఆంధ్రబ్యాంక్‌లు కోఆపరేట్ చేయలేదు. భవిష్యత్తులో ఈ రకమైనవి జరగకుండా మంచివారిని పెట్టాలి. ఇప్పుడే మంత్రిగారు అధికారులతో సమావేశం ఏర్పాటుచేస్తామని అన్నారు. ఏమి అధికారులండీ? ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో అధికారులు పైసలు ఎట్లా వస్తాయో చూస్తారు. వారెప్పుడు న్యాయంచేయాలి? మంత్రిగారూ, నేను అనేది అబద్ధం అయితే చెప్పండి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ఎక్కువమంది ఎందుకు ఉద్యోగం తీసుకుంటారు అధ్యక్షా? వారికి ఆదాయం రావాలని మాత్రమే.

శ్రీ టి. సీతారాం: గౌరవసభ్యులకు తమరిద్వారా మనవిచేసుకుంటున్నాను. There are many line Departments. మునిసిపల్ కార్పొరేషన్‌గాని, సెట్విన్‌వారుగాని, అలాగే బ్యాక్‌వర్డ్ క్లాసెస్, అట్లాగే డి.ఎఫ్.ఐ.డి. అన్నీ వచ్చాయి. ఆ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కూర్చోపెట్టి చేస్తారు. కలెక్టర్ మానిటరింగ్ ఆఫీసర్‌గా ఉంటారు. వారిద్వారా జరుగుతుంది. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వారిని ఇక్కడ సమావేశపరుస్తుంది. సమస్య ఏదైతే ఉందో ఆ సమస్యకు అనుగుణంగా స్పందించటం కోసం చర్యలు తీసుకుంటాము.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. వారు నాకు వ్రాతపూర్వకంగా ఇచ్చారు. 1995 ఇంటెరిమ్ రిపోర్ట్‌లో వీరికి నంబర్.1 ప్రయారిటీ ఇవ్వటం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వీరిని బి.సి.లుగా డిక్లేర్ చేశారు. మనం ఎందుకు చేయలేము? ఇది వాస్తవం కాదా? వీరికి హక్కు లేదా? అర్హత లేదా? దీనిపై స్పందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ టి. సీతారాం: రిపోర్ట్ ఆల్‌రెడి వచ్చిందని చెప్పాను. దయచేసి వినాలి. గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా గెజెట్ రిపోర్ట్ ఉందని అన్నారు. పుట్టుస్వామి కమిషన్ రిపోర్ట్‌లో కూడా అది రికమండ్ చేశారని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఆ రిపోర్ట్ ఇంప్లిమెంట్ చేసే టైమ్‌లో తప్పనిసరిగా పరిశీలన చేసి యాక్షన్ తీసుకుంటాము అధ్యక్షా.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: 1995లో ఇంటెరిమ్ రిపోర్ట్ కమిషన్ పంపించటం జరిగింది. దాని తరువాత 9 సంవత్సరాలైనా కమిషన్ పరిస్థితి ఏమైనదో అందరికీ తెలుసు. గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా కూడా డిక్లేర్ చేసింది. యు.పి., మధ్యప్రదేశ్, వెస్ట్‌బెంగాల్, ఒరిస్సాలలో డిక్లేర్ చేశారు. అన్నిచోట్లా ఉంది. కనుక గౌరవ ముఖ్యమంత్రిగారు న్యాయం చేయాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISSI(Charminar): I want to know from any of the minister whether Puttuswamy Commission is still in existence or not. I think its date expired on 31-11-02.

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, పుట్టుస్వామి కమిషన్ రిపోర్ట్ గవర్నమెంట్‌వద్దకు వచ్చింది. వారి రికమండేషన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని ప్రభుత్వం తప్పనిసరిగా ఇంప్లిమెంట్ చేస్తుంది. దానిని పరిశీలిస్తాము. ముందు పరిశీలించాలి, ఆ తరువాతే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం అంటే ఏదిపడితే అది మాట్లాడటానికి కాదు కదా? వారు ఏమి రికమండేషన్స్ చేశారో ఆ రికమండేషన్స్‌పై we have to go indepth. దానిని ఎగ్జామిన్ చేసి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. మేము కాదని చెప్పటంలేదు. స్టడీ చేయటానికి కూడా ఒక కమిటీని వేయవలసిన అవసరం ఉన్నది. What all they have submitted, government is going indepth to study the report. and consideration of the recommendations, సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: నేను పుట్టుస్వామిగారిని కలిసినప్పుడు తన టర్మ్ అయిపోయిందని, రిపోర్ట్ తయారుగా ఉన్నదని, ఎక్స్‌టెన్షన్ ఇస్తే మీటింగ్ జరుపుతానని అన్నారు.

శ్రీ టి. సీతారాం: కమిషన్ టర్మ్ అయిపోయింది, రిపోర్ట్ సబ్‌మిట్ చేశారు. Government will examine the report and will take action.

## జీరో అవర్

శ్రీ జి.ఎస్. రావు(కొవ్వూరు): ఈ మధ్య పశ్చిమగోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల ఆకలిచావులు చాలా ఎక్కువయ్యాయి. బుట్టాయిగూడెం మండలంలో గత 2, 3 నెలలనుండి ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఈమధ్యన నలుగురు గిరిజనులు మోతుకూరు గ్రామంలో ఒకేసారి చనిపోవటం, అది మీడియాలో వచ్చి పేపర్లన్నీ ప్రకటించిన తరువాత జిల్లాకలెక్టర్ అక్కడకు వెళ్లి అన్నీ పరిశీలనచేసిన తరువాత అవి ఆకలిచావులు కాదు, వైద్య లోపంవల్ల ఆ సంఘటన జరిగిందని వారు చెబితే అక్కడి జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ వారందరూ కూడా ఒక బృందంగా పర్యటించి నిజనిర్ధారణ చేసి ఇవి ఆకలిచావులేనని చెప్పారు. ఈ ప్రాంతంలో గత 3, 4 నెలలనుండి పోషకాహారం లేక అనేక సంఘటనలు జరుగుతున్నాయి. అదేవిధంగా ఈ

సంఘటన కూడా జరిగిందని నిజనిర్ధారణ కమిటి చెప్పటం జరిగింది. దాని తరువాత జంగారెడ్డిగూడెం ఆర్.డి.ఓ. అక్కడి పి.హెచ్.సి. డాక్టర్సే దానికి బాధ్యులని ఇద్దరు డాక్టర్లని అరెస్ట్‌చేయటం జరిగింది. అరెస్ట్ల తరువాత జిల్లాలో ఉన్న డాక్టర్లందరూ ఆకలిచావులవల్ల గిరిజనులు చనిపోతే దానిని వైద్య లోపమంటారేమిటని, అక్కడ అవసరమైన పథకాలేవీ అమలుకావటంలేదని, పోషకాహారం లేకపోవటంవల్ల ఈ సంఘటన జరిగిందని, దానిని మార్చి చెప్పటం సరైనది కాదని ఆంధ్రప్రదేశ్ డాక్టర్స్ అసోసియేషన్, వెస్ట్‌గోదావరి యూనిట్‌వారు చెప్పటం జరిగింది.

ఉ.10.10

మన అధికార పక్షానికి మిత్రపక్షంగా వున్న బిజెపి జిల్లా నాయకులు కుమార్‌రాజు గారు కూడా ఈ గిరిజనులు ఆకలిచావులకు గురయ్యారని చెప్పడం జరిగింది. కాబట్టి మృతుల కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఏజన్సీ ప్రాంతంలో వుండే గిరిజనులందరికీ కూడా సరైన పనులు కల్పించాలనే విషయాన్ని ఈసందర్భంగా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. మృతులు నలుగురికి సంబంధించిన కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. అదే విధంగా ఈ ఏజన్సీ ప్రాంతంలో వుండే అన్ని గ్రామాలలో గంజి కేంద్రాలు వెంటనే ప్రారంభించకపోతే అనేక మైన చావులు రాబోయే రోజుల్లో జరుగుతాయి. ఇప్పటికే చాలా కాలం నుంచి ఈవిధంగా ఆకలి చావులు జరుగుతున్నప్పటికీ అది ఈ మధ్యనే ప్రజల దృష్టికి రావడం జరిగింది. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతంలో వుండే ప్రజలలో తీవ్రమైన ఆందోళన గూడుకట్టుకుని వుంది. పూర్తిగా ఒక నియోజకవర్గం అంతా ఏజన్సీ ప్రజలే వున్నారు. అక్కడ ఒక ఐటిడిఏ ఆఫీసరు వున్నారు, కాని పనికి ఆహార పథకాన్ని ఆ ఆఫీసరు అక్కడ అమలు చేయడం లేదు. పనికి ఆహార పథకం క్రింద ఇవ్వవలసిన బియ్యం కూడా వారికి అందడం లేదు. కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి గిరిజనులందరికీ సరైన సహాయాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడాలని మరీమరీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

డా. కె.లక్ష్మణ్(ముషీరాబాద్)ః మేడమ్ స్పీకర్, ఇది మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగార్కి సంబంధించిన విషయం . ఈరోజు హైదరాబాదులో మంచినీటి సమస్య చాలా తీవ్ర రూపం దాల్చుతోంది. మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ త్రాగునీటి సమస్య నగరంలో చాలా జటిలంగా మారుతోంది. ఈ సమస్య చాలా వర్ణనాతీతంగా వుంది. శాసనసభ్యులుగా మేము రోజూ ఉదయం అసెంబ్లీకి వచ్చే ముందు మహిళలు ఇచ్చే ప్రతి పది ఫిర్యాదుల్లో కనీసం తొమ్మిది మంచినీటి సమస్యకే చెందినవిగా వుంటున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ సమ్యను తీవ్రంగా పరిగణించాలి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలో చుక్క నీరు కూడా లేకుండా పోయింది. ఇప్పుడు కేవలం మంజీరా నుంచే కొద్దోగొప్పో మంచినీటి సరఫరా జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు వాటర్‌బోర్డు ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు కాబట్టి ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంలోనే త్రాగునీటి సమస్యను చర్చించి పరిష్కారాన్ని కనుగొనేందుకు నగర శాసనసభ్యులచే వెంటనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. భూగర్భ జలాలు అడుగంటాయి, బోర్‌వెల్స్ 70 శాతం పని చేయడం లేదు. కాబట్టి అదనపు బోర్‌వెల్స్‌గాని, వాటర్ ట్యాంక్స్ గాని , ఎక్కడైతే పవర్ యూజ్ చేస్తున్నారో అక్కడ పవర్ బిల్స్‌కు ఎక్జంప్షన్ ఇవ్వడం తదితర విషయాల గురించి చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రిగారు వెంటనే నగర శాసనసభ్యులచే సమావేశాన్ని ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు ముందుకు రావలసిన అవసరం వుంది. ఈదశలో మంత్రిగారు చర్యలు తీసుకుని నూతన బోర్‌వెల్స్ వేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డిః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని మేము తీవ్రంగానే పరిగణిస్తున్నాం . ఈ సమస్య గురించి రేపు నాలుగో తారీఖున డిస్కస్ చేయబోతున్నాం . వీలైతే ఒక పది రోజుల్లో ఈ విషయమై ఒక మీటింగును పెట్టుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue pertains to the Hon'ble Minister for Home. Right now, recruitment of constables is going on and there are nearly thousand vacancies. There is no Rule of Reservation as far as Muslim minorities is concerned. But I request the Hon'ble Minister for Home to give an express direction to the recruitment personnel to ensure that minimum representation is given to the the minority community in the larger interests of the society. Also to maintain law and order, representation be also given to the minority section. Secondly, under sports quota, there is seven years relaxation and this time, this is not being followed. I request the Hon'ble Minister for Home to look into the matter.

SRI T.DEVENDER GOUD: We will definitely look into the matter.

శ్రీ సున్నం రాజయ్యః  అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వున్నటువంటి గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కావాలని ఆందోళన చేస్తున్న పరిస్థితులున్నాయి. అటవీ ఉత్పత్తులైన చింతపండు, కరక్కాయ, ఉసిరికాయ మొదలైన వాటి కొనుగోలు సీజను ఏజన్సీ ఏరియాలో ప్రారంభం అయింది. ఈ అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయవలసిన జిసిసి కొనుగోలు చేయకుండా చేతులు ఎత్తేసిన పరిస్థితి వుంది. ముఖ్యంగా చింతపండుకు సంబంధించి గత మూడేళ్ల నాడు కిలో ఏడెనిమిది రూపాయలుంటే నేడు కేవలం నాలుగు రూపాయలకు కూడా కొనే పరిస్థితి లేదు. కరక్కాయ పది రూపాయలున్నది ఈరోజు ఒక్క రూపాయి కూడా లేదు, ఇక ఉసిరికి సంబంధించిన ఊసే లేకుండా పోయింది. గిరిజనులను ప్రైవేటు వ్యాపారస్తులు తమకు ఇష్టం వచ్చినట్లుగా ఇబ్బడి ముబ్బడిగా దోపిడీ చేస్తున్నారు. తప్పుడు తూకాలతో, స్ప్రింగ్ కాటాలతో గిరిజనులను మోసం చేస్తున్నారు. గిరిజనుల నుంచి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయవలసిన జిసిసి ఇదంతా చోద్యం చూస్తూ కూర్చుంది. ఈరోజు రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతంలో వుండే గిరిజనులు కరువు బారిన పడి ఆకలితో అలమటిస్తున్న పరిస్థితి వుంది. కాబట్టి వెంటనే స్పందించి గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, నేను చెప్పే విషయం సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగార్కి సంబంధించినది. చిలుకలూరిపేట నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో వున్న దళిత వాడలకు శ్మశాన వాటికల సదుపాయం లేక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇటువంటి గ్రామాలను గుర్తించి ల్యాండ్ అక్విజిషన్ స్కీము క్రింద భూమిని సేకరించి, ఆ భూమిని గ్రామాలలోని దళిత వాడల్లో వుండే ప్రజానీకానికి ఇచ్చి శ్మశాన వాటికల సదుపాయం కల్పించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ల్యాండ్ అక్విజిషన్ చేపట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ మాతంగి నర్సయ్య(మేడారం): అధ్యక్షా , నేను ప్రస్తావించే విషయం పవర్ మినిస్టర్‌గార్కి సంబంధించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ కోసం ఎంతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో, అలాగే రైతులు, పారిశ్రామికవేత్తలు కరెంటు విషయంలో ఆందోళన పడుతున్న సందర్భంలో నేను ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. మా దగ్గర రామగుండంలో సెంట్రల్ గవర్నమెంటు సంస్థ అయిన ఫెర్టిలైజర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాను నష్టాలలో వుందని దాన్ని మూసేయడం జరిగింది. అయితే దాన్ని పవర్ ప్రాజెక్టు క్రింద కన్‌వర్ట్ చేసుకుంటే ఐదు వందల మెగావాట్లు ఈజీగా వచ్చే ఆస్కారం వుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఎఫ్‌సిఐ ను రివైవ్ చేసి కాపాడాలనే ఉద్దేశ్యంతో గతంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు అనేకసార్లు ప్రధాన మంత్రితో మాట్లాడినా అది కార్యరూపం దాల్చలేదు. పవర్ ప్రాజెక్టు క్రింద దీన్ని కన్‌వర్ట్ చేయడం కోసం నిపుణులు ఎగ్జామిన్ చేయించాలని చెబుతున్నారు. ఈ ఎఫ్‌సిఐ కి సంబంధించి కోట్లరూపాయల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిగిలి వుంది. గోదావరిఖని నుంచి దీనికి కోల్ కనెక్షన్, అదే విధంగా వాటర్ కనెక్షన్ కూడా వుంది. కోట్ల రూపాయల విలువ చేసే సంస్థ మూతపడడం వల్ల వెయ్యి, పదిహేను వందల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. దీన్ని పవర్ ప్రాజెక్టు క్రింద కన్‌వర్ట్ చేస్తే అంతమంది ఉద్యోగులను కాపాడిన వాళ్లం అవుతాం, అదే విధంగా ఇప్పటికే అన్ని సమకూర్చబడి వున్నాయి కాబట్టి విద్యుత్పత్తి కూడా తొందరగా అయ్యే అవకాశం వుంది. కావున ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

## అర్జీల సమర్పణ

(శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్, శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి), డాక్టర్ కె. లక్ష్మణ్, శ్రీ పొడెం వీరయ్య(ములుగు), శ్రీ సున్నం రాజయ్య, శ్రీ ఎన్. దివాకర్‌రావు(లక్సెట్టిపేట) గౌరవ సభాపతికి అర్జీలను సమర్పించారు)

మేడమ్ స్పీకర్ : పిటిషన్స్ సమర్పించబడినవి. టీ బ్రేక్ కొరకు సభను 10 నిమిషాలు వాయిదా వేస్తున్నాను.

( సభ ఉ. గం . 10.02 ని. లకుటీ బ్రేక్ కొరకు వాయిదా పడింది)

**సభ తిరిగి ఉ.గం.10.36 ని.లకు సమావేశమైంది**

## 2003-2004 సం . వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

(సాధారణ చర్చ)

MR. DEPUTY SPEAKER: Notices under Rule 304 are postponed. General Discussion on Budget. Sri Asaduddin.

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, from the last two years draft budget is presented and for this year the Chief Minister calls it a draft performance budget. In this year's Budget there seems to be some improvement in the performance of the Finance Minister. Till last budget he used to bombard with department-wise and scheme-wise details of budgetary allocations. But, this time he has done well by confining to micro financial issues that focus on fiscal performance.

He has rightly said in Page 12 of the Budget Speech that there are four major fiscal indicators to judge the health of the State Finance. Then, there are revenue deficit, fiscal deficit, debts and guarantees. One thing that I would like to know from the finance Minister is that during the course of the budget speech he has mentioned that to achieve fiscal corrections the Government requires five to ten years. This contradicts the Hon'ble Chief Minister's claim that two years' period is enough to achieve the desired fiscal achievements. I do not know who is right. The Finance Minister says that the State taxes revenue is going up steeply whereas the Central Government's tax devolution and grants are coming down. He also says that in the last five years the annual growth was the highest in the country. If this is the highest in the country this shows how burden-some this Government has become. Sir, the State's own revenues are bound to go up since user charges are being levied left and right on everything. The Finance Minister complains that the Central taxes have come down. If the Central taxes have come down this might make the Hon'ble BJP Members very happy. If you look at the budgetary document and the annual fiscal framework in the light of what the Finance Minister has said that the Central taxes are coming down you will find that the State is getting Rs. 5,463 crores towards its share in Central taxes, Rs. 5,538 crores towards grant-in-aid from Central Government, Rs. 4,184 crores from Central Government's loans and advances and Rs. 2,364 crores towards Centrally Sponsored Schemes. If you total this it comes to Rs. 17,549 crores, which is approximately 40% of the State's total budget. This excludes loans and advances from the financial institutions of Government of India. If these are also added the budget will come to 60% from the Central Government contribution.

In Page 14 of the Budget Speech under 'Revenue Expenditure' the major components of revenue expenditure on salaries and interest payments you will find that the interest burden is huge due to huge borrowings by this Government. During 1995-96 when the budget was presented by the Hon'ble Chief Minister who was the Finance Minister at that time in the late NTR's Cabinet the interest payments and debts payments were Rs. 1,529 crores. But, by the end of the next financial year it is going to be Rs. 6,923 crores. Is this performing or reforming Government Sir? During 1995 your interest payments were Rs. 1,529 crores and now it has risen to Rs. 6,923 crores. Already, this year we have crossed Rs. 6,000 crores on interest payments. The Finance Minister, himself, admits that many experts have expressed their serious concern over the rapid rise in the overall public debt. If you look at it, the State debt, which was around Rs. 11,671 crores in March 1995 shoot up to Rs. 35,651 crores in 2000-01. In 2001-02 it was Rs. 42,492 crores. It is likely to go up from Rs. 49,817 crores in the current year to Rs. 57,141 crores by the end of 2003-04. If you examine the annual increase the State debt has been alarming. It reached Rs. 5,209 crores in 1999-2000, Rs. 6,123 crores in 2000-01, Rs. 7,246 crores in 2001-02 and Rs. 7,429 crores in 2002-03. Moreover, the State debt is projected to shoot up by Rs. 7,229 crores during 2003-04 to reach Rs. 57,150 crores and the figure for 2004-05 will be Rs. 65,341 crores assuming that this Party will remain in Power or come back to Power in 2004. Rs. 65,341 crores will be the State debt in 2004-05, a cumulative increase in the public debt under the Hon'ble Chief Minister's tenure. In absolute terms the State debt is showed as Rs. 45,470 crores in nine years and none of the earlier Chief Ministers of the State could have such a dubious distinction of indebting the State so much in such a short time. In fact, all of his dozen predecessors together contributed to the State debt only Rs. 11,671 crores over a period of 39 years from 1956 to 1995. Who says that the Chief Executive Officer of the State of Andhra Pradesh is not a man of action? He has unkiny knack of making Andhra Pradesh go the Enron way and I am sure enough while grabbing praise from across the globe. Can any other Chief Minister in India match the borrowing skills of Sri N. Chandrababu Naidu? No. Sir, Sri Chandrababu Naidu is darling of World Bank and the Asian Development Bank because he not only chants the reform mantra more loudly but also he is eager to crawl when he is asked only to bend by them.

The percentage of GSDP in relation to public debt has risen from 25.62% in 2000-01 to 28.31% in 2001-02 and according to the Finance Minister it will further go up to 30.25% in the current year and

in 2003-04 it will be 31.32%. What does it say? This increase of public debt i□›n relation to GSDP says that the Government stands for Government of the borrower, by the borrower and for the borrower. Not only the present generation but also seven successive generations are also being indebted by the present Government. The State is being pushed into a debt trap and economic bondage beyond 2020. I repeat that the State is being pushed into a debt trap beyond 2020. I think that this may be Sri Chandrababu Naidu's real vision of creating Swarna Andhra Pradesh. What is the harm? The question I always ask and the answer will, always, be here from the Finance Minister and the Chief Minister. What is the harm if the State debt reaches sky high? What is the big deal if the fiscal management of the Government gives a hand empowered to the CAG, Planning Commission, RBI and foreign funding agencies? Why should the Opposition Parties raise a hue and cry about the State to be rendered bankrupt when Sri Chandrababu Naidu is doing all in his power to empower the people of Andhra Pradesh? No doubt, the people will become pauper when he endeavours to empower Andhra Pradesh. He has gone to Daos for World Economic Forum. Why should we complain? He should keep quiet and let Andhra Pradesh become Runa Andhra Pradesh or Runa Bhoomi. ఉ. 10.40

ఉ. 10.40

In the course of the Budget Speech the Finance Minister mentioned that by resorting to temporarappointments the Government has brought down the salary bill and that the Government has appointed a consultancy to look into salaries and pensions. Sir, this clearly exposes the hallow claim of the Government of burdening reforms with human face. They are totally hallow and farce. For people who have served for more than 30 years as Government employees you do not want to pay the D.A? Pension is for what? Pension is a token payment of gratitude by the society for service rendered by the employees. I want to tell the Finance Minister that if he admits that corruption has reached such endemic proportions and the officials have earned enough money for seven generations to be happy then he can dispense with pension altogether. No problem. Already, this year establishment cost has been brought down from 49% to 37%. This is being done by stopping all recruitment except in Police, Health and Education Departments. It is nothing but this Government is following a policy of attrition whereby Class III and Class IV vacancies falling vacant due to retirements are being impounded and not filled up at all.

In Page 20 of Budget Speech under 'Budget In Brief' it is stated that the revenue deficit was (-) Rs. 738.79 crores in 1995-96. In 2002-03 it is going to be (-) Rs. 2,000 crores. From Rs. 739 crores in 1995-96 when the Hon'ble Chief Minister took over as the Chief Executive Officer of Andhra Pradesh it has gone up to (-) Rs. 2,481.83 crores.

In his Budget Speech the Hon'ble Finance Minister says that the revenue deficit for 2002-03 would be Rs. 3,166 crores, which is still increasing. Surprisingly, in Page 30 itself, the Finance Minister says that in 2005-06 there will be Rs. 800 crores surplus. How have you arrived at this figure? I do not know how from (-) Rs. 2,481.83 crores in 2002-03 and when in another year it is Rs. 3,166 crores during 2005-06, according to the Finance Minister, there will be a surplus of Rs. 800 crores. Does he has a magic wand or he is going to close down more Government enterprises? How he is going to cut down revenue deficit and how can we are going to have a surplus of Rs. 800 crores?

On public debt you say no, no, nothing and when compared with other States in India, Andhra Pradesh is doing well and that our debt is not that higher. Sir, you are from Telangana. There is a saying in Telangana.

" *mai chota fakhir tho wo bada fakhir* "

What is this? When compared with the debt of other States our debt is less.
ఉ. 10.50

Is that the comparison to be made? "*Mai Chota Fakir tho Unhone Bada Fakir'.*

Sir, about fiscal deficit. It is constantly increasing. On page-1 of Budget in brief, it is shown that it was Rs.-6753 crores in 2001-2002 and next year it is shown as Rs.-7341 crores. In your budget estimates 2003-2004 it is going to be Rs.-7338 crores. Every time whenever figures are given, I know what the Hon'ble Finance Minister says. He will not talk about figures. He will talk in terms of per centage. It is nothing. Just 2% or 3%. But 2% or 3% is running into thousands of crores, not even hundreds of crores. You always talk in terms of per centage. But in absolute terms, it is increasing on the higher side. It reminds me of the famous picture that was released "*Kabhi kush kabhi gam"*. Up and down it is going.

(Interruptions)

Hon'ble Home Minister is enjoying because that is not his problem. His problem is only naxalites. Sir, about government guarantees. This is another way of debt liability. This is an indirect way of subsidising debt increase. If you add up both the State debt and guarantee for this year in the figures tabled that were given in the budget speech, it comes to Rs.72859 crores. Moreover, I have been mentioning for the last three years since Sri Ramakrishnudu has been made the Finance Minister that you are not complying with your own targets fixed for fiscal deficit and you have not complied for fiscal deposit which you have fixed under medium term fiscal framework. You have not complied with the targets fixed by the World Bank as fiscal deficit. Now that you have not complied with the targets fixed by the World Bank, what happened? You have gone in for structure adjustment loan because A.P.E.R.P. you could not comply with those targets. You have to go for structure adjustment loans. Sir, the Central Government has also fixed new guidelines. The State will never come out of the financial crisis which has been created by adopting lopsided and impulsive policies which have been adopted by the Hon'ble Chief Minister, Sri Chandrababu Naidu. I want to know from the Hon'ble Finance Minister through you how can he club the central sponsored schemes with the annual plan for 2003-2004? Mr.Indrasena Reddy is not going to keep quiet. In 2003-2004 in the annual plan outlay you have clubbed the central sponsored schemes. It is a known fact that the central sponsored schemes are non-plan expenditure. By adding up those schemes you have inflated your plan outlay. This is a very clever device adopted, which is wrong. It is a wrong economy also.

Sir, I want to present the plan outlay from 1995-96. In 1995-96 budgeted plan outlay was Rs.3159 crores. What did the Government spend actually? It is Rs.2869 crores. What was the decrease in 1995-96? Rs.290 crores. In 1996-97 the loan outlay was Rs.2289 crores. Only in this year what you say is that you have spent beyond plan outlay. As against Rs.2989 crores you have gone for Rs.3052 crores, i.e., a plus Rs.53 crores. In 1997-98, Rs.3809 was plan outlay. There was a reduction of Rs.205 crores. It came down to Rs.3604 crores. In 1998-99 plan outlay was Rs.4679 crores. You have again plus of Rs.4972 crores as against Rs.4679 crores, i.e., you have +Rs.293. In 1999-2000, Rs.5479 was plan outlay. What you have reduced is Rs.951 crores. As against Rs.5479 crores the figure came down to Rs.4582 crores. In 2000-2001 the plan outlay was Rs.8228 crores. How much was the reduction? It is Rs.1517 crores. As against Rs.8228 crores it came to Rs.-6717 crores only. In 2001-02 the plan outlay was Rs.8991 crores. As against this figure the plan outlay was only Rs.7969 crores, i.e., a minus of Rs.1022 crores. In 2002-03 Rs.10083 plan outlay as against this figure only Rs.8553 crores was the actual. There was a minus of Rs.1530 crores. Why is it happening? Since Sri Ramakrishnudu has been made the Finance Minister, he always spent less. From 1999-2000, 2000-01, 2001-02 and 2002-03. Rs.951 crores decrease in 1999-2000, Rs.1517 crores increase in 2000-2001, Rs.1022 decrease in 2001-02 and Rs.1530 decrease in 2002-03. Now you have a plan outlay of Rs.1070 crores. I do not know what is going to happen when the Finance Minister gives his figures next year.

Sir, another point is that the borrowings are increasing. There is no cut in non-plan expenditure. But the government is doing so in the annual plan outlay. One thing I would like to point out to the Finance Minister is that in the annual plan at page 2 under 2002-03 budgeted provision total came to Rs.10082.75 crores. In the revised estimates it was Rs.8553.19 crores. Now if you look at the Hon'ble

Finance Minister speech on page 26 the revised estimates for 2002-03 for the State plan budget figures are Rs.9998.43 crores, whereas in the annual plan outlay you gave a figure of Rs.8553.19 crores. What is this? Secondly, there is a decrease. Why? Accordingly State plan budget for the year 2003-04 programmed with an outlay of Rs.13175.56 crores whereas in the annual plan on page 2 itself budgeted provision for 2003-04 is Rs.10970.46 crores. This Rs.13000 figure includes the central sponsored plans which is against rules. It is bad economy. You cannot add central sponsored schemes. It is a known fact that the Central sponsored schemes are non-plan expenditure. But you have added this in your annual plan outlay and you have inflated your plan outlay.

Sir, another point is that the Hon'ble Finance Minister in this august House stated that he wants abolition of central sponsored schemes and asked to give the money to State Government. That is a different story. Even in National Development Council also the Hon'ble Chief Minister and the Hon'ble Finance Minister said that. But until and unless the Central Government abolishes the central sponsored schemes and gives money directly to the State Government, you cannot include the scheme in your plan outlay. You have cooked up the figures. I think you are deceiving people over here.

Moreover in United States about 4, 5 months ago there was a collapse of big financial institutions and one of them was Arther Anderson. I want to know from the Hon'ble Finance as to what economics he is practising here. That Arther Anderson was responsible for collapse of many billions of dollars of multi-national companies in America. They were arrested. Arther Anderson was finished in U.S. Many of the top Managing Directors were arrested. They were booked by F.B.I. Why is it that the State Government has appointed Arther Anderson as a consultant? Is he giving them all these ideas? Arther Anderson has completely destroyed U.S. economy for sure. Why have you gone for such dubious kind of people and appointed as State Consultants? Let the Hon'ble Finance Minister clarify this point.

ఉ. 11.00

In the annual fiscal framework on page 4 itself of 2003-04 under capital receipts external aided projects structure adjustment loans, I find it really amazing that this Government is not only borrowing from external agencies to finance development projects but it is also borrowing to meet its own revenue deficits. It is borrowing to meet its own revenue deficit. Nobody has ever done this before. If it is taking loan for development, O.K., it is debatable. But never in the history of Andhra Pradesh they made borrowing to meet their revenue deficit. To corroborate what I am saying, I request you to please look at page 4 of annual fiscal framework. In 2001-02, you have received Rs.818 crores and that is how you have actually managed the finances. In 2001-02 the State Government has received Rs.818 crores. Otherwise in 2001-02 the actual deficit would have been Rs.800 crores to Rs.900 crores. Why have they reduced the plan outlay this year? The trick is that they have reduced Rs.1300 crores in plan outlay for this year. Why? Because the State Government was promised Rs.800 crores from the World Bank under structure adjustment loan which did not materialise. That is why they had to cut their plan outlay to the tune of Rs.1300 crores. In the annual fiscal framework it shows that for the next financial year 2003-04 the Government is going to receive Rs.900 crores. The World Bank has revised their guidelines for structure adjustment loans. The Government has resubmitted their application. What is that application? What are the conditionalities that are attached to new structure adjustment loan of Rs.900 crores which the Government is expecting from World Bank? Let all this be tabled in this august House because we want to know what is going to happen to this State.... Shall I repeat, Sir? You know very well as the borrowers.

SRI Y.RAMAKRISHNUDU: Not as borrowers. As a regular speaker he speaks whatever he spoke earlier.

SRI ASADUDDIN OWAISI: My job is to enlighten the Finance Minister. I can help to educate him. If that is not the case, God can only help him. I cannot do it. Our opposition's job is to enlighten and educate the Government. If they plead ignorance, no problem. It is their problem.

SRI Y.RAMAKRISHNUDU: I have enlightened all the members by presenting my Budget Speech and Budget as well, out of which he speaks all these things.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, నేను non-official resolution మొదలుపెట్టకముందు గుజరాత్‌కు సంబంధించి నేను చేసిన కామెంట్స్‌ను రికార్డుల నుండి తొలగిస్తామని డిప్యూటీ స్పీకర్ గారు చెప్పారు. వారు చెప్పినట్లుగా వాటిని రికార్డుల నుండి తొలగించేటట్లయితే కూడా వారికి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశముందా అని అడుగుతున్నాను. అలాకాకుండా వాటిని రికార్డుల నుండి తొలగించకుండా వెనక్కు తీసుకుంటూ ఏదైనా రూలింగ్ ఇచ్చినట్లయితే వారికి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశమివ్వండి.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, డిప్యూటీ స్పీకర్ గారు రికార్డులలో అనుచితమైన పదాలుంటే వాటిని పరిశీలించి తొలగించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అయితే వాటిని ఇంకా తొలగించలేదు. రాజశేఖర రెడ్డి గారు మాట్లాడినప్పుడు "పనికిమాలిన" "nonsense" అన్న పదాలుదొర్లాయి. వాటిని తొలగించవలసిన అవసరముంది. కాని ఇక్కడ పాయింట్

ఏమిటంటే ఒక మెంబర్ ఇంకొక పార్టీకి చెందిన మెంబర్ యొక్క పొలిటికల్ పార్టీ గురించి రెఫర్ చేసపినప్పుడు సదరు పార్టీ యొక్క లీడర్‌కు మాట్లాడడానికి అవకాశమివ్వాలని రూల్ పొజిషన్ చెబుతున్నది.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ)ః పాయింటా ఫ్ ఆర్డర్ అధ్యక్షా. My Point of Order is that today is Friday which is a non-official resolutions day. This is the day for which all the members more so the Opposition look forward for it. అజెండాలో లేని ముఖ్యమైన ప్రజా సమస్యల గురించి మిగతా సమస్యల గురించి మాట్లాడతారని ప్రజలు ఎదురు చూస్తుంటారు. ఈ రోజునాన్ అఫిషియల్ బిజినెస్ టేకప్ చేయవలసినవి ఆరు వున్నాయి. అందులో మొదటి దాని గురించి మా లీడర్ గారు మాట్లాడారు. దానిపై కనీసం ఇంకొక మెంబర్‌తో మాట్లాడించి మిగతా ఐదింటిని కనీసం వచ్చేవారం టేకప్ చేస్తే బాగుంటుంది. We will finish it within the least possible time. Therefore, I request the Chair to kindly take-up one of the resolutions today.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, సురేష్ రెడ్డి గారు చెప్పినట్లు ఈ రోజు నాన్ –అఫిషియల్ డేనే. అందులో ఎటువంటి అనుమానం ఉండనవసరం లేదు. అది కూడా తీసుకోవలసిన అవసరముంది. అదేవిధంగా Budget debate is also more than anything. బడ్జెట్‌పై డిస్కషన్ వుంది కాబట్టి ఈ రెండింటిని తీసుకుందామని స్పీకర్ గారు నిర్ణయించడం జరిగింది. బహుశా స్పీకర్ గారు రాజశేఖర రెడ్డి గారితో కూడా మాట్లాడివుంటారనుకుంటాను. వారు ఏం నిర్ణయించారంటే ఈ రోజు నాన్–అఫిషయల్ రిజల్యూషన్ రెయిజ్ చేయడానికి అవకాశమిచ్చి డిబేట్ వచ్చే వారం తీసుకుందామన్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, It is not correct. పోయిన సారి ఇదే సమస్య వచ్చినప్పుడు పోయిన వారంలో just move చేసి చర్చకు వచ్చే వారం తీసుకుందామన్నారు. మేము దానికి ఒప్పుకున్నాము. ఈ రోజు దాని గురించి మాతో ఏమీ మాట్లాడలేదు. ఈ ఆరు నాన్–అఫిషియల్ రిజల్యూషన్స్ గురించి we will not take more than five to ten minutes. Just two minutes enough.

CHAIRMAN: I have decided to take-up discussion on the Budget.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ గుజరాత్‌లో అధికారంలో వున్న మా పార్టీ గురించి, ** ★★అనవసరంగా, అసందర్భంగా వారిష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆవిధంగా పదే పదే మాట్లాడడం వారికి అలవాటైంది. ఇంతకుముందు డిప్యూటీ స్పీకర్ గారు అధ్యక్షస్థానంలో వున్నప్పుడు రాజశేఖర రెడ్డి గారు మా పార్టీ గురించి కొన్ని వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడారు. వారు మాట్లాడిన తరువాత మాకు కూడా మాట్లాడడానికి అవకాశమిస్తామన్నారు. వారు మాట్లాడిన విషయాల్లో అనుచిత వ్యాఖ్యలుంటే పరిశీలించి రికార్డుల నుండి తొలగిస్తామన్నారు.వారు మా పార్టీపై కొన్ని వ్యాఖ్యలు చేశారు కాబట్టి మాకు కూడా మాట్లాడడానికి అవకాశమివ్వాలి. వారి పార్టీ గుజరాత్‌లో ఓడిపోయినా అది గుర్తించకుండా, ఆ ఆలోచన లేకుండా పదే పదేరాజకీయాల గురించి మాట్లాడుతున్నారు. కాబట్టి మేము కూడా మాట్లాడవలసి వస్తున్నది. ★★(కాంగ్రెస్ సభ్యుల నుండి అభ్యంతరాలు)

చైర్మన్ః ఇంతకుమునుపు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడింది, ఇప్పుడు ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడింది ఈ రెండింటిని కూడా రికార్డుల నుంచి తీసివేస్తాము.

మ.12.30

## 2003–2004 సం . వార్షిక ఆదాయ వ్యయ పట్టిక సాధారణ చర్చ

** Expunged as ordered by the Chair

(కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి చెప్పాలంటే ముందుగా ఒక విషయం చెప్పాలి. ఏమంటే గతంలో కంటే ఇప్పుడు ఒక కొత్తదనం కనిపిస్తున్నది. అదేమంటే బడ్జెట్ పుస్తకం యొక్క వెడల్పు గతంలో కంటే ఇప్పుడు పెరిగింది. అయితే ఆ పుస్తకంలో పేజీలు తగ్గిపోయాయి. అయినా అప్పులు పెరిగాయి. దీనికి సంబంధించి మంత్రి గారు ఒక గొప్ప మాట చెప్పారు. 2003-04 ముసాయిదా బడ్జెట్ పేరుతో ప్రభుత్వ విధానాన్ని, పనితీరును అనుసంధానం చేసే ఒక వినూత్నమైన ప్రక్రియకుప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. బడ్జెట్ పర్ఫార్మెన్స్‌కు సంబంధించి లింకేజ్ చేయడానికి they are at liberty. దానికి మేము కాదనడం లేదు. కాని ఈ పర్ఫార్మెన్స్ గురించి అటు ప్రజలు కాని, ఇటు ప్రభుత్వం కాని ప్రతి ఒకరూ ప్రశ్నించుకోవలసిన అవసరముంది. పర్ఫార్మెన్స్ అంటే దేని విషయంలో? మన ప్రజా స్వామ్య దేశంలో ఎన్నికైన ఏ ప్రభుత్వమైనా భారత రాజ్యాంగానికి కట్టుబడి వుండవలసిన అవసరముంది. ఈ దేశంలో ఎన్నికైన పెద్దలు భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి మన రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 12 నుండి 31 వరకు వున్న ప్రాథమిక హక్కుల గురించి ఆదేశిక సూత్రాల గురించి, కనీసం వాటి విలువలను, లక్ష్యాలను అచీవ్ చేసుకోవడం కోసం పురోగమించవలసిన అవసరముంది. మన ఆర్థిక శాఖామంత్రి గారికి రాజ్యాంగంలోని ఆర్టికల్స్ గురించి చాలా బాగా తెలుసు. అయినప్పటికీ వారు తమ బడ్జెట్‌లో కాని బడ్జెట్ ప్రసంగంలో కాని ప్రభుత్వం సరఫరాదారుగా నియంత్రణకు సంబంధించిన తన పాత్రను ఉపసంహరించుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం ఒక ఫెసిలిటేటర్‌గా మాత్రమే తన పాత్రను పోషిస్తుందని చెప్పారు. ఈ విషయాలను 1996-97లోనే వరల్డ్ బ్యాంకుతో సంబంధాలు ఏర్పరచుకున్నప్పుడే చెప్పారు. అప్పటి నుండి కేవలం ఒక ఫెసిలిటేటర్ పాత్రను మాత్రమే పోషిస్తూ మార్కెట్ శక్తులకు అన్ని ద్వారాలు తెరిచారు. అప్పటి నుండి సబ్సిడీలు తగ్గించారు. దాని పర్యవసానమే బియ్యంపై సబ్సిడీ ఎత్తివేత. తత్ఫలితంగా బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు చూస్తే ఈ బడ్జెట్ పర్ఫార్మెన్స్ గురించి ప్రభుత్వానికి ఆలోచన ఎందుకురావడం లేదు? మీ GSDP లోనే improvement ఒకసారి చూసినట్లయితే 1986-87 నుండి 11 శాతం వుంది. కాని 90వ దశకంలో ఇది ఏడు శాతానికి పడిపోయింది. ఉద్యోగులకు సంబంధించిన ఖర్చులను తగ్గించాలన్న ఉద్దేశంతో ఉద్యోగుల సంఖ్యను 11 లక్షల నుండి మినిమమ్ రెండు, మూడు లక్షల మందికి తగ్గించాలని, పదవీవిరమణ చేసే వారి శాతాన్ని ప్రతి సంవత్సరం 1.9 శాతానికి తగ్గకుండా వుండేలా చర్యలు తీసుకుంటున్నారు. అందుకోసమే, APSRTC, ALLWYN, Singareni Collieries లాంటి సంస్థలలోని సిబ్బందిని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదీ మీ పర్ఫార్మెన్స్ బడ్జెట్. ఈ విధమైన మీ పర్ఫార్మెన్స్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు మిమ్మల్ని తప్పకుండా అభినందించాలి. ఎందుకంటే మీరు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా చేస్తున్నందుకు. మరి మీరు దేనికి అనుకూలంగా చేస్తున్నారు? ఒకటే ఒకటి. అది వరల్డ్ బ్యాంకుకు అనుకూలంగా చేస్తున్నారు. మరి మీరు రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన విషయాన్ని మరచిపోయారు కదా? ఇది మంచి పద్ధతి కాదు. ఆదేశిక సూత్రాల ప్రకారం, ప్రాథమిక హక్కుల రక్షణ కోసం మీరు పనిచేయడం లేదు కనుకనే ఈనాడు ప్రజలు పడుతున్న బాధలు, ఇబ్బందులు మీ ప్రభుత్వ పని తీరుకు ప్రత్యక్ష తార్కాణం. మనలను ఎన్నుకున్న ప్రజలకు మనం చేసిన పని తీరు ఒకసారి గమనిస్తే అర్థమవుతుంది. గత సంవత్సరం మన ఆస్తులు 25 వేల కోట్ల రూపాయలుండగా అవి ఈ సంవత్సరానికి 20 వేల కోట్లకు తగ్గిపోయాయి. దీనిని బట్టే తెలుస్తుంది మీ పర్ఫార్మెన్స్ బాగా పెరిగిపోయిందని. మీరు ముసాయిదా బడ్జెట్‌ను ప్రజల సలహాలు, సూచనల పేరుతో బజార్లో పెట్టారు. బడ్జెట్ అంటే ప్రభుత్వ ఆదాయాలు, వ్యయాలకు సంబంధించి మనకు ఏ రకంగా రాబోయే ఆదాయ అంచనాలున్నాయి, ఆ ఆదాయంతో ఎటువంటి వ్యయాలు చేయాలన్న వివరాలను తెలిపే రహస్య డాక్యుమెంటు. రాబోయేఆదాయంగురించి రహస్యమేముంది, మనకు యూజర్ చార్జీల పేరుతో నిత్య కళ్యాణం పచ్చతోరణమే కదా, దానికి రహస్యం కావాలా? అని దానిని బహిరంగ చర్చకు పెట్టిన పెద్దలు మీరు. విచిత్రమేమంటే ముసాయిదా పేరుతో ఈ బడ్జెట్‌ను బయట పెడితే ఆ తరువాత ఇది Bureau of Economics&Statistics దగ్గరికి వెళ్లి ఎన్నో రోజులు కూడా కాలేదు కేవలం రెండు మూడు రోజులు పట్టింది మాకు చేరడానికి. ఎకనామిక్ సర్వేలో ఏమైనా చిదంబర రహస్యముందా? దీనిని ఎందుకు బయటపెట్టకూడదు? దీన్ని కూడా బయటపెట్టివుంటే మీకు ఇంకా మంచి సూచనలు,

సలహాలు వచ్చివుండేవి కాదా? కాని దీన్ని బయటపెట్టడానికి మాత్రం సిద్ధంగా లేరు. పోనీఇప్పుడున్న పరిస్థితుల్లో మీరు రాజ్యాంగ విధానాలకు అనుకూలంగానో లేక వ్యతిరేకంగానో దీన్ని బయట పెట్టి సలహాలు, సూచనలు అడిగారు. మీకు ఎన్ని సూచనలు వచ్చాయి? వాటిలో ఏయే సూచనలు స్వీకరించారు? ఆ సూచనలపై మీరు ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? వాటికి సంబంధించి మీ బడ్జెట్ ప్రసంగంలో చెప్పలేదే? ముసాయిదా బడ్జెట్‌పై చర్చ పేరుతో జిల్లా కలెక్టర్ల నుండి సెక్రటేరియట్‌లోని సెక్రటరీల వరకు మీరు చేసిన హడావిడి తప్ప దాని యొక్క ఫలితమేమిటి? సబ్‌కా సున్‌నా, ఆప్‌కా కర్నా అన్నట్లు ఎవరేం చెప్పినా వినాలి మనం చేసేది మాత్రం చేయాలి అన్న విధంగా వుంది. ఇక సుపరిపాలన అంటున్నారు. ఈ సుపరిపాలన అంటే మీకే తెలుసు. సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ లాంటివి అతి వేగంగా అమలుపరుస్తున్న పెద్దలు మీరు. కేంద్రానికి సలహాలిస్తున్న పెద్దలు కూడా మీరే. రోజు రోజుకూ వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోతున్నది. దీని కోసం మనమే M.V.RAO అధ్యక్షతన ఒక కమిటీని వేసి రెకమెండేషన్స్ ఇవ్వమన్నాము. ఆ కమిటీ రెకమెండేషన్స్ కూడా ఇచ్చినప్పటికీ వాటిపై ఇంతవరకు ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది? అదేవిధంగా రైతులే కలిసి Justice P.A.Chowdary అధ్యక్షతన ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ చేసిన సూచనల మేరకు బాగా కరువుకు గురయ్యే మహబూబ్ నగర్, అనంతపూర్ జిల్లాలలో చనిపోతున్న రైతుల చావుల గురించే కాకుండా గుంటూరు, క్రిష్ణా లాంటి సర్కార్ జిల్లాలలో కిడ్నీలను అమ్ముకుంటున్న రైతుల గురించి ప్రస్తావించిన సమస్యలను తెలిసి కూడా ప్రభుత్వం తెలియనట్లుంది. ఈ నాడు రైతులకు మద్ధతు ధర లేదు. మద్ధతు ధర కల్పించే విషయంలో మార్కెట్‌పై ప్రభుత్వ అజమాయిషీ పూర్తిగా కొరవడింది. కనుకనే మొన్నటి వరకు మూడు వేల రూపాయలు టన్ను ధర పలికిన బొప్పాయి నేడు మూడు వందల రూపాయలకు పడిపోయింది. ఇక టమోటాను కొనే దిక్కు లేకుండా పోయింది.

మ.12.40

ఆలోచించలేదు. ఆవిధంగా ఆలోచించకపోవడం వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకపోయింది. ఈ సంక్షోభం ఆర్థిక మంత్రిగారికి కనీసం ఏమాత్రం అగుపడడం లేదు. తమకు ఏమీ తెలియనట్లుగా 'కరువు జన్మభూమి' అంటూ తిరుగుతున్నారు. అసలు కరువు జన్మభూమి ఎందుకండీ? రోగ నిర్ధారణ కాకపోతే మీరు ఎన్ని పరీక్షలు చేసినా గొప్పవాళ్లే . పోయిన 18 వ జన్మభూమిలో అన్ని రకాల పరీక్షలు చేశారు, అన్ని గ్రామాలు తిరిగారు. మంత్రులు తిరిగారు, ముఖ్యమంత్రిగారైతే హెలికాప్టర్ మీద తిరిగారు. అయినా మీకేమీ అర్థం కాలేదా? అంత మంచిగా నిర్ధారణ చేసే శక్తి మీకుందని అనుకోవాలా? లేకపోతే ఎన్నికలు వస్తున్నాయి, ఓట్లు డిస్టర్బ్ అవుతాయనే ఉద్దేశ్యంతో ఇక్కడ అసెంబ్లీ జరుగుతుండగానే కరువు జన్మభూమి పేరుతో అక్కడికి పంపడమా? అధ్యక్షా, గజేంద్ర మోక్షం గురించి మీకందరికీ తెలుసు . సిరికిన్ చెప్పడు శంఖు చక్రం మొదలైన వాటిని తీసుకు వెళ్లకుండా అలాగే వెళ్లాడని పోతన పద్యం వ్రాస్తే అదేమయ్యా వెర్రివాడివి, రక్షించడానికి ఉత్త చేతులతో ఎట్లా వెళ్లాడని శ్రీనాధుడు ప్రశ్నిస్తాడు భక్త పోతనను . పాపం, ఆయనన్నా కనీసం ఏదో ఒక మంచి మైండుతో దాన్ని కాపాడడానికి వెళ్లాడు గాని, వీళ్ల దగ్గర ఏమీ లేదు. వట్టి చేతులతో తిరుగుతున్నారు. ఒక్క పైసా కూడా లేదు. ఈ విషయం గురించి మాట్లాడకపోవడం బాధాకరం కాదా?

అధ్యక్షా, అసలు ఫుడ్ ఫర్ వర్క్ ఎవరికోసం పెట్టారు. దీని ఉద్దేశ్యం ఏమిటి? పని లేని లేబర్‌కు పని కల్పించాలన్నదే దీని ఉద్దేశ్యం . ఇన్ని పని దినాలు వారికి పని కల్పించామని చాలా గొప్పగా చెప్పుకున్నారు. అసలు వాస్తవంగా వ్యవసాయ కూలీలకు పని దినాలు దొరకలేదు. దాన్ని చూడవలసిన అవసరం వుంది. కాని చూడలేదు. అందుకే చెబుతుంటారు సాయినాథ్ అనే రచయిత – కరువు, తుఫానులు వస్తే కొంతమంది పెద్దలకు, అల్లరి చేసే పెద్దలకు, గమ్మున కూర్చునే పెద్దలకు లాభం వుంటుందని. అల్లరి చేయడం కాదు, వాస్తవ పరిస్థితులను ఆలోచించవలసిన అవసరం వుంది. బడ్జెటు పుస్తకం లో పేజీ–2, పేరా–3లో చాలా గొప్పగా చెప్పారు ఆర్థిక మంత్రిగారు. అదేమంటే, గడిచిన రెండేళ్ల నుంచి రాష్ట్రం తీవ్ర అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొంటున్న దృష్ట్యా సేద్యపునీటి పారుదల, వ్యవసాయం రంగాలకు కేటాయింపులు పెంచుతూ కొన్ని కీలకమైన విధాన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఏమి కీలక నిర్ణయాలు? మీరిచ్చిన టేబుల్–2లోనే వుంది, నేను కొత్తగా చెప్పడం లేదు.

అందులో వున్న దాని ప్రకారమే వాస్తవంగా వ్యవసాయం, దానికి అనుబంధంగా వున్న సర్వీసెస్‌ను ఒకసారి చూస్తే వాటికి ప్రయారిటీ పూర్తిగా తగ్గిపోయిందని మీ లెక్కలే చెబుతున్నాయి. ప్రత్యేకంగా ఇరిగేషన్‌కు దాదాపు రూ. 250 కోట్లు తక్కువ ఖర్చు పెట్టినట్లు మీ లెక్కలే చెబుతున్నాయి. ఖర్చుపెట్టలేకపోయారని గ్రామీణాభివృద్ధికి రూ. 28కోట్లు తగ్గించారు. సోదరులు ఇప్పుడే చెప్పారు, ఎస్.టి, ఎస్.సి., బి.సి., మైనారిటీస్‌కు రూ. 53కోట్లు తగ్గించినట్లు ఆయన చెప్పారు. గణనీయమైన ఆర్థికాభివృద్ధి వచ్చిందని అంటున్నారు, మరి ఈ తగ్గుదల ఎందుకు వచ్చింది? అంటే మాటలు పెంచడం, చేతలు తగ్గించడమా?

అధ్యక్షా, మంత్రిగారికి ఈ స్క్రిప్ట్ ఎక్కడి నుంచి వస్తుందో మాకైతే తెలియదు గాని సూక్ష్మ సాగు, బిందు సాగు అని అంటున్నారు. ఆయన చదువుతుంటే నాకు వెంటనే స్ట్రైక్ కాలేదు కాని తర్వాత అర్థం చేసుకున్నాను. బిందు సేద్యం అంటే రైతుకు తెలుస్తుందా? సూక్ష్మ సేద్యం అంటే దాన్ని మైక్రోస్కోపు క్రింద పెట్టి చూడాలా? అంత గొప్పగా వుందా వ్యవసాయం? బిందు సేద్యం అన్నారు బాగానే వుంది, మనం కుప్పంలో కూడా దీన్ని అమలు చేస్తున్నాం . 6.25 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తామని, అందుకు వంద కోట్ల రూపాయలు ఇస్తామన్నారు. అంటే ఎకరాకు రూ. 1600 లు వస్తుంది. ఇంత చిన్న మొత్తంతో డ్రిగ్ ఇరిగేషన్ సాధ్యమేనా? హార్టికల్చర్ వాళ్లైనా ఎకరాకు ఏడెనిమిది వేలు ఇస్తున్నారు. మన కుప్పంలో ఎకరాకు రూ. 25వేల కంటె ఎక్కువగానే అయింది. రూ. 1600 లతో ఎన్ని ఎకరాలలో ఈ డ్రిప్ ఇరిగేషన్ చేస్తారు? ఇది మాట్లాడే డ్రిప్పా? మీరు చేస్తున్న దాంట్లో ఎన్నో రకాలుగా తేడా వుంది, మీ బడ్జెటులో ఈ రకమైన అవాస్తవాలున్న పరిస్థితి వుంది. ఈ పరిస్థితిని ఆలోచించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి ఎకనామిక్ సర్వే రిపోర్టులో పేజీ నెం . 161లో చాలా వివరంగా చెప్పబడి వుంది. ఇరిగేషన్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మాటిమాటికి చెబుతుంటారు ఇరిగేషన్‌కు సంబంధించి చాలా చేశామని. ఈ పది సంవత్సరాల కాలంలో మీరు పూర్తి చేసిన ప్రాజక్టులెన్ని? ఆ వివరాలు చెప్పండి. 1989-90 లో 18.89 లక్షల హెక్టార్లున్న సేద్యపుభూమి 2001-2002 వచ్చేసరికి అది 15.63 లక్షల హెక్టార్లకు వచ్చింది. అంటే సుమారుగా మూడు లక్షల హెక్టార్లు తగ్గింది. అంటే మన చేతి మాత్ర వైకుంఠ యాత్ర . మన చేసిన పనుల వల్ల అంతగా తగ్గిపోయింది ఇరిగేషన్. పది లక్షల ఎకరాలలో ఇరిగేషన్ పెరిగిందని అంటున్నారు, అది ఎక్కడ పెరిగిందో తెలియదు. ఇరిగేషన్ తగ్గిందనే విషయం మీరు ఇచ్చిన బుక్స్‌లోనే వుంది, మేము రాసింది కాదు. నీరు-మీరు, ఇంకుడు గుంటలు, వాటర్‌షెడ్స్ అంటారు, ఇవన్నీ శాశ్వత పరిష్కారాలా? ప్రాజెక్టులు కట్టమంటున్నాం . ఇప్పటివరకు ఎన్ని కట్టారో చెప్పండి. అప్పు మాత్రం బ్రహ్మాండంగా చెప్పుకోలేనంతగా చేశారు.

మనం ఒక సారి ప్రభుత్వం నుంచి సప్లై చేసిన బడ్జెట్ బ్రీఫ్‌ను చూస్తే, 1992-93లో మనకు వచ్చిన ఆదాయం రూ. 7066 .36 లక్షలు కాగా, 2002-2003 కు వచ్చేసరికి అది రూ. 2410678.72 లక్షలు అయింది. అంటే దాదాపు మూడింతలు పెరిగింది. అదే సేద్యానికి సంబంధించి చూస్తే మూడు లక్షల ఎకరాల సాగు భూమి తగ్గిపోయింది. ఆదాయం పెరిగినా వ్యవసాయానికి ప్రధానమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టలేకపోయారు. గతంలో మీరు వచ్చే నాటికి రాష్ట్రానికి సంబంధించి రూ. 15వేల కోట్ల అప్పుంటే, మీరు వచ్చిన తర్వాత అది రూ. 57వేల కోట్లు అయింది. రాష్ట్రాభివృద్ధి కోసం మీరు ఏవిధమైన శాశ్వత చర్యలు తీసుకున్నారో చెప్పండి. ఆరోజు ఇదే శాసనభలో కామ్రేడ్ సుందరయ్యగారు చెప్పారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని మొత్తం రాష్ట్రానికి ఒక పంటకైనా గ్యారంటీగా నీళ్లు ఇవ్వమని ఆయన చెప్పారు కదా! ఎవ్వరు చెప్పినా మీకు పడదు, ప్రపంచబ్యాంకు చెబితేనే మీకు పడుతుంది. వాటర్‌షెడ్స్, నీరు-మీరు, ఇంకుడు గుంతులు తప్ప మరొకటి పడదు. ఈరాష్ట్రాన్ని కరువు నుంచి రక్షించాలంటే శాశ్వతమైన చర్యలు తీసుకోవాలి. ఆవిధంగా తీసుకోకపోవడం వల్లే ఈరోజు ఈ పరిస్థితి ఏర్పడింది, అసమానతలు తలెత్తినాయి. కర్ణాటక ఒక వైపునుంచి within no time, ఆలమట్టి నిర్మాణం చేశారు, మనం అయ్యయ్యో అయిపోతోందని అంటుండగానే పూర్తి చేశారు. తుంగభద్ర, కావేరీలకు సంబంధించిన నీటిని మొత్తాన్ని వినియోగించుకున్నారు. మీరు ఆరకంగా చేస్తామంటే ఎవరు వద్దన్నారు? ఈ సంవత్సరం ఫలానా ప్రాజెక్టును పూర్తి చేస్తామంటే ఏ రాజకీయ పక్షం

వద్దన్నది? అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక విషయాన్ని మనవి చేయదలుచుకున్నాను. తిరుపతిలో క్షవరం చేస్తుంటారు. నేనైతే ఎప్పుడు చేయించుకోలేదు గాని, పెద్దలు ఎక్కువ మంది భక్తులున్నారు, వారికే తెలియాలి. అందరినీ వరుసగా కూర్చోబెట్టి వాళ్లకింత, వాళ్లకింత ముందు గుండు గీస్తుంటడు , ఎందుకంటే వాడు ఎక్కడ లేచి ఇంకొకరి దగ్గరికి పోతాడేమోనని. ఆవిధంగా మీరు కూడా అక్కడింత, ఇక్కడింత ఖర్చు చేస్తే ఎన్ని రోజుల్లో ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తారు? ఈరోజు వ్యవసాయానికి సంబంధించి ప్రాజెక్టులు కట్టడంలో మీరు విఫలమయ్యారు.

(అధికార పక్షానికి చెందిన శ్రీమతి కె. పుష్పలీల నుంచి అంతరాయం )

దళితులు, దళితులు రాసుకుంటే రాలేది బూడిదే. కొంచెం ఆలోచించి మాట్లాడాలమ్మా . గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. ఈ సంవత్సరం కూడా అదే విధంగా వృధాగా గోదావరి నీళ్లు సముద్రంలో కలిసిపోయాయి. బంగారమైనా దొరుకుతుందేమోగాని నీళ్లు దొరకవని ఈ ప్రభుత్వం అంటోంది. ప్రకృతి వైపరీత్యాల మూలంగా ఈ గోదావరి జలాలు వృధా కావడం లేదు, కేవలం ప్రభుత్వ వైఫల్యం మూలంగానే ఈవిధంగా జరుగుతోంది. దీనికి కారణం ప్రభుత్వ వైఫల్యం ఎందుకు కాదో చెప్పండి. ప్రభుత్వపరంగా వైఫల్యం వుంది, భవిష్యత్తులో ఈవిధంగా జరగద ని బడ్జెటులో చెప్పవలసిన అవసరం వుంది కదా! కాని ఆవిధంగా చెప్పలేదు.

అధ్యక్షా, వెల్స్ ద్వారా చేసే ఇరిగేషన్‌కు సంబంధించి ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఒకసారి సాగును పరిశీలిస్తే, కాలువల ద్వారా 15.63 లక్షల ఎకరాలు, వెల్స్ ద్వారా 19.28 లక్షల ఎకరాలు వుంది. అంటే సుమారు మూడు లక్షల ఎకరాలకు పైగా కెనాల్ ఇరిగేషన్ కంటె వెల్ ఇరిగేషన్ ఎక్కువగా వుంది. రైతుకు మీరు ఇస్తున్న రాయితీలు, సౌకర్యాలు ఏమీ లేవు. గతంలో ఎన్.టి. రామారావు గారి కాలంలో మహానుభావుడు ఆయన హెచ్‌పి కి రూ. 25 లు పెట్టారు. ఇక్కడున్న పెద్దలు, అధికారంలో వున్న పెద్దలంతా ఆయన కాలంలో వున్న వారే. ఇప్పుడు మీరు హెచ్‌పి కి రూ. 250 లు చేశారు. పాపం ఇపుడు ఆయన ఆత్మ క్షోభిస్తుంటుంది మీరు చేసిన దానివల్ల . ఇక త్రీ హెచ్‌పి అసలు లెక్కలోనే లేదు, దాన్ని ప్రక్కన వేశారు. అన్నీ ఫైవ్ హెచ్‌పి కి చెందిన బిల్లులే వస్తున్నాయి. రైతును ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎంతసేపూ వెల్స్ క్రింద ఇరిగేషన్ తగ్గించాలని, కరెంటు వాడకాన్ని తగ్గించాలని అంటున్నారు. తాత్కాల్ స్కీము అంటున్నారు, దీని గురించి పోయిన బడ్జెటులోనే చెప్పాం, ఇప్పుడు అది మెడకు పడింది. ఉదాహరణకు ఇప్పుడు నల్గొండ జిల్లాలో ఆరు వేల పై చిలుకు మోటార్లకు విద్యుత్ కనెక్షన్స్ తీసుకున్నారు.

మ. 12.50

ఎప్పటినుంచో ఉన్నవాటిని స్టార్టర్లు మీటర్లు ఉపయోగిస్తూ ఉంటే డబ్బు కట్టారు. అధక్షా, రైతులపై నెలకు వెయ్యి రూపాయలు బిల్లు వేస్తున్నారు. సంవత్సరానికి పన్నెండు వేలు బిల్లు వేస్తున్నారు. అలా బిల్లు కడుతుంటే రైతు వ్యవసాయన్ని ముందుకు ఏ విధంగా తీసుకువస్తాడని అడుగుతున్నాను. ఇదేనా మీరు వారికి చేసే సహాయం. నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడుతున్నారు. మంత్రి గా రేమో దేవాదులను కూడా తెచ్చి ఇస్తున్నామంటున్నారు. ముఖ్య మంత్రిగారు ఏకంగా దట్టమైన అడవులలోకి వెళ్లి అక్కడ శంకుస్థాపన చేశారు. లోకల్‌బాడీ ఎన్నికలు, జిల్లాపరిషత్ ఎన్నికలు వస్తున్నాయని రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. బాగానే వుంది. మనము పోయినసారి అడిగాము ఎంతవరకూ వచ్చిందని. ఎక్కడ వుందంటే కాగితం మీదనే వుందన్నారు. ఇంతవరకూ పని కాలేదు. ఇక గోదావరి నీళ్లకు సంబంధించింది, శ్రీరాంసాగర్ రెండవ దశ తుంగతుర్తి దగ్గర ప్రగతి నగర్ దగ్గర ముఖ్యమంత్రి గారు స్వయానా రాయి వేసి పెద్ద బండ పెట్టారు. ఆ బండ పెట్టి రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. కాని చేయలేదు. ఈ విషయంలో మీరు ఆలోచించే పని లేదా? గోదావరి పొంగి పోతున్న విషయం అనుకున్నాము కదా, కాని దీని గురించి అసలు పట్టించుకోవడం లేదు. ఇకపోతే గ్రామీణాభివృద్ధికి సంబంధించి నేను అడుగుతున్నదేమిటంటే వ్యవసాయానికి

పెట్టుబడి పెడితేనైనా గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. గ్రామాల అభివృద్ధికి పెట్టుబడి ఏ రకంగా పెడుతున్నారంటే 1980 దశకంలో ఆరు శాతం సగటు పెట్టుబడి పెడితే వ్యవసాయం మీద నూటికి డెబ్బది మంది ఆధారపడుతున్నారు. కాని ఇప్పుడు తొంభైకి వచ్చేసరికి 1.5 శాతానికి పడిపోయింది. ఈ రకంగా పెడుతున్నారు. ఇలా చేస్తే వ్యవసాయం ఏ రకంగా ముందుకు వెళుతుంది? ఆర్థికమంత్రి గారు ఘనంగా అన్ని మీడియాలలో చెప్పారు, మొన్న సభలో కూడా చెప్పారు వ్యవసాయానికి ఎవరూ ఎక్కలేనంతగా పెద్ద పీట వేశామన్నారు. అది నిజమా అని అడుగుతున్నాను. ఎందుకంటే 1980 వార్షికాభివృద్ధి లెక్క చూస్తే 3.4 శాతం వున్నది. తొంభై దశకానికి 2.5 కి పడిపోయింది. ఈ విషయాన్ని మనము ఆలోచించవలసిన అవసరం వుందని చెబుతున్నాను. ఆదాయ వనరులు గ్రామసీమలో పెరగవలసిన అవసరం వుంది. మీరు చేస్తున్నటువంటి అప్పు వల్ల మీరు ఇస్తున్నటువంటి బడ్జెట్ వల్ల రోజురోజుకూ సన్నగిల్లడం జరుగుతుంది. ఇకపోతే గ్రామీణాభివృద్ధి లో వెలుగును తీసుకు వచ్చామని చెబుతున్నారు. ఈ వెలుగు నిజంగా ఎన్నికలలో గెలవడానికో లేక పోతే గ్రామానికో అర్థం కావడం లేదు? పూర్తి చర్చ లేదు. అన్ని పక్షాలను కూర్చోబెట్టి వస్తున్నటువంటి ఈ డబ్బును, ఏ రకంగా ఖర్చు పెడుతున్నాము అనే ఆలోచన లేదు? అసలు ప్రజాప్రతినిధులు మీ లెక్కలలో ఉన్నారా? లేరా? అని అడుగుతున్నాను. ప్రపంచ బ్యాంకు, గెలుపు ఇవి రెండే మీ లెక్కలో ఉన్నాయా? గ్రామీణాభివృద్ధి కోసం ఇది ఆలోచన చేయాలా వద్దా ఆ మాట బడ్జెట్‌లో ఎక్కడైనా ప్రస్తావన వచ్చిందా? రాలేదు కదా. మొన్న అద్వాని గారు మాట్లాడుతూ, ఏ రాష్ట్రంలో కూడా వడ్డీ మొత్తం రాయితీ ఇవ్వమని అడగలేదన్నారు. ఆఖరికి ప్రధానమంత్రి గారు పార్లమెంటులో వడ్డీ మొత్తం రాయితీ ఇస్తున్నామని ప్రకటించారు. అది నేను విన్నాను. కాని జరిగింది ఏమిటి? ఇరవై శాతం మాఫీ చేస్తున్నామన్నారు. మా కోపరేటీవ్ వాళ్లను లెక్కలు అడిగితేసంవత్సరానికి నూటికి పన్నెండు రూపాయలు వడ్డీ అన్నారు. పన్నెండు రూపాయలలో పోయినసారి మనము రిబేట్ ఇస్తే నూటికి 12లో 5 పోయి ఏడు కట్టవలసి వస్తుంది. ఈసారి ఇరవై శాతం అంటే రెండు రూపాయల నలభై పైసలు అవుతున్నాయి. కరవు వస్తే మీరు చాలా గొప్పగా ఆదుకుంటున్నారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకిస్తున్నారు. కనీసం ఈ విషయంలో ముఖ్య మంత్రి గారు స్పందించరా. రెండు, మూడు కోట్లు వస్తాయి కదా. ప్రధాన మంత్రి, ఉపప్రధాన మంత్రి సాక్షాత్తు ఇక్కడికి వచ్చి చెప్పారు. ఇది ఏమైంది, ఎందుకు అనే ఆలోచన లేకుండా పోయింది. ఆసలు ఆ వైపు పోవడం లేదు. ఎటువైపు నుంచి చూసినా డ్వాక్రాలు కూడా కనపడ లేదు. ఇకపోతే గ్రామసీమలలో 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు వలస పోతున్నారు. మన రాష్ట్రం వదిలి మూటాముళ్లు సర్దుకొని ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారు. బయటి రాష్ట్రంలో కూడా పని దొరకక వాళ్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికోసం మీరు చేసింది ఏమిటని అడుగుతున్నాను. వారికి రేషను కార్డులన్నా కనీసం కూపనలన్నా ఇవ్వాలని చెప్పి అన్నారు. దానికోసం అనధికార తీర్మానం కూడా పెట్టామన్నారు. బ్రహ్మాండంగా చర్చ చేశమని ప్రభుత్వం సమధానం ఇచ్చింది. కాని మీరు ఏమి చేయలేదు. కనీసం చిత్తశుద్ధి అయినా వుందా అని అడుగుతున్నాను. పేదవారిని ఆదుకోవడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? నేనంటే విమర్శగా తీసుకోవద్దు, ఇది వాస్తవమే కదా. ఇకపోతే విద్యార్థుల ఫీజుల విషయానికి వస్తే, SC, ST, BC విద్యార్థులను ఏ విధంగా ఆదుకుంటున్నారు? ఏమైన చర్యలు ఉన్నాయా? ఈ విషయం గురించి అడుగుతుంటే knowledge is society, దానంతట అదే అవుతుంది అంటున్నారు. మీరు మాత్రం కాలి మీద కాలు వేసుకొని కూర్చున్నారు. ఇలా కూర్చుంటే ఏ విధంగా అవుతుంది? ఇకపోతే మన ఆర్థిక మంత్రి గారు ఒక విషయం చెప్పారు. బీసీలను అందరినీ ఆదుకుంటున్నామన్నారు. నల్గొండ జిల్లాలో ఒక వెనుకబడ్డ వర్గంలోనుంచి వచ్చి నటువంటి శాసనసభ్యునిగా నేను కూడా విద్యార్థుల స్కాలర్‌షిప్స్ కమిటీలో ఒక సభ్యుడనే. మీ పరిస్థితి చాలా అధ్వానంగా వుంది. నేను ఇలా మాట్లాడినందుకు మొన్న బీసీ వెల్ఫేర్ మినిస్టరు గారు ఎగిరి పడ్డారు. ఒక కోటి పద్నాలుగా లక్షలు మూడు నెలల క్రింద అక్కడికి పోయాయి ఇప్ప టివరకూ ఏ రకమైన ఆథరైజేషన్‌పోలేదు. మంత్రిత్వ శాఖ ఇంకా ఒక కోటి ఎనభై మూడు లక్షల అర్హులైన విద్యార్థులకు కరవు అల్లాడిపోతున్నందుకు ఇవ్వాలన్నారు. మరి మీరు ఇస్తారో, ఇవ్వరో తెలియదు? వారిని చదువు మానేసుకొని వేరే రాష్ట్రాలకు పొమ్మంటారా. ఈ రకమైన పరిస్థితి వుంది. నిర్బందంగా వసూలు చేసే కార్యక్రములు , మాటలతో కోటలు దాటిస్తున్నారు. SC, ST,BC మైనారిటీలకు సంబంధించి నాన్ ప్లాన్ క్రింద 2002-2003 సంవత్సరానికి 1,349 కోట్లు కేటాయించారు. ఇచ్చింది అంతైతే 1,286/- కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇంకా 54 కోట్లు మిగిలి వున్నాయి. ఏడున్నర కోట్ల జనాభాలో సుమారుగా డెబ్బది శాతం . ఇచ్చింది నిజమా, ఖర్చు పెట్టనిది నిజమా అందరికి తెలుసు. పురోహితుడు పూజ ముందు కూర్చొని ధూపం,

దీపం, నైవేద్యం సమర్పయామి అని అంటాడు, కాని అక్కడ ధూపం, దీపం, నైవేద్యం ఏమి వుండవు, మన పరిస్థితి కూడా అలాగే వుంది. మనందరికి తెలుసు బిసీలు మెజారిటీ కమ్యూనిటీ అని. మొన్న అధికార పార్టీ శాసనసభ్యుడు 89లో ఎన్నికల కోసం ఆపద మొక్కులు మొక్కారు. గొర్రెలు మేపేవారికి 86 కోట్లు ఇస్తామన్నారు. తీరా చూస్తే ఆరు కోట్లు విడుదల చేశారు. మిగిలిన ఎనభై ఇవ్వలేదు. ఇంత దగా అయితే ఎలాగని అడుగుతున్నాను. Is not the cheating. ఈ విషయాన్ని కనీసం ఏ బడ్జెటులో అయినా మాట్లాడారా? అసలు ఇవ్వమని చెప్పండి బాధ లేదు. చేనేత కార్మికుల పరిస్థితి అయితే వర్ణనాతీతం.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నోముల నరసింహయ్య గారు చాలా wrong గా interpret చేస్తున్నారు. సొసైటీలు పెట్టించింది, వాళ్లకు డబ్బులు ఇస్తామన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. కాని ఏమి చేయలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం వాళ్లకు కొన్ని లోన్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను.

మ.1.00

కనీసం ఇచ్చిన జి.ఓ.ను అమలుచేసారా? ఇటీవల కూడా తుమ్మలను కొట్టనివ్వకపోతే నేను కలక్టరుగారికి చెప్పాను, జిఓలు ఉన్నాయి, వాటిని అమలుచేయండి అని వెంబడిపడితే సర్క్యులర్ ఇచ్చారు. మీరు ఎందుకు చేయరు? యూ ఆర్ ఇన్ పవర్. ఆ పవర్ ఎట్లా వచ్చిందని అంటే యూ ఆర్ కస్టోడియన్ టు ది పబ్లిక్. అది ఆలోచించండి.

మంత్రివర్యులు ఉమా మాధవరెడ్డిగారు ఇక్కడ ఉన్నారో లేదో కాని వారి నియోజకవర్గంలో అనేక మంది నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఉంది. అక్కడ నేత కార్మికులనుంచి 13 1/2కోట్ల రూపాయల విలువైన బట్టకొని వారికి ఇంకా 4 1/2కోట్లు గత 6 నెలలనుంచి ఇవ్వలేదు. మీరు నేత కార్మికులకు చాలా చేసామని చెప్పారు. ఇది ఎంత బాధాకరం? ప్రభుత్వం కనీసం ఇలాంటి విషయాలు చెప్పడానికి సిగ్గుపడదా? నాలుగున్నర కోట్ల రూపాయలు మీరు చెల్లించకపోగా రెండున్నర కోట్ల రూపాయల విలువైన బట్టను ఎక్కడికక్కడ ముక్కలు చేసిన తరువాత మావాళ్లు క్వాలిటీ బాగా లేదన్నారు అని అధికారులు ఆ బట్టను వాపస్ పంపితే ఇప్పటికీ ట్రాన్స్‌పోర్ట్‌లో మూలుగుతున్న పరిస్థితి ఉంది. నేత కార్మికులకు మీరు చేస్తున్న గొప్పతనం ఇది. ఈనాడు రాష్ట్ర వ్యాపితంగా ఇదే పరిస్థితి, కరీంనగర్ జిల్లాలోగాని, మిగిలిన అన్ని జిల్లాలలో కూడా అదే విధమైన పరిస్థితి ఉంది. వారికి కనీసం ఇవ్వవలసిన రాయితీలు ఇవ్వడంలేదు. పవర్ లూమ్స్‌కు కరెంట్ సబ్సిడీ రాకపోతే బందే అని రేచల్ ఛటర్జీగారు అంటున్నారు. వారు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో మీరు ఆలోచించారా? ఇకపోతే ఇప్పుడున్న పరిస్థితులలో గీత కార్మికుల పరిస్థితి అధ్వాన్నమైన పరిస్థితి. ఈనాడు మంత్రిగారు బాగా వెంబడి పడతారు, కాని వారు చేయడం లేదు. ఈ పరిస్థితిని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇకపోతే ఎస్.సి. లకు సంబంధించి జస్టిస్ పున్నయ్యగారు పెద్ద మనిషి అయినాసరే చాలా కష్టపడి పెద్ద పుస్తకం నిండా రెకమండేషన్స్ ఇచ్చారు. అయితే ప్రభుత్వం వాటిని ఏమైనా చిత్తశుద్ధితో అమలుచేసిందా? దీని గురించి మీరు బడ్జెట్‌లో ఏమైనా మాట్లాడారా? అవన్నీ కావాలి . రాజ్యాంగానికి లోబడి వున్నాం కదా మనం, ఇందులో ఇవేమీ లేవు. వీటిని ఏం చేసారు? మనం ఎక్కడ విఫలమయ్యాం? మీరు సక్సెస్ అయినవి కొన్నే, నవంబర్ 1 న పెట్టారు కాబట్టి ఒకరకంగా మీరు సక్సెస్ అయ్యారు. మీరు చేస్తున్న పనిలో సక్సెస్ కాలేదు, కాని ఎత్తుగడలలో సక్సెస్ అవుతున్నారు. పోతే గిరిజనులకు సంబంధించి అధ్వాన్నమైన పరిస్థితి. గిరిజనులకు సంబంధించి చైతన్యం అన్నారు, చైతన్యం లేదు, ఏదీ ఇచ్చింది లేదు. ఈరోజు పరిస్థితి చూస్తే మరీ బాధాకరమైన పరిస్థితి, సిగ్గుతో తల వంచుకొనే సంఘటనలు జరుగుతున్నాయి. ఫైన్ ఆర్ట్స్ కోసమని నూడ్‌గా ఒక గిరిజన అమ్మాయి కూర్చుంటోంది. గంటకు రూ. 20 ఇస్తున్నారని 20 సంవత్సరాలుగా ఈ విధంగా చేస్తోంటే ఇది సబబేనని ఉమెన్ కమిషన్ చైర్మన్‌గారు కూడా చెపుతున్న దుస్థితి. ఇదీ పరిస్థితి.

ఇక ఈనాడు మళ్లీ ఆదరణ అంటున్నారు. ఆదరణ కావాలని ఎవరూ అడగడంలేదు. వారు ఆర్థిక సహాయం అడుగుతున్నారు. ఈ వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందజేస్తారో లేదో చెప్పండి. వారిని ఆదుకొంటామన్నారు. ఏవిధంగా ఆదుకొంటారో చెప్పండి. మేము ఈరకంగా ఆదుకొంటామని చెప్పండి. మేము అభివృద్ధిలో అత్యంత వేగంగా పెరిగిపోతున్నాం అంటే కొన్ని అయితే వినడానికే ఇబ్బందిగా ఉంటున్నాయి. అటువైపు వారు చాలా గొప్పగా ఉందనిచెపుతున్నారు కాబట్టే నేను ఇవన్నీ చెప్పవలసి వస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితులు మీకు బాగా తెలుసు. సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (CESS) ఇక్కడ ఒక మీటింగ్ కండక్ట్ చేసింది. ఆర్థిక మంత్రిగారు ఆ ప్రొసీడింగ్స్‌ను తెప్పించుకొనడానికి అన్ని రకాల యంత్రాంగం ఉంది కాబట్టి ఆ ప్రొసీడింగ్స్‌ను తెప్పించుకొని చూడండి. నేను అన్న మాటలు కావు. మీరు ఏది చేసినా నాటకీయంగా చేయగలరు. అందులో కొంత మంది మేధావులు ఇది దక్షిణాది బీహార్ అవుతోందని చెప్పారు. ఆ ప్రొసీడింగ్స్‌ను తెప్పించుకోండి, అన్ని పత్రికలలోనూ వచ్చింది. గతంలో రంగరాజన్‌గారు గవర్నర్‌గా ఉన్నప్పుడు వారు చెప్పింది ఏమిటంటే ఐ.టి. లో కొంత ముందు ఉన్నాం తప్ప, డ్వాక్రాలో కొన్ని పనులు చేసాం తప్ప మిగిలిన దానిలో లేవని చెప్పారు. నేను అనేది కాదు, ఇది అన్ని పత్రికలలోనూ వచ్చింది వారి ప్రసంగంలో చెప్పిన విషయం . వారు చెప్పినదాని గురించి అయినా మీరు ఆలోచించండి. ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ డిక్రీజ్ అవుతున్నది, క్రిందికి పోతున్నది తప్ప పైకి రావడంలేదు. మీరు దీని గురించి ఆలోచించడంలేదు, డ్వాక్రానే సర్వస్వం అంటున్నారు. డ్వాక్రా గ్రూపుల పథకాన్ని పి.వి. నరసింహారావుగారు ప్రవేశపెట్టిన తరువాత , వారి వెంట పడిన తరువాత మహిళలలో కొంత ఆలోచన వచ్చి పొదుపు చేసుకొన్నారు. అయితే ఇప్పుడు కరవు వచ్చింది కాబట్టి పొదుపు లేదు, వారు దేశాలు పట్టుకొని పోయారు. అసలు నాలుగున్నర లక్షల గ్రూపులు ఉంటే రెండున్నర లక్షలకే ఇచ్చారు. కాని మంత్రిగారేమో 86 వేల గ్రూపులే మిగిలిపోయాయని అంటున్నారు. ఇది తప్ప వేరే లేదు. డ్వాక్రా గ్రూపులనేవి & it is an income; but that is only secondary aspect. డ్వాక్రా గ్రూపుల వారు 1400 కోట్ల రూపాయలు కూడబెట్టారు, మాకు ప్రాజెక్టుల కొరకు అప్పులు ఇస్తారు, రేపటినుంచి ప్రపంచ బ్యాంకు దగ్గరకు పోవలసిన అవసరం లేదు అంటే అసలు వారి దగ్గర పైసా లేదు. ఎప్పటికప్పుడు వారు బ్యాంకులనుంచి డబ్బు తీసివేసుకొంటున్నారు. ఈ పరిస్థితిని గురించి మీరు ఆలోచించండి. నేను ఒక్కటే చెపుతున్నాను, సెస్ (CESS) అనేది ఇండిపెండెంట్ బాడీ. ఈనాడు సెస్ చెప్పిన మాట ఏమిటంటే మీరు స్థానిక సంస్థలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకపోవడంవల్ల ఈ రకమైన దుష్ఫలితాలు వస్తున్నాయని చెప్పిన విషయాన్ని మీరు గమనించవలసిన అవసరం ఉంది. పోతే తలసరి ఆదాయంగురించి కూడా దీనిలో ఆర్థిక మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. తలసరి ఆదాయ ం గురించి నేను ఒక్కటే చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వంవైపు నుంచి మాకు ఇచ్చిన పుస్తకంలో చూడండి, ఎకనమిక్ సర్వే పేజ్ 138 లో చూస్తే జాతీయ తలసరి ఆదాయంతో పోల్చినప్పుడు మనం వెనకబడి ఉన్నాం . అన్ని రాష్ట్రాలకంటే ముందుగానే సంస్కరణలు అమలుచేయడం మొదలుపెట్టామని మీరు ఒప్పుకొన్నారు. మీరు తలసరి ఆదాయం గురించి చెప్పిన లెక్క చూస్తుంటే పాపం మంత్రిగారు మైక్‌లో చెప్పలేకపోయినా ఖచ్చితంగా దీనిగురించి భయపడవలసిన అవసరం ఉంది. ఎందుకంటే వ్యవసాయానికి సంబంధించి మనకు వస్తున్న ఇన్‌కం 30 పర్సెంట్, ఇక మరో రంగంనుంచి 24 పర్సెంట్ వస్తే మిగతాది 46 పర్సెంట్. నేను ఒక్కటే అడుగుతున్నాను, ఈ సంస్కరణలు అమలుచేసిన తరువాత 90 శాతం ప్రజలు అల్లాడిపోతున్నారు, 10 పర్సెంట్ మాత్రం సుఖంగా ఉన్నారు. ఈ విషయాన్ని మనందరం ఒప్పుకోవలసిన అవసరం ఉంది. అందువల్ల నేను ఒక విషయం చెప్పదలచుకొన్నాను. మీరు సామాన్య వ్యవసాయ కార్మికులు, ఇక్కడ వున్న పెద్దలు రెడ్డి ల్యాబ్స్, రామలింగరాజు మొదలైన వారి ఆస్థులన్నింటినీ ఒక దగ్గరవేసి భాగారం చేసి మీ ఆదాయం ఇంత వచ్చిందని చెపుతే అది ఎంతవరకు కరెక్ట్? ఒక పెద్దమనిషి అప్పు తీసుకొంటాను అంటే ప్రక్క ఊరునుంచి ఒకాయన వస్తే పొలం చూపించడానికి పోయి అగో అక్కడి దాకా నా పొలం అన్నాడట, తీరా ఎవరూ ఇవ్వకపోతే ఓ, అక్కడ ఉన్న ఒక్క ఎకరం నాది అన్నాడట. అట్లా ఉంది ఇది. మీకు ఉన్న శక్తి అది. మీరు చేస్తున్నది ఎంత? తలసరి ఆదాయం పెరుగుతున్నది ఎంత అని నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు చెపుతున్నారు, ఆర్థిక మంత్రిగారు ఇవన్నీ క్యాలిక్యులేట్ చేసి చెప్పాలి కాబట్టి , వారి బాధ్యత కాబట్టి మనకు చెప్పారు, నేను కాదనడం లేదు. కాని మన ముఖ్యమంత్రిగారు అంటున్నారు, ఇప్పటినుంచి ఉత్పాదక రంగాలకే ఖర్చు పెడతాము, అనుత్పాదక రంగాలకు పోము అంటున్నారు -- ఎన్నికలు వస్తున్నాయి గనక. మేము ఈ సభలో

మొత్తుకొంటున్నాం, ఉత్పాదక రంగాలు నాశనం అయిపోతున్నాయని చెప్పాం, రోడ్స్ వేస్తే సరిపోతుందని కాదు, ఫ్లైఓవర్స్ కడితే సరిపోతుంది అని కాదు, ప్రాజెక్ట్స్ కట్టమంటే వినలేదు కదా? ఈరోజు అంతా అయిపోయిన తరువాత, చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్నట్టు ఉంది. చేతులు కాలితే బొగ్గలు ఎక్కుతాయి. ఇప్పు.డు ఉన్న పరిస్థితి గురించి ఆలోచించమని చెపుతున్నాను. ఇంతకుముందు మిత్రులు ఓవైసీగారు చెప్పారు.

మ.1.10

రెవిన్యూకు సంబంధించి 17.67 వుందని తెలియచేశారు . ఆర్థిక మంత్రిగారు కేంద్రానికి సంబంధించి 12.16 శాతమే అన్నారు . వారు కూడా యూజర్ ఛార్జీలు పెడితే అంతకంటె ఎక్కువ ఆల్ ఇండియాలో పెరుగుతుంది . ఇప్పుడు వున్న పరిస్థితుల్లో కేంద్రం ఆ రకమైన యూజర్ ఛార్జెస్ పెట్టలేదు . ఇళ్లు కాలిపోతే, ఫైర్ స్టేషన్‌కు వెళితే అక్కడ కూడా యూజర్ ఛార్జెస్ వేస్తున్నారు . దానికి కూడా పెడతారండి? పోలీసు స్టేషన్‌లో కంప్లయింటు చేస్తే కూడా, బోర్ వెల్స్‌కు కూడా యూజర్ ఛా ర్జెస్ అంటె .... మీ కాన్షియస్ ఒప్పుకుంటుందా చెప్పండి? ఎంతో బాధాకరంగా వుంది . ఈ జీవోను రద్దు చేయాలి . ఇప్పుడున్న పరిస్థితిలో ప్రజలు చెల్లించగలరా? ఆర్థిక మంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను . దయచేసి, యూజర్ ఛార్జెస్‌కు ఏ రకమైన అట్మాస్ఫియర్ లేదు . దానికి ఆడిట్ లేదు . దుర్వినియోగం జరగడానికి అనేకరకాలుగా స్కోపు వుంది . హాస్పిటల్స్‌లో చూస్తున్నాము . ఆడిటర్ ఎవరూ లేరు . ఎవరు చేస్తున్నారు ఆడిట్? గ్రామ పంచాయతీలు ఆడిట్ లేక మూసుకున్నాము . ఏమి కంట్రోలు లేకుండా, ఎవరికి వారు దొరికినంత దోచుకోవడం జరుగుతున్నది . ఆరకమైన పద్ధతి వుంది . మనది సోషలిస్టు తరహా రాజ్యాంగం . నేను ఆర్థిక మంత్రిగారికి చెప్పలేను – ఎందుకంటె, ఆయన పెద్దాయన, ఆయనకు బాగా తెలుసు , న్యాయ శాస్త్రం గురించి తెలుసు . 1976లో రాజ్యాంగాన్ని సవరించడం జరిగింది . ఆ విషయాన్ని ఆలోచించాలి . అక్కడ ఒప్పుకుని అమెరికా వైపు పోతే ఎట్లా? 57 వేల కోట్లు అప్పు వుంది . విద్యుత్ సంస్కరణలు తెచ్చారు . ఆదాయంలో జీఎస్‌డిపి గురించి క్లియర్‌గా లేదు . అది ఏదో దీంట్లో పెడితే ఎట్లా? 73 వేల కోట్లు అప్పు అవుతుంది . 1 లక్షా, 50 వేలు కోట్లు అవుతుంది . ఇందులో అప్పుకు ప్రొవిజన్ లేదు . ఈ విషయం ప్రస్తావించలేదు . పరిశ్రమలను మూసివేస్తున్నారు . 124 పరిశ్రమలుంటె, 19 మూసివేశారు అన్నారు . పేపరు మీద అమ్మేశామంటున్నారు . ఎక్కువ వస్తుంది అన్నా వినేవారు లేరు . చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీలో చెప్పారు . ఎక్కువ ఇస్తామన్నా ఇవ్వలేదు . ఎవరికి కట్టబెడుతున్నారు . ఈ మూత ఎందుకు పెడుతున్నారు? ప్రజల కోసం పెడుతున్నారా ఈ మూత? నిన్న చెప్పాను . పరిశ్రమల మంత్రిగారు 1 లక్షా 30 వేలు కోట్లు పెట్టుబడి వస్తుందని 2001–2002 వరకు మూడు లక్షల కోట్లు తేవాలని అంచనా వేస్తే కేవలం 3,700 కోట్లు మాత్రమే వచ్చింది . అంతకంటె వచ్చే పరిస్థితి లేదు . ఇకపోతే, ఈ 10 సంవత్సరాలలో 150 పరిశ్రమలు పెడతామని ముందుకు వస్తారనే పద్ధతిలో చెప్పారు . ఎన్నో ప్రపోజల్స్ చేసినా, 81 మంది ఉపసంహరించుకుని వెళ్లిపోయారు . ఎన్నో ఇబ్బందులున్నాయి . మీరు రామారావుగారిని పేరు వాడాలంటె, ఒక విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి . మీరు చేయాల్సింది, వున్న పరిశ్రమలను చీప్‌గా అమ్మడానికి గాని, ప్రైవేటు పరం చేయడానికి కాదు . కొత్తగూడెంలో వున్న మిల్లును అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు . ఎట్టి పరిస్థితిలోనూ అమ్మడానికి వీలు లేదు . లాభాల బాటలో తెచ్చారు . రికార్డ్సు ఉన్నాయి . చరిత్ర వుంది . మీరు ఎన్.టి . రామారావు గారి వారసులమని ఎలా చెప్పుకుంటారు? ఓట్ల కోసం చెప్పేవారము కాదు . ప్రత్యేకించి, మొత్తం ప్రజలు యాక్సెప్టెడు ప్రొగ్రాము అంటున్నారు . ఆర్థిక మంత్రిగారు వరల్డు బ్యాంకు చేత యాక్సెప్టెడు ప్రొగ్రాము ఇది . ప్రతీది వారి కంట్రోలు . ఈ రకమైన ప్రజల పార్టిసిపేషన్ వుందని చెప్పడానికి జరుగుతున్న ఒక కుతంత్రం–– వాస్తవంగా జన్మభూమి మీద అల్లాడుతున్నారు . అవినీతి గురించి చెప్పడానికి తక్కువ లేదు . ఎక్కడ చూసినా సరే పెద్దల అవినీతి రోజురోజుకు పెరిగి, మహావృక్షం అవుతున్నది . కంట్రోలు లేక పరుగుతున్నది . కంట్రోలు చేయడానికి ఏనాడు అయినా చర్యలు చూపించారా? ఆర్థిక మంత్రిగారు చెప్పారా? ముఖ్యమంత్రిగారు గంటల తరబడి ఉపన్యాసం ఇస్తారు అవినీతి మీద . రు . 45 వేలు ఇస్తే 1 రోజులో ఒక లెక్చరరు ట్రాన్సుఫర్ ఆర్డరు ఇంటికి వస్తుంది అంటె అవినీతి లేని సర్కారు మీది . మీ సర్కారు అంత గొప్పగా వుంది . కొన్ని

విషయాలు గమనించాలి . ఈ అవినీతికి సంబంధించి బాధాకరంగా వుంది .176 ప్రభుత్వ కాలేజీలను పెంచారు . కాదు అనడం లేదు . ప్రైవేటు రంగానికి సంబంధించి 193 వుంటె, 1111 అయ్యాయి . ఎన్నో రెట్లు పెరిగాయి . చదువు కొనేటటువంటి పరిస్థితిలో మీరు ఒకరు . మనం అందరికి విద్య అన్నాం – రాజ్యాంగంలో చెప్పాము . అది విస్మరించాము . అందరికి వైద్యం విస్మరించారు . ఎకనమిక్ సర్వే ప్రకారం 1991లో 26 వ స్థానంలో వున్నాము . అక్షర సంక్రాంతి, ఇవన్ని చేపినప్పటికీ 26వ స్థానంలో వున్నాము . ఎక్కడ పెరిగింది . కేవలం బీహారు, యు.పి . కంటె కొంచెం ముందు వున్నాము . మన పరిస్థితి ఆలోచించాలి . వైద్యానికి సంబంధించి చెప్పనక్కర లేదు . మంత్రిగారు దీంట్లో చెప్పిన ప్రకారంగా అన్నిరకాలుగా ఇస్తున్నామన అన్నారు . ఎక్కడ అయినాసరె, వైద్య సౌకర్యాలు తక్కువ లేవంటున్నారు . మా గ్రామంలో చూపుతాం? మీ దగ్గర పంటలు అనేకం . మా దగ్గర అంతా ఎండి వుంది . ఇంట్లో ఎండి, ఇంటి ముందర ఎండి, మొత్తం బాజరులో ఎండి, పట్టుకుని నడుస్తున్నారు . ఆ ఎండి ఆ వైద్యం మీరు ఇస్తున్నది .మోకాళ్లమీద వచ్చిన సంఘటన చూడండి . మందులు లేక రోగ గ్రస్తులుగా చనిపోయిన పరిస్థితి వుంది . ఇది మీకు అర్థమే కాదు . దీని గురించి మాట్లాడనే మాట్లాడరు . డాక్టర్సు లేరు . వెళ్లిపోయారు . కార్డియాలజిస్టు ఒకరే వున్నారు . రు . 500 కోట్లతో కట్టారు . అయిపోయింది . ఏది ఏమైనా సరె, లోపాలు సరి చేసుకోవడంలో తగిన విధంగా వ్యవహరించడం లేదు . మీరు ఇస్తున్న బడ్జెటు ఎలొకేషన్ తగిన విధంగా ఉపయోగంలోకి రావడం లేదు . దుర్వినియోగం అవుతున్నది . దుర్వినియోగంలో ప్రభుత్వానికి పెద్ద బాధ్యత వుంది . అందుకే ఈరకమైన పరిస్థతి వుంది . శాంతిభద్రతలు చూస్తే, ఆర్థికపరమైన నేరాలు అదుపుచేసే పరిస్థితి లేదు . చార్మినార్ బ్యాంకు జప్తు టివిలో చూశాము . అఫెండర్సు అందరిని అరెస్టుచేశామంటున్నారు . బ్యాంకులు ఇంకా 20–25 ఇదే పరిస్థితి వచ్చే అవకాశం వుంది . ఎవరి తప్పుల వల్ల జరుగుతున్నాయి . సమర్థత లేనే లేదా? ఈవిషయానికి సంబంధించి బడ్జెట్‌లో ఒక్క మాట ఎక్కడైనా వచ్చిందా? మైత్రి సంఘాలు పెట్టారు . వాటి పేరుతో పైరవీకారులు సంపాయించుకుంటున్నారు . ఆ గిరిజనులకు ఇచ్చే పరిస్థితి లేదు . దళితులకు సంబంధించి ఇవ్వడానికి వీలు లేది . జైల్లు వున్నాయి – జైలు ఉద్దేశ్యం ఏమిటంటె, మానసిక పరివర్తన రావడానికి ఇవి వున్నాయి – తప్ప వేరేది కాదు . వారు ఏ రకంగా ఒక నేర ప్రవృత్తి నుంచి బయటకు రావడానికి దోహదపడాలి . జైలుకు పోయినవారు ఒక కరడు కట్టిన నేరస్తుడుగా , సంఘువిద్రోహశక్తిగా తయారు అవుతున్నాడు . ఇది మీ బాధ్యత కాదా? ప్రభుత్వం బాధ్యత ఏమీ లేదా? ఇది ఆలోచించాలని అంటున్నాను . మహిళలకు సంబంధించిన అత్యాచారాలు చెప్పడానికి వీలు లేదు . రోజురోజుకు పెరుగుతున్నాయి . ఏ రకంగా ఆపగలుగుతున్నాము . ఆ మాట ఎక్కడా లేదు . దీని విషయంలో కూడా ఆలోచించాలి . వరకట్న చావులు పెరుగుతున్నాయి . దాని గురించి ఆలోచన లేదు . ఏమి చేస్తే ఈసామాజిక రుగ్మతల నుంచి బయటపడతాము అనే ఆలోచన చేయాలి . అన్నిటిని వదిలిపెట్టి, గ్రోత్ వచ్చింది, జిఎస్‌డిపి పెరిగింది .

మ. 1.20

ఈ సంక్షేమ రాజ్యం పేరుతో రాజ్యాంగం మీద ఉన్నటువంటి గౌరవంతో ప్రమాణం చేసి వచ్చిన వారమే కదా? ఈ విషయాలు పట్టవా? ఆలోచించాలి. ఇంతకు ముందే చెప్పాను. ఎ.పి. మహిళా కమిషన్‌కి చేసినటువంటి గొప్పదనం గురించి. న్యాయ స్థానాలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగినవి. వాటి గురించి కామెంట్ చేసే అవసరం లేదు. ఫెయిర్ కామెంట్ కోసం we are always entitled as a legislator. 610 జి.వొ కు సంబంధించి, గిర్‌గ్లానీ కమిషన్ వద్ద ఏ రిపోర్ట్ లేదంటే, కమిటీకి అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు, దీనికి సంబంధం లేదంటే, నేను అన్నాను. హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ఖజానికి అతీతం కాదు. అతీతమైన ఆర్గాన్ కాదు. One of the important organs of the State. It is not above the State. ఏం జరిగిందనేది సూచించడం తప్పు ఎట్లా అవుతుంది? We are giving our advise in fair manner. Is it wrong? ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉంది. దానిని బేస్ చేసుకునే 610 జి.వొ తయారయింది. ఏ న్యాయస్థానం కూడా not above the President of India. దీని విషయం ఆలోచించాలి. దీని విషయంలో ప్రభుత్వం ఏం చొరవ తీసుకుంది? హౌస్ క మిటీ రిపోర్ట్ తెచ్చుకోలేని పరిస్థితి ఉంది. ఈ విషయంలో ఎన్ని చెప్పినా అరణ్య రోదనగానే మిగులుతుంది. ప్రభుత్వ పరిస్థితి ఇట్లా ఉంటే , సుప్రీం కోర్టు న్యాయమూర్తి అంటారు. న్యాయస్థానాలలో కూడా అవినీతి

కొంత పెరుగుతోందంటారు. ఇవన్నీ ఆలోచించాలి. ఇదే సమయం. బడ్జెట్ చర్చలో ఉన్నాము. మరీ బాధాకరమైన విషయం ఏమంటే డిసెంబర్ నెలలో న్యూడ్‌గా ఉన్న గిరిజన మహిళ విషయంలో ఆమె ఆ విధంగా చేసుకోవడం సబబు అని చెప్పింది. ఐటజ్టీ ఇట్వ్టా ్చట్టజీఛిజ్ఞ్చా 21 ౌజ్ట్చజ్ఛ్ ఐఛీజ్చ్ఝ ఇౌ్టట్జ్టీఙజ్ో? చాలా క్లియర్‌గా ఉంది. డిగ్నిటీకి వ్యతిరేకంగా ఏదీ ఉండరాదు. అది పూర్తిగా డిగ్నిటీకి, ప్రవర్తనకు సంబంధించిన అంశము. రు. 20 కోసం ఒక గంట న్యూడ్‌గా ఉంది. ఫైనాన్స్ వారు 20 సంవత్సరాల నుంచీ ఉద్యోగం ఇస్తామని అంటూ, తిప్పితే, ఆ గిరిజన మహిళకు ఇంత అవమానకరం పరిస్థితి వచ్చిందంటే చట్ట సభలలో ఉన్న వారం ఆలోచించే అవసరం ఉంది. ఇన్ని రకాలుగా సాంఘిక పరంగా ఉన్న చెడులు చూడాలి. ఈ సాంఘిక పరమైన చెడును ఆలోచించాలి మనం. అప్పుడే చట్ట సభకు గౌరవం, ప్రతిష్ట ఉంటాయి. ఆటు వైపు నుంచి రాకుండా, మనం ఏది చెప్పినా అంత బాగా ఉండదని నాకున్న అభిప్రాయం. ఇప్పుడు గల పరిస్థితులలో కొందరు పెద్దలు చెప్పారు. హరిబాబు గారు బాగా చెప్పారు. ఎప్పుడూ మేమట వ్రేలాడుతూ ఉంటామట గోతికాడ నక్కలాగా. ఎప్పుడు ఊడిపోతామో అని చూసేది వారు. పదవుల కోసం ప్రాకులాడే వారం కాదు. ప్రధాన మంత్రి పదవి వస్తేనే అక్కర లేదని చెప్పి త్యాగం చేసిన వారం. మేము విధానాల కోసం ఉన్నాము. సీట్ల కోసం కాదు. చంద్రబాబు నాయుడుగారు రామారావుగారి ఆశయాలతో వస్తే ఇట్లా చెయ్యరు. ప్రపంచ బ్యాంకు ఆశయాల సాధనకు వచ్చారు. వంద శాతం మేము వ్యతిరేకం అని చట్ట సభలో ఇక్కడి నుండి సస్పెండ్ అయిన వారం. రికార్డులున్నాయి. రికార్డులను మరచిపోవద్దు. గొప్పగా ఉండదు. ఏదేమయినా ఒక విషయం గమనించాలి. మా మిత్రులు ప్రతి దానికీ అలజడి చేస్తున్నారు. ఇది సెక్యులర్ రాజ్యం.కాంగ్రెస్ వీరి కంటే ఎక్కువ కాలం అధికారంలోఉంది, తప్పులు చేసింది, అవినీతి , అక్రమాలకు పాల్పడింది. వారు అన్ని సంవత్సరాలలో చెయ్యనిది, వీరు మూడు సంవత్సరాలలో రెట్టింపు దారుణాలు చేస్తున్నారనే మాట మరిచిపోతే ఎట్లా? ఆర్థిక శాస్త్రవేత్తలు ఎన్ని పెట్రోలు బంకులు ఇచ్చారనేది తేల్చి చెప్పారు.

శ్రీ కె. విజయరామారావు: ఒక చిన్న విషయం. వారు మా పార్టీతో 1999 వరకూ ఉన్నారు. ఈ రిఫార్మ్స్ అప్పుడు జరిగినవే, అప్పుడు పనికివచ్చినవి ఇప్పుడు పనికి రావా?

శ్రీ నోముల నర్సింహయ్య: వాణిజ్య శాఖ మంత్రిగారి వైపు నేను అసలు పోలేదు. దానికి సంబంధించి కూడా ఈ బడ్జెట్‌లో ఇంత వస్తాయన్నారు కానీ వివరాలు చెప్పలేదు. వారికి గతంలోహో శాఖకు సంబంధించి అనుభవం ఉంది. నేను డిఫెన్స్ లాయర్‌ను. కొద్దో, గొప్పో నాకు అనుభవం ఉంది. వాణిజ్య పన్నుల శాఖకు చాలా దారుణం. వేల కోట్ల రూపాయలు పోతున్నాయి. మా మీద భారం వెయ్యవద్దు. మనసా, వాచా, కర్మణా చేతలెత్తి అడుగుతున్నాను. ఏం కావాలి మీకు? ఏ రకంగా రాబడుతున్నారు? పేదలు కరెంటు ఛార్జిలు కట్టకపోతే స్టార్టర్లు తీసుకుపోతారే. వేల కోట్ల రూపాయల బకాయిలున్న వారి జోలికి పోరే.

శ్రీ కె. విజయరామారావు: వారు చెప్పిన విషయం పొలిటికల్ అన్న దానికి చెప్పాను. రామారావుగారి పాలసీలు నిలబెట్టరు, ప్రపంచ బ్యాంకు అంటూ మాట్లాడడం జరిగింది. ఈ సంస్కరణలన్నీ వారు ఆ రోజున మాతో ఉన్నప్పుడు చేసినవే. అప్పుడు పనికొచ్చినవి, ఇప్పుడు పనికి రావడం లేదా? ఆ మాట అడిగిన పాపానికి దాని విషయం చెప్పకుండా, వాణిజ్య పన్నుల శాఖలో బకాయిలు పేరుకుపోతున్నాయి, చాలా డబ్బు పోతోందని అన్నారు. వారన్న దానికి నేను చెబుతాను. ఒకటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. మన రాష్ట్రంలో మిగతా రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా అత్యధిక పర్సంటేజి పెరుగుదలలో, ఆదాయంలో, కలెక్షన్‌లో, కంప్లయెన్స్‌లో , వెస్ట్ బెంగాల్‌తో కలిపి ముందున్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: వారు చెప్పింది నిజమే. మేమున్నప్పుడు చేసినవే. దానికే ఇక్కడ సస్పెండ్ అయి, గెంటివెయ్యబడ్డవారం. ఆ విషయం వారికీ తెలుసు. నేను అప్పుడు శాసన సభ్యుడిని కాను. వారు కూడా లేరు. నేను స్పష్టంగా చూశాను. 1971 నుంచీ నేను సి.పి.ఐ (ఎం)లో ఉన్నాను. అందుకే మీ విధానాలు తప్పు అంటున్నాను. రాజకీయాలలో ఉన్న వారం. మండల ప్రెసిడెంట్‌గా 1985 నుంచీ ఉన్నాను, శాసన సభ్యుడిగా వచ్చే వరకూ. నేను కోరేది, బి.జె.పి సోదరులను కోరేది

ఒకటే. గ్ఛి ఛట్ఛ ష్టౌ ర్ఘుుు జౌట ఇౌర్ఫీట. గ్ఛి ఛట్ఛ ర్ఘుుు జౌట ఇఞఝూజీఛి జీటఱఛ్ఛట ఎప్పుడు పబ్లిక్‌కు సమస్య వస్తే మేము ముందుంటాము. కోటి మందికి పైగా విద్యుత్ వినియోగదారులుంటే, ముగ్గురం బలిదానం అయితే ఇద్దరం ఉన్నాం కదా? దేని కోసం బలిదానం అయినాము. ఏ సమస్య అయినా ప్రజలకు వ్యతిరేకంగా ఉంటే మేమే ముందుంటాము. దున్నేవాడికే భూమి, చేసే వాడికి పని కావాలన్నాము. చేతి వృత్తులు హరించిపోతున్నాయి. వారిని ఆదుకోవాలని అంటాము. కానీ ఉపయోగం లేదు. ఒకటే భూమి రామజన్మభూమి. అదే సింగిల్ పాయింట్‌గా పెట్టుకున్నారు. నేను తప్పు పట్టను. కానీ మా మీద ఎందుకు వారికి? ఏదో పద్ధతులలో వారు కాలం గడుపుతున్నారు. వారిని వదలడం లేదు. కానీ ఆయన విధానాల వల్ల రాష్ట్రం నాశనం అయింది. అప్పులలో కూరుకుపోతోంది. ఈయన కాలంలోఉత్పత్తి పోయింది. ఉద్యోగాలు పోయాయి. దాని కోసం ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు. ఈ పర్టిక్యులర్ లైక్ మైండ్ ఫోర్సెస్ ఈ విషయాన్ని ఆలోచిస్తున్నాయి. ఈ రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు అప్పుకు వ్యతిరేకంగా గల శక్తులు ఒక ఆలోచనతో పోతున్నాయి. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం ఏ రకంగానయినా దానికి పరిహారం చెల్లించాలి. బడ్జెట్‌కు సంబంధించి ఒక్క విషయం మనవి చేస్తానము. ఏదయినా చెప్పండి. బడ్జెట్ వల్ల పేద ప్రజలకు మేలు జరిగే అవసరం ఉంది. పేదలకు సంబంధించిన అవసరాలను తీర్చాలి. అదే కాకుండా కొందరి సంతృప్తి కోసం మాత్రం పెట్టకండి.
మ.1.30

మీరు రెండు, మూడు సంవత్సరాలుగా ప్రవేశ పెట్టిన బడ్జెటుకు, దీనికీ కొంత తేడా ఎందుకు ఉంది? ఎందుకు ఉందీ అంటే ఎన్నికలు దగ్గరకు వచ్చాయి. ఎక్కడైనా దువ్వే పరిస్థితి ఉంది. ఆ రకంగా చేస్తున్నారు. ఎన్నికల జ్వరం వచ్చింది కాబట్టి ఆ రకంగా ఇది చేస్తున్నారు. కరవుతో అల్లాడుతున్న ప్రజలకు సంబంధించి తగిన విధంగా స్పందించి ఆదుకోండి. మీ బడ్జెటులో దానికి సంబంధించిన ఏలొకేషన్ కూడా చూడమని మనవి చేస్తున్నాను.

టీచర్స్ విషయంలో ఒక విషయం చెప్పాలి. విద్యా వాలంటీర్లను ఇచ్చారు. వారికి జీతాలు లేవు. మా డిఇఓ ఇచ్చిన లెక్కల ప్రకారం ఒక్కో జిల్లాలో లక్షకు పైన ఉన్నాయి. ఎప్పుడు ఇస్తారు? ఎయిడెడ్ టీచర్లకు, లెక్చరర్లకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇస్తున్నారు. నాలెడ్జ్ సొసైటీ ఎట్లా అవుతుంది. మీరు అనుకున్న పంథాలో కాకుండా to the people, for the people, by the people అనేది డెమాక్రసీ. Too the people, far the people buy the people అన్నట్లు ఉండకుండా ఆ రకంగా మొత్తం ఈ రాష్ట్రాన్ని అమ్మేయవద్దని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:- సభ తిరిగి సోమవారం 3.3.2003 ఉదయం గం. 8.30 నిమిషములకు సమావేశమగుటకు గాను వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి సోమవారం 3.3.2003 ఉదయం గం.8.30 నిమిషములకు సమావేశమగుటకు గాని మధ్యాహ్నం గం.1.32 నిమిషములకు వాయిదా పడినది)